ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
శుక్రవారం 4 ఆగస్టు 2017





మార్కెట్ సందడి

ఏలూరులో కిటకిట లాడుతున్న మార్కెట్

వరలక్ష్మీ.. నమోస్తుతే

- సిరి సంపదలిచ్చే వరలక్ష్మి వ్రతం
- అమ్మవార్ల ఆలయాలు ముస్తాబు
- భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు మహిళలు, యువతులు సిద్ధం
- కిటకిటలాడిన మార్కెట్లు.. భారీగా పెరిగిన పండ్లు, పూల ధరలు

వివరాలు మధ్య పేజీల్లో..

ఏసీబీ రైడ్

■7లో..



డాక్టర్ కృష్ణమూర్తి ఇంటిలో భారీగా బయటపడ్డ ఎర్ర చందనం, బర్మా టేకు

పది వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన భీమడోలు పంచాయతీరాజ్ డీఈ

వెయ్.. ముక్కెయ్..!

జూదం ఆడి సర్వం కోల్పోయి.. ఎన్నో కష్టాలు పడిన పాండవుల కథ మనకు తెలుసు. బొబ్బిలి యుద్ధానికి దారితీసిన కోడి పందేలు మనకెరుకే.. జూదం వల్ల లక్షాధికారులు.. బిచ్చగాళ్లు మారిన వారి జీవితాలు మన కళ్ల ముందు కదలాడుతున్నాయి. జూదంలో మునిగి సర్వం కోల్పోయి.. అర్ధంతరంగా ముగించిన జీవితాలు మనకు తెలుసు. సంసారాల్లో చిచ్చుపెడుతూ.. కుటుంబాలను ఛిద్రం చేస్తున్న సంగతులు మనకు తెలుసు. అన్నీ తెలిసీ.. పేకాట.. కోడి పందెం.. క్రికెట్ బెట్టింగ్.. రమ్మీ.. గుండాట.. మొదలైన జూద క్రీడల వెంట పడేవారు రోజురోజుకూ పెరుగుతుండటం బాధాకరం. ఇటువంటి బలహీనుల కోసం ప్రత్యేక జూదశాలలు.. బెట్టింగ్ ముఠాలు రంగంలోకి దిగి.. వారి జీవితాలను పీల్చి పిప్పి చేస్తున్నాయి.

జిల్లాలో జోరందుకున్న జూదం

- క్లబ్‌లుగా మారుతున్న ప్రభుత్వ కార్యాలయాలు
- పోలీసు నిఘా వైఫ్యలం.. కొన్నిచోట్ల స్టేషన్లకు మామూళ్లు
- అసాంఘిక శక్తులతో చేతులు కలుపుతున్న పోలీసులు, నేతలు

(ఏలూరు క్రైం) : పచ్చని పశ్చిమ గోదావరికి.. ప్రశాంతమైన జిల్లాగా పేరుంది. జిల్లాలో ఎటు చూసినా.. నాలుగు కాసులు ఉన్న వారేనని.. నానుడి ఉంది. ఇక్కడంతా ఏ దృష్టిలో ఆలోచించినా ధనంతోనే ముడిపడే వాటినే ఇష్టపడతారు. జిల్లాలో పేద వాడి నుంచి ధనవంతుల

■మిగతా 15వ పేజీలో..



పామాయిల్ తోటలో పేకాట స్థావరంపై దాడి : 12 మంది అరెస్ట్ -7లో

మన నేలకు ప్రమాదం!

జిల్లాకు పొంచి ఉన్న ముప్పు.. తగ్గుతున్న భూసారం

అత్యధిక పురుగు మందుల వినియోగమే కారణం

సేంద్రియ వ్యవసాయమే రక్షణ కవచం


కలవర పెడుతున్న పశు సంపద

రెండేళ్లలో 1.32 లక్షల పరీక్షలు

- 8లో..

పోలవరం శరవేగం

- పనులు చూసి మురిసిన విపక్షనేతలు
- ప్రాజెక్టును సందర్శించిన సీపీఐ నారాయణ, లోక్‌సత్తా అధిపతి జయప్రకాష్ నారాయణ



(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మూడేళ్ళ క్రితం అక్కడకు వెళ్ళి చూస్తే రాళ్ళు, రప్పలు, కొండలు, కోనలు. వీటిని తవ్విపోయడం సాధ్యమా అనుకున్నారు. ప్రాజెక్టును బతికుండగా చూస్తామా అని ఇంకొందరు చెవులు కొరుక్కున్నారు. ఇది ఎప్పటికీ ఎలక్షన్ ప్రాజెక్టుగా ఉండిపోవడం ఖాయమని ప్రచారం చేసిన వారు మరికొందరు. కాని ఇప్పుడు అదే ప్రాంతానికి వెళ్ళి ఒక్కసారి చూసొస్తే..

■మిగతా 15వ పేజీలో..

● స్పిల్‌వే చకచకా ● గేట్ల తయారీలో పరుగు ● ఎర్త్ వర్క్‌లోనే వెనుకంజ ● పోలవరం భూసేకరణ పూర్తి ● ఈ మధ్యకాలంలో ఇదే ఆల్‌టైం రికార్డ్

స్పెషల్ రౌండ్‌లో నిట్‌కు పెరిగిన ఆదరణ

కేటాయించిన సీట్లు 480

అడ్మిషన్ పొందినవి 431

మిగిలినవి భర్తీ చేసేందుకు నేడు తుది గడువు - 6లో

పోలీసులకు వారాంతపు సెలవు

జిల్లా ఎస్పీ ఉత్తర్వులు

- 3లో..



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ రాయితీలు..

బి.ధనుంజయరావు, ఏడీ, చేనేత జౌళి శాఖ



చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయి. జిల్లాలో 4 వేల 720 మంది చేనేత కార్మికులు ఉన్నారు. 22చేనేత సహకార సంఘాలు, మూడు వేల మగ్గాలున్నాయి. కార్మికులకు వృద్ధాప్య పింఛన్లు, బీమా పథకాలు, నూలుపై రాయితీలు, మరణాలకు ఎక్స్‌గ్రేషియా, అమ్మకపు ప్రోత్సాహకాలు, చేనేత వస్త్ర ప్రదర్శన గురించి చేనేత జౌళిశాఖ ఏడీ ధనుంజయరావు మాటల్లో తెలుసుకుందాం.

చేనేత కార్మికులకు బీమా పథకాలు అమలు చేస్తున్నారా?

కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గుణకర్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో 18 నుంచి 59ఏళ్లలోపు ఉన్న కార్మికులు సభ్యులుగా చేరవచ్చు. రూ.80 కార్మికుడు ప్రీమియం చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం రూ.260, జీవిత బీమా సంస్థ వంద రూపాయలు కలిపి కార్మికుని పేరున రూ.440 ప్రీమియం చెల్లిస్తారు. ఈ బీమా పథకం ద్వారా కార్మికుడు ప్రమాద వశాత్తు మరణిస్తే రూ.లక్షా 50 వేల నష్టపరిహారం చెల్లిస్తారు. సహజ మరణానికి 60 వేలు చెల్లించడం జరుగుతుంది. కుటుంబ సభ్యులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్‌లోపు చదువుకునే ఇద్దరు విద్యార్థులకు ఏడాదికి రూ. 1200 చొప్పున ఉపకార వేతనం చెల్లిస్తాం.

వస్త్రాలు నేసే నూలుపై రాయితీలు ఇస్తున్నారా?

చేనేత పరిశ్రమకు సరఫరా చేసే చిలపనూలు ధరలపై వినియోగదారులకు పది శాతం కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తోంది. కేంద్ర సహకార రంగంలోని చేనేత కార్మికులకు 20 శాతం రాయితీపై చిలపనూలు, రంగులు, రసాయనాలు అందిస్తున్నాం. ఈ రాయితీలు ఆప్కో, ఎన్‌హెచ్‌డీసీ నుంచి కొనుగోలు చేస్తున్న నూలుపై మాత్రమే ఇస్తాం. త్రిఫ్ట్ ఫండ్ పథకంలో చేరిన చేనేత కార్మికులకు నేత మజూరీలో ఎనిమిది శాతం పొదుపు ఖాతాలో జమచేస్తే అంతే మొత్తం రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటు రూపేణా జమ చేస్తుంది.

ఆత్మహత్య చేసుకున్న కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఏమిటి?

ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకుంటే లక్షన్నర రూపాయల వరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తాం. చేనేత, మరమగ్గాల కార్మికులకు, రైతులకు ఎక్స్‌గ్రేషియా అందిస్తాం.

అమ్మకపు ప్రోత్సాహకాలు ఏమైనా ఇస్తున్నారా?

ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు అమ్మకపు ప్రోత్సాహాలు పది శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయి. చేనేత కార్మికుడికి నిర్వహణ మూల ధనంగా 50 వేల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఎటువంటి హామీ లేకుండా బ్యాంకు రుణాలు అందిస్తున్నాం. రుణాలు పొందిన కార్మికులకు వడ్డీ రాయితీగా బ్యాంకులకు మూడు శాతం అందిస్తాం. బ్యాంకు రుణంలో గరిష్టంగా ప్రభుత్వం పది వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుంది.

చేనేత వస్త్ర ప్రదర్శనలు ఏమైనా ఏర్పాటు చేస్తున్నారా?

చేనేత, పారిశ్రామికులచే తయారు చేయబడిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడానికి వస్త్ర ప్రదర్శనలు నిర్వహిస్తాం. ఈ ప్రదర్శనల ద్వారా చేనేత వస్త్ర అమ్మకాలను ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. దీంతో చేనేత వస్త్ర ఉత్పత్తి ప్రక్రియ నిరంతరం కొనసాగి కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

- ఏలూరు టూటౌన్



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..

నిడమర్రు : గ్యాస్‌పై సబ్సిడీని ఎత్తివేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ గురువారం భువనపల్లిలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ ఆందోళనలో సీపీఎం కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు నారపల్లి రమణారావు, గవర సత్యనారాయణ వేంద్ర సత్యనారాయణ, దేవి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఆధునిక సాగు వైపు.. అడుగులు

సాగులో యాంత్రీకరణకు ప్రాధాన్యం ఇస్తున్న రైతులు

సుస్థిర ఉత్పాదకతే లక్ష్యం - ఖర్చులు తగ్గించి దిగుబడి పెంచేందుకు కృషి

రైతులపై తగ్గనున్న పనిభారం - యాంత్రీకరణతో ప్రయోజనాలు ఇవే..



సాగులో రోజురోజుకు వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులు కూడా ఆసక్తి చూపుతున్నారు. సుస్థిరమైన ఉత్పాదకత స్థాయిని చేరుకోవాలంటే వ్యవసాయ యాంత్రీకరణ అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో సాగు ఖర్చులు తగ్గించుకోవాలంటే యాంత్రాల వినయోగం పెరగాల్సిందే. కూలీల ఖర్చు, సమయాన్ని ఆదా చేయాలంటే యాంత్రీకరణ అవసరమే.. ఆధునిక పరికరాలతో ఎక్కువ విస్తీర్ణంలో తక్కువ ఖర్చుతో సాగు చేపట్టవచ్చు.. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం ప్రకారం మన ఉత్పత్తికి విదేశాల్లో గిట్టుబాటు లభించాలంటే ఉత్పత్తుల నాణ్యత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. సాగులో యంత్ర పరికరాలను 11 రకాలుగా విభజించారు. వాటిని వినియోగించే విధానం ఇప్పుడు తెలుసుకుందాం.. - ఏలూరు సిటీ

దుక్కి దున్నే పరికరాలు..

ఇందులో ప్రధాన మైనది రెక్కనాగలి. దీనితో గట్టి నేలను సైతం లోతుగా దున్నవచ్చు. నేల స్వభావాన్ని బట్టి 3నుంచి ఐదేళ్లకొకసారి కనీసం ఈ రెక్కనాగలిని ఉపయోగించాలి. పళ్లెపు నాగలితో రేగడి, మెరక, బీడు, రాళ్ల నేలలోను, కోతకు గురయ్యే నేలను దుక్కిచేయడానికి ఉపయోగించాలి. ఇసుక నేలను సైతం దున్నడానికి ఇది అనువైనది.

దుక్కిని పదును చేసే పరికరాలు

పళ్లెపుగొర్రుతో దుకి దున్నిన తర్వాత మట్టి పెల్లలను పగుల కొట్టి భూమిని పదును చేసుకునేందుకు కల్టివేటర్‌ను ఉపయోగిస్తారు. దీనిని అంతర కృషి కోసం తయారు చేసినప్పటికీ రైతులు దుక్కి కోసం ఉపయోగిస్తారు. ఈ పరికరం వల్ల సమయం వృథాకాదు.. ఇక మూడో పరికరం రోటోవేటర్, దీనిని మెట్ట నేలల్లో దుక్కి దున్నడానికి, మాగాణి భూముల్లో దమ్ము చేసేందుకు ఎక్కువగా ఉపయోగిస్తారు. రోజుకు 6నుంచి 7ఎకరాల్లో దున్నవచ్చు..

లేజర్‌తో భూమిని చదును చేయడం..

ఈ యంత్రం వల్ల పొలంలో ఉన్న ఎత్తు పల్లాలను సవరించవచ్చు.. భూమిని మనకు కావాల్సిన వాలు శాతాన్ని తయారు చేసుకోవచ్చు.. ఈ యంత్రాన్ని ఉపయోగించి రోజుకు మూడు నుంచి నాలుగు ఎకరాల్లో భూమిని చదును చేయవచ్చు.

దమ్ము చేసే పరికరం

రోటో పట్లర్‌తో దమ్ము చేస్తారు. తక్కువ నీరు ఉన్న మాగాణి భూముల్లో దమ్ము చేసుకోవచ్చు. అంతేగాక ఈ పరికరానికి ఉన్న లెవెలింగ్ బ్లేడ్ వినియోగించి భూమి చదును చేసుకోవచ్చు. ఈ పరికరం నడిపిన తర్వాత 4నుంచి 5రోజుల్లో గడ్డి పంట అవశేషాలు భూమిలో కుళ్లిపోతాయి. 5రోజుల తర్వాత ఈ పరికరంతో రెండోసారి దమ్ము చేస్తే మగాణి భూమి నాట్లు వేసుకోవడానికి అనువుగా తయారవుతుంది.

విత్తనం విత్తే పరికరాలు

విత్తన గొర్రు.. విత్తనాలు విత్తేందుకు వినియోగిస్తారు. ఈ యంత్రంతో విత్తన డబ్బా, ఫ్లూటెడ్ చకాత్రల విత్తన నిర్ధేశించే వ్యవస్థను కల్టీవేటర్ మీద అమరుస్తారు. ఈ యంత్రంతో ఒక రోజులో 4 నుంచి 5హెక్టార్లలో వరి విత్తనాలను విత్తవచ్చు. ఈ యంత్రంతో ఎకరాకు 15 నుంచి 20 కేజీల వరి విత్తనాలను వేయవచ్చు. ఇందులోనే సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్ అనే పరికరం ఉంది. ఈ యంత్రం ద్వారా కూడా విత్తనాలను విత్తవచ్చు. ఎకరాకు 8 నుంచి 12 కేజీల వరి విత్తనాలు ఇలా పెట్టవచ్చు.

వరి విత్తనాలు నాటేందుకు డ్రమ్ సీడర్

డ్రమ్ సీడర్ పరికరం కూడా విత్తనం నాటే పరికరంగా పేర్కొనవచ్చు. ఈ యంత్రం ద్వారా 8 సాళ్లలో మొలకెత్తిన వరి విత్తనాన్ని నాటవచ్చు. దమ్ము చేసి భూమిలో వరుసలో మొలకెత్తిన విత్తనాలు వేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

వరి నాట్లు వేసే యంత్రం..

ఈ యంత్రం వల్ల వరినాట్లలో ఖర్చులు బాగా తగ్గించుకోవచ్చు. సాధారణంగా పెంచే వరినారు మాత్రమే కాకుండా ప్రత్యేక పద్ధతి ద్వారా పాలిథిన్‌షీట్లు మధ్య పెంచిన నారును కూడా నాటవచ్చు. ఈ యంత్రంతో 8 నుంచి 12 కేజీల వరి విత్తనాన్ని కావాల్సిన విధంగా వేసుకోవచ్చు.. ఇందులోనే స్వయం శక్తితో వరి నాటే యంత్రం కూడా ఉంది. దీని వల్ల 6 నుంచి 8 వరుసల్లో చాపనారును నాటవచ్చు.



వరిలో కలుపు తీసేందుకు..


కోనో వీడరు అనే యంత్రం వరిలో కలుపు తీయవచ్చు. ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది. మోటారు సాయంతో నడిపి కలుపుతీయవచ్చు.

వరికోతకు..

ఆధునిక వ్యవసాయంలో కోత యంత్రానికి అధిక ప్రాధాన్యం ఉంది. గంటకు ఎకరం విస్తీర్ణంలో వరి పంటను ఈ యంత్రం ద్వారా కోయవచ్చు.

వరి నూర్పిడి యంత్రం

ఇందులో కంబైన్డ్ హార్వెస్టర్ అనే యంత్రాన్ని వినియోగించి పొలం పరిస్థితిని బట్టి గంట, గంటన్నర వ్యవధిలో వరి కోతను కోయవచ్చు.



ధాన్యం ఆరబెట్టే యంత్రం

కండైన్డ్ హార్వెస్టర్‌తో కోసిన వరి గింజలలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్లే నాణ్యత కాపాడటానికి, తేమ శాతం తగ్గించుకోవడానికి ఈ యంత్రాన్ని వినియోగిస్తారు.

రాయితీపై యంత్రాల పంపిణీ

ఆధునిక యంత్రాలతో సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం రాయితీపై రైతులకు ఆధునిక యంత్ర పరికరాలను అందజేస్తోంది.. గత నాలుగేళ్లలో రైతులకు రాయతీలపై ఈ పరికరాలను అందజేశాం. 2015-16లో ఎన్ఎస్‌పీ ప థకంలో 15వేల 932మంది లబ్ధిదారులకు రూ. 19.77 కోట్లు విలువైన పనిముట్లు, ఆర్‌కేవీవై పథకంలో 412 మందికి రూ32.99కోట్ల విలువై న పనిముట్లు, స్మామ్ పథకంలో 68మందికి యంత్ర పరికరాలు అందజేశారు.2016-17కు సంబంధించి స్మామ్ పథకంలో 2674 మంది లబ్ధిదారులకు రూ. 10.96 కోట్లు విలువైన యంత్ర పరికరాలు, ఆర్‌వీవీవై పథకంలో 344 మంది లబ్ధిదారులకు రూ4.9 కోట్ల విలువైన పరికరాలు, ఎస్‌డీపీ పథకంలో 4,200 మందికి రూ11.6 కోట్ల విలువైన పరికరాలు రాయితీపై అందజేస్తారు.

కొనసాగుతున్న జాప్యం

ఈ ఏడాది రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఇంత వరకు ఆధునిక వ్యవసాయ పనిముట్ల పంపిణీ ఇంకా ప్రారంభం కాలేదు. దీనికి కారణం జీఎస్టీ ప్రభావమేనని తెలుస్తోంది. యంత్ర పరికరాలకు సంబంధించి పన్నులు పెరగడం, కొత్త ధర ఇంకా రాక పోవడంతో రైతులకు రాయితీపై అందించే పరికరాలు ఇంకా అందలేదు. 2017-18 సంవత్సరానికి సంబంధించి స్మామ్ పథకంలో 6,470 మంది లబ్ధిదారులకు రూ.23.45కోట్ల విలువైన పరికరాలు అందజేయాల్సి ఉంది.ఎస్‌డీపీ పథకంలో 766 మంది లబ్ధిదారులకు రూ.12.15కోట్ల విలువైన యంత్ర పరికరాలు అందజేయాల్సి ఉంది. ఈ పరికరాల వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని రైతులు చెబుతున్నారు.

సంక్షేమ రుణాలపై నిఘా

• యూనిట్లు స్థాపించారా.. లేదా.. • ప్రత్యేక యాప్ రూపొందించిన కలెక్టర్ • జిల్లా వ్యాప్తంగా సర్వే

ఏలూరు సిటీ: సంక్షేమ రుణాల పంపిణీలో లబ్ధిదారుల అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. ప్రత్యేక యాప్ రూపొందించి లబ్ధిదారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయనున్నారు. 2015-16 సంవత్సరానికి సంబంధించి సంక్షేమ రుణాల వినియోగంపై తాజాగా సర్వే నిర్వహిస్తున్నారు. నిక్‌నెట్ సారథ్యంలో యాప్ రూపొందించగా దానికి సంబంధించి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగానే సంక్షేమ విభాగాల పరిధిలో రుణాలు పొందిన లబ్ధిదారుల కోసం ప్రత్యేక సర్వే ప్రారంభించారు. రుణం పొందిన లబ్ధిదారు ఏర్పాటు చేసిన యూనిట్‌ను పరిశీలిస్తారు. యూనిట్ ఉంటే లబ్ధిదారుతో ఫొటోతీసి యాప్‌లో పొందుపరుస్తారు. లేకుంటే లేదని పేర్కొంటారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల పరిధిలో రుణాలు, లబ్ధిదారులు, యూనిట్లు లక్ష్యంగా జిల్లా అంతటా సర్వే నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక నుంచి అందజేసే సంక్షేమ యూనిట్లు, రుణాలు, ఇతర అంశాలపై కచ్చితమైన మార్గదర్శకాలను జిల్లా యంత్రాంగం విడుదల చేసింది. ఇందులో భాగంగా ఆయా విభాగాల పరిధిలో రుణాలు మంజూరు చేసేటప్పుడు లబ్ధిదారుల ఎంపిక సమయంలోనే వారి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తారు. రుణం మంజూరైన తర్వాత క్షేత్రస్థాయి పరిశీలన కూడా తప్పనిసరిగా చేయాలని, వాటిని కూడా జియోట్యాగింగ్‌చేసి పొందుపరచాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.

సర్వే వివరాలు ఇవీ..

జిల్లాలో చేపట్టిన మొదటి విడత సర్వే వివరాలు ఇలావున్నాయి. 2015-16 సంవత్సరానికి బీసీ కార్పొరేషన్‌లో 4039 మందికి రుణాలు మంజూరు చేయగా, 1762 మంది వివరాలు పరిశీలించారు. 1453 మంది లబ్ధిదారులు అందుబాటులోనే ఉన్నారని, 309 మంది అందుబాటులో లేరని తేల్చారు. బీసీ వాషర్‌మెన్ రుణాలకు సంబంధించి 378 మందికి రుణాలు అందజేయగా, 15 మంది లబ్ధిదారుల రుణాలు పంపిణీపై పరిశీలన జరిగింది. 9 మంది అందుబాటులో ఉండగా ఆరుగురు అందుబాటులో లేరని తేల్చారు. ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి 5109 మందికి రుణాలు అందజేయగా సర్వేలో 1132 లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించారు. 929 మంది అందబాటులో ఉండగా 363 మంది అందుబాటులో లేరని తేల్చారు. ఎస్టీ కార్పొరేషన్‌కు సంబంధించి 345 మందికి రుణాలు ఇవ్వగా, 84 లబ్ధిదారుల యూనిట్లు పరిశీలించగా 70 మంది అందుబాటులో ఉండగా, 14 మంది అందుబాటులో లేరు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌లో 223 మందికి రుణాలు అందజేయగా, తొలి విడత 70 మంది లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించగా 57 మంది అందుబాటులో ఉండగా, 13 మంది అందుబాటులో లేరని తేల్చారు. కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 11,625 మందికి రుణాలు మంజూరు చేయగా తొలివిడత 4,259 మంది యూనిట్లను పరిశీలించగా 2789 మంది అందుబాటులో ఉన్నారు. 470 మంది అందుబాటులో లేరని తేల్చారు. మైనార్టీ కార్పొరేషన్‌కు సంబంధించి 349 మందికి 136 లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించగా 117 మంది అందుబాటులో ఉండగా, 19 మంది అందుబాటులో లేరని తేల్చారు.

మండలస్థాయిలో కూడా ఎంతెంతమంది లబ్ధిదారులు రుణాలు తీసుకుంటున్నారో అనే విషయాన్ని సర్వేలో సమగ్రంగా పరిశీలన చేయనున్నారు. మొత్తంమీద కొత్తగా రూపొందించిన యాప్ సంక్షేమ విభాగాల్లో కూడా ప్రకంపనలు సృష్టిస్తోందని చెబుతున్నారు.

పోలీసులకు వారాంతపు సెలవు

ఏలూరు క్రైం: జిల్లాలో పోలీసులకు వారంతపు సెలవు అమలు చేయడానికి ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. డీజీపీ ఎన్‌.సాంబశివరావు అన్ని జిల్లాల ఎస్పీలకు వారాంతపు సెలవుపై జూలై 25న ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లాలో ఏఆర్, సివిల్ విభాగాల్లో పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి శుక్రవారం నుంచి వారాంతపు సెలవుల అమలు చేయడానికి ఎస్పీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతీ స్టేషన్ ఇన్‌చార్జ్, ఎస్‌హెచ్‌వోలు సిబ్బంది వివరాలు, వారాంతపు సెలవు చార్టును ముందుగానే స్టేషన్‌లో ప్రదర్శనగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు, ప్రత్యేక పరిస్థితులలో వారాంతపు సెలవు ఉండదని పేర్కొన్నారు. సంబంధిత సీఐలు, డీఎస్పీలు పర్యవేక్షించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఎంతోకాలం నుంచి వారాంతపు సెలవు కోసం ఎదురుచూస్తున్న పోలీసు సిబ్బంది ప్రస్తుత ఎస్పీ రవిప్రకాష్ జారీ చేసిన ఉత్తర్వులతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అమ్మకానికి శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం ఉద్యాన పరిశోధనా స్థానంలో శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు విక్రయానికి సిద్ధంగా ఉన్నట్టు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త పి.రమాదేవి గురువారం తెలిపారు. నిర్ణయించిన ధరకు విక్రయిస్తున్నామని అవసరమైన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం కాపీలతో పొందవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50శాతం సబ్సిడీపై అందిస్తామని వివరించారు.

మినీ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: జిల్లాలోని మినీ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వారిని కూడా అంగన్‌వాడీ వర్కర్లుగా గుర్తించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్ల అండ్ హెల్పర్ల యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు, సెంటర్ల అద్దెలు, టీఏ బిల్లు, ట్రాన్స్‌పోర్టు చార్జీలు, కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాల ఎరియర్లు వెంటనే చెల్లించాలని కోరారు. అన్న అమృతహస్తం నిర్వహణకు అదనపు హెల్పర్లను కేటాయించాలన్నారు. ప్రతీ ఆవాస ప్రాంతాల్లో అంగన్‌వాడీల సేవలు అందించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. 150 నుంచి 400లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో మినీ అంగన్‌వాడీ సెంటర్లు నడుస్తున్నాయన్నారు. వెయ్యిలోపు జనాభా ఉన్న సెంటర్లను ప్రధాన అంగన్‌వాడీ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013లో కేంద్ర ప్రభుత్వం మినీ వర్కర్స్‌కు రూ.750 వేతనం పెంచిందన్నారు. వాటిని ఇంతవరకు ఇవ్వలేదన్నారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం పెంచిన వేతనాలనైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమృతహస్తం పథకం కింద బాలింతలకు అన్నం వండి పెట్టడానికి అదనంగా ఒక హెల్పర్‌ను కేటాయించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

చంద్రబాబుకు వ్యతిరేకంగా పోరాటం

కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి



నిరసన వ్యక్తం చేస్తున్న కాపు నాయకులు

ఏలూరు రూరల్: ఇకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా కాపులు పోరాటం చేస్తారని కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు అన్నారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ చొదిమెళ్ళలో గురువారం కంచాలను గరిటెలతో మోగిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చినమిల్లి మాట్లాడుతూ కాపు అనుబంధ కులాలను బీసీ రిజర్వేషన్ జాబితాలో చేర్చాలని చలో అమరావతి పేరిట శాంతి యాత్ర చేపట్టిన ముద్రగడ పద్మనాభంను ఎనిమిది రోజులుగా ప్రభుత్వం, పోలీసులు నిర్బంధం మధ్య అడ్డుకోవడం దారుణమన్నారు. బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామన్న సీఎంకు కాపుల ఆకలి కేకలు వినిపించేలా కంచాలను గరిటెలతో మోగిస్తూ ప్రదర్శన నిర్వహించారు. మద్దతు తెలిపిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. కాపు ఓట్లతో గెలిచిన చంద్రబాబు కాపులను అణచివేసే దిశగా ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. పుట్టుస్వామి కమిషన్, మంజునాథ కమిషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కాపులకు రిజర్వేషన్ కల్పిస్తారన్న నమ్మకం కాపుల్లో సన్నగిల్లిందన్నారు. ఇక నుంచి చంద్రబాబును గద్దె దింపడానికి కాపులు ఉద్యమిస్తారన్నారు. నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో టీడీపీకి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించనున్నట్టు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సైతం ఇదే పంథా అనుసరిస్తామన్నారు. చంద్రబాబును సాగనంపేందుకు సమర శంఖారావం పూరిస్తామన్నారు. నగర అధ్యక్షుడు జల్లా హరికృష్ణ మాట్లాడుతూ కాపు జాతిని అణచివేస్తే కాపుల సత్తా చూపిస్తామన్నారు. 300 కోట్లతో మంత్రి పదవి కొనుక్కున్న నారాయణ ముద్రగడను విమర్శించేస్థాయి లేదన్నారు. మూడేళ్లు ఆగిన వారు మూడు నెలలు ఆగలేరా అంటూ ముద్రగడను విమర్శించడం సరికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే మంత్రి నారాయణ బాబుపై ఒత్తిడి తేవాలని, విమర్శలు సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కాపు నేతలు తూము సత్యనారాయణ, బి.రంగారావు, తోట పద్మారావు, పి.చిట్టిబాబు, గరుడ చంటి, ఎన్.సత్యనారాయణ, ఎ.వరప్రసాద్, వై.పుష్పావతి, ఎ.విజయకుమారి, వై.శివ, పెద్ద సంఖ్యలో కాపు నాయకులు పాల్గొన్నారు.

సీఆర్ రెడ్డి కళాశాల అధ్యాపకుడికి అమెరికా పబ్లికేషన్స్ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న పాల్ దివాకర్

ఏలూరు అర్బన్: సీఆర్‌రెడ్డి అటానమస్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ పుట్ల పాల్ దివాకర్‌కు అమెరికాకు చెందిన ఆల్‌బర్ట్ నిల్సన్ మార్క్విస్ జీవిత సాఫల్య పురస్కారం-2017 లభించింది. ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి మార్క్విస్ పబ్లికేషన్స్ బోర్డు (యూఎస్‌ఏ) ప్రతీ ఏటా ఈ అవార్డును అందజేస్తుంది. కళాశాల కరస్పాండెంట్ యుఎస్ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ దివాకర్ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హూస్ హూ పుస్తకంలో 2013లోనే స్థానం సంపాదించారని, ఇప్పటివరకు 50 పైగా జాతీయ, అంతర్జాతీయ గోష్టుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారని, అనేక పుస్తకాలు రచించారని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వీరభద్రరావు మాట్లాడుతూ ప్రతీ ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవానికి కార్యదర్శిగా, భౌతికశాస్త్ర విభాగంలో నిర్వహించిన సదస్సుల్లో పాల్‌దివాకర్ కీలకపాత్ర వహిస్తున్నారని వివరించారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి ఎల్.నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిధ కళాశాలల్లో అకడమిక్ కౌన్సిల్ సభ్యుడిగా ఉంటూ విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించడంలోనూ, సామాజిక సేవలో కూడా ముందుంటారని అభినందించారు. పాల్‌దివాకర్‌ను అభినందించినవారిలో సీఆర్ విద్యాసంస్థల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మారెడ్డి రాంబాబు, ఎన్‌వికె దుర్గారావు, తెలుగు హెచ్‌వోడి డాక్టర్ కొండ రవి, ఆఫీస్ సూపరింటెండెంట్ ఎన్‌వీఎస్ పతంజలి, తదితరులు ఉన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

జనార్దనుడికి పాలాభిషేకం

ఏలూరు రూరల్: అగ్రహారంలో శ్రీదేవి, భూదేవి సమేత జనార్దన స్వామి కోవెలలో గురువారం ఉదయం స్వామి, అమ్మవార్లకు పాలాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వంగళ్ళ పవన్‌కుమార్ ఆచార్య, కందాడ వెంకటాచార్యులు ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ఈవో కె.శ్రీనివాస్, భక్త బృందం కార్యక్రమాలను పర్యవేక్షించారు.


పాలాభిషేకం చేస్తున్న అర్చకులు


పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు


ఏలూరు మెయిన్ బజార్‌లో రద్దీ


కలువ పువ్వులను కొనుగోలు చేస్తున్న మహిళలు

శ్రావణ సందడి

కళకళలాడిన మార్కెట్
జోరుగా పూజా సామగ్రి కొనుగోలు

ఏలూరు రూరల్: మార్కెట్‌కు శ్రావణ శోభ వచ్చింది. నగరంలోని అన్ని ప్రాంతాల్లో వరలక్ష్మీ వ్రత హడావుడి కనిపించింది. లక్ష్మీరూపులు, పూజా సామాగ్రి కొనుగోలుదారులతో మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. పండ్లు, పూజా సామగ్రి విక్రయించే దుకాణాలు కిటకిటలాడాయి.

ధరాభారం..

పూలు, పత్రి ధరలు ఆకాశాన్నంటాయి. సామాన్యులు పూజలు చేసుకునే పరిస్థితి లేదని మహిళలు వాపోయారు. మార్కెట్‌లో చామంతి పువ్వు ఒకటి రెండు రూపాయలకు విక్రయిస్తున్నారు. తామర పువ్వు పది రూపాయల వరకు అమ్ముతున్నారు. కొబ్బరికాయ రూ.20, డజను అరటి పండ్లు రూ.70 వరకు విక్రయించారు. చామంతి, గులాబీ, తదితర పువ్వులు రిటైల్ మార్కెట్‌లో అత్యధిక ధరకు అమ్ముతున్నారు. పండ్ల ధరలు పెరిగాయి. యాపిల్, దానిమ్మ, ద్రాక్ష, మొక్కజొన్న, మారేడు, మొత్తం కలిపి రూ.200 నుంచి రూ.300 వరకు అవుతున్నాయి. లక్ష్మీదేవి రూపు ధరలు కూడా పెరిగాయి. వ్రతంలో బంగారం వరలక్ష్మి రూపు ఉంచి పూజ చేస్తే మంచి జరుగుతుందన్న నమ్మకంతో మహిళలు రూపుల కొనుగోలుకు రావడంతో బంగారం దుకాణాలన్నీ కిటకిటలాడాయి. వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రూపు కొనుగోలు చేసిన వారికి కొన్ని షాపులు గిఫ్టులు కూడా ఇస్తున్నాయి.

ఆలయాల వద్ద ఏర్పాట్లు..

వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు పురోహితులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

గురు బోధ



బాలికోన్నత పాఠశాలల్లో శానిటరీ నేప్కిన్స్

వి.బ్రహ్మానందరెడ్డి, పీవో, ఎస్ఎస్ఏ

ఎంపిక చేసిన బాలికోన్నత పాఠశాలల్లో విద్యార్థినుల కోసం శానిటరీ నేప్కిన్స్ వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేశాం. వీటిని బాలికలు వినియోగించుకోవచ్చు. ఈ యంత్రాల అజమాయిషీ బాధ్యతలను స్కూల్ హెచ్ఎంలకు అప్పగించాం. మిషన్ల నిర్వహణ బాధ్యతలను స్కూలులో ఎంపికచేసిక ఒక మహిళా టీచర్‌కు అప్పగించడం జరిగింది. బాలికలకు అందుబాటులో ఉండేవిధంగా వీటిని ఏర్పాటు చేశాం.

ఏలూరు అర్బన్


పిల్లలకు రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది



తల్లిపాల వారోత్సవాల్లో ప్రసంగిస్తున్న సూపర్‌వైజర్ రూప

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

ఏలూరు రూరల్: మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ వేయించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చాటపర్రు ఉప సర్పంచ్ ఎం.విజయతులసీరాణి పేర్కొన్నారు. చాటపర్రులోని లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూలులో గురువారం తట్టు, మీజిల్స్ వ్యాధి నివారణ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. ఒకే టీకాతో రెండు వ్యాధులు నివారించవచ్చునన్నారు. 2020 ఏడాదికి తట్టు, రూబెల్లా వ్యాధుల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏఎన్ఎం సంధ్య, నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. టీకాలు వేయించుకున్న విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

తల్లిపాలు చిన్నారులకు అమృతం

తల్లిపాలు చిన్నారులకు అమృతమని హేలాపురి డైమండ్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి ప్రదీప్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీరామ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు మదర్ హార్లిక్స్, పాలు, పౌష్టికాహారాన్ని ఉచితంగా అందించారు. విభిన్న ప్రతిభావంతుల కేంద్రంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కడియాల విజయలక్ష్మి, వడ్లపూడి కృష్ణమోహన్, శివనాగపోతురాజు, సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఎంపీటీసీ ఆళ్ళ మోహన్‌రావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ రూప పేర్కొన్నారు. నవయుగ పాఠశాలలో గర్భవతులు, బాలింతలకు తల్లిపాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ బిడ్డ జన్మించిన వెంటనే ముర్రిపాలు పట్టించాలన్నారు. పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. హెచ్ఎం టి.కోటేశ్వరమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు కె.ద్యూస్లీలక్ష్మి, ఎం.నవతి, పి.సావిత్రి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అభినందనీయం

ఏలూరు అర్బన్: సీఆర్ఆర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 వలంటీర్లకు పునశ్చరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు మాట్లాడుతూ జాతీయ సేవాదృక్పథం కలిగి ఉండడం గొప్ప లక్షణమన్నారు. విద్యార్థులు భారత రాజ్యాంగ రచయిత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎం.వీరభద్రరావు మాట్లాడుతూ ప్రాచీన భారతచరిత్రలో గురుకులాలు ఉండేవని, గురువు వద్ద విద్యాబోధన అనంతరం ఏడాది పాటు విద్యార్థి దేశాటన చేసి సామాజిక స్పృహను పొందిన అనంతరమే పరిపూర్ణ విద్యార్థిగా అతడిని గురువు ప్రకటించేవారని, ఇప్పటి జాతీయ సేవాపథకం దానికి నకలుగా నిర్వహించబడుతోందని పేర్కొన్నారు. వాతావరణ పరిరక్షణ, సామాజిక విలువలు, గ్రామీణ పరిశుభ్రత వంటివి నేర్చుకుని సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఇంగ్లీషు విభాగాధిపతి ఎం.విన్సెంట్‌పాల్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక అసమానతలు కలిగిన భారతీయ సమాజాన్ని సంస్కరించడానికి విద్యార్థులు సమాయత్తం కావాలన్నారు. అందుకు ఎన్ఎస్ఎస్ చక్కటి అవకాశం కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎం.గురుప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ సకాలంలో గుర్తిస్తే మేలు

ఏలూరు రూరల్: కేన్సర్‌ను సకాలంలో గుర్తించి వైద్యం చేయించుకుంటే నయమవుతుందని ప్రముఖ వైద్యులు వేగుంట యోగేంద్రబాబు అన్నారు. రామచంద్రరావుపేటలోని ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంపూర్ణ కేన్సర్ సురక్ష పథకాన్ని (మెడికల్ హెల్త్ ప్లాన్) గురువారం ఆయన ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ పట్టా రాజేష్‌కుమార్ మాట్లాడుతూ ఏడాదికి రెండు వేలు చొప్పున ప్రీమియం చెల్లిస్తే కేన్సర్‌కు సంబంధించి పది లక్షల బీమా చెల్లిస్తామన్నారు. ఆరేళ్ళ నుంచి 65 ఏళ్ళలోపు ఉన్నవారు ఈ పథకంలో చేరవచ్చన్నారు. ఈ పథకం కేన్సర్ వచ్చే రోగులకు భద్రత కల్పిస్తుందన్నారు. అడ్వాన్స్ కేన్సర్‌కు అదనపు చెల్లింపులు కూడా చేస్తామని చెప్పారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీకాంత్, చిరంజీవి, రాజాశ్రీనివాస్, బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌బీఐ కేన్సర్ సురక్ష పథకాన్ని ప్రారంభిస్తున్న యోగేంద్రబాబు

నేడు సివిల్స్‌పై అవగాహన సదస్సు


ఏలూరు రూరల్: సీఆర్ఆర్ కళాశాల ఆడిటోరియంలో సివిల్ సర్వీసెస్, పోటీ పరీక్షలపై శుక్రవారం అవగాహన సదస్సు జరగనుంది. 2016 సివిల్స్ జాతీయ స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన ఆర్.గోపాలకృష్ణ సూచనలు ఇస్తారని స్ఫూర్తి రూరల్ డవలప్‌మెంట్, ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు మొహిద్దీన్‌బాషా తెలిపారు. చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమానికి గ్రూప్-1, 2 పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాజరుకావాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగడానికి గోపాలకృష్ణ సూచనలు ఉపకరిస్తాయని ఆయన అన్నారు.

గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి

ఏలూరు టూటౌన్: రామమ్మగూడెం గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం డిమాండ్ చేశారు. కోర్టు పరిధిలో ఉన్న భూములను ప్రభుత్వం సర్వే చేయడం మానుకోవాలన్నారు. రామమ్మగూడెం గిరిజనులను అక్రమంగా అరెస్టు చేశారని, వారిని విడుదల చేయాలన్నారు. గుర్వాయిగూడెం పరిధిలో ఆర్ఎస్ నెంబర్ 88లో ఉన్న 80 ఎకరాల భూమిని గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుంటున్నారన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దీనిలో 38 ఎకరాల భూమిలో కొంతమంది భూస్వాములు జామాయిల్ పంట వేశారన్నారు. రెండు సంవత్సరాల క్రితం రాజధాని అమరావతి నుంచి కొంతమంది వచ్చి ఈ భూములు తాము కొనుగోలు చేశామని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారన్నారు. ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, రెవెన్యూ సిబ్బంది ఆ భూముల్లో ఎలా సర్వే చేస్తారని ప్రశ్నించారు. ఇది కోర్టు ధిక్కారమేనన్నారు. గిరిజనుల భూములను వారికే అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తీవ్ర ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

దుర్గారావు మృతికి సంతాపం

ఏలూరు ఫైర్‌స్టేషన్: ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాటూరి దుర్గారావు అకాల మరణంపై యూనియన్ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం దుర్గారావు మృతదేహాన్ని సందర్శించి మనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో సోమయ్య, కిషోర్, ప్రసాద్, నరసింహారావు, జగన్నాథరావు ఉన్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
గురువారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	48-00
వంగ	32-00
బెండ	24-00
మిర్చి	32-00
కాకర	26-00
బీర	14-00
క్యాబేజి	16-00
క్యారెట్	30-00
దొండ	22-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	20-00
దోస	16-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
గోరుచిక్కుడు	26-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	28-00
బీట్‌రూట్	32-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
రైస్	30-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ	: 99854 01668
ఏలూరు అర్బన్	: 9848220735
ఏలూరు క్రైం	: 9848238482
ఏలూరు రూరల్	: 9441556656
ఏలూరు టూటౌన్	: 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	దర్శకుడు
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	గౌతమ్ నంద
అంబికా స్క్రీన్ 2	దండుపాళ్యం-2
అంబికా స్క్రీన్ 3	డిజె దువ్వాడ జగన్నాథం
మినీ సత్యనారాయణ	గౌతమ్ నంద
సత్యనారాయణ	శమంతకమణి
సాయి బాలాజీ	నక్షత్రం
బాలాజీ	గౌతమ్ నంద
క్రాంతి	నక్షత్రం



స్పీడ్ బ్రేకర్‌లేని మామయ్యగారితోట రోడ్డు

D.A.N.G.E.R

ప్రమాదాల రహదారి

ఆ రూట్‌లో వేగానికి కళ్లెం లేదు

భయపెడుతున్న ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారి

ఏలూరు టూటౌన్: అవసరమైన చోట స్పీడు బ్రేకర్లు కనిపించవు. అవసరం లేని చోట్ల ఒక్క రోడ్డులోనే నాలుగైదు స్పీడు బ్రేకర్లు ఉంటాయి. తంగెళ్ళమూడిలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో స్పీడు బ్రేకర్లు లేక ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతో కాలం నుంచి తంగెళ్ళమూడి వంతెన నుంచి జెఎంజె స్కూలు వరకు స్పీడు బ్రేకర్లు వేయాలని ప్రజలు మొత్తుకుంటున్నప్పటికి ఎవరూ పట్టించుకున్న పాపాన లేదు. రోడ్లు కూడా వెడల్పు చేయడంతో ఆ రూటులో వెళ్ళే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, ఆర్టీసీ బస్సుల వేగానికి అంతేలేదు. ఆ వేగానికి స్థానిక ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగి కొంతమంది మృతి చెందగా, కొంతమంది గాయాలపాలుకావడం జరిగింది. అలాంటి సమయాల్లోనే కేసులు నమోదు చేయడం, స్పీడు బ్రేకర్లు వేస్తామని చెప్పడం వరకే పాలకుల ప్రకటనలు పరిమితమవుతున్నాయి. జంగారెడ్డిగూడెం రోడ్డులో లక్ష్మీనగర్ వద్ద గతంలో ఎలక్ట్రిసిటి ఉద్యోగులు యాక్సిడెంట్ అయ్యి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. తంగెళ్ళమూడి వంతెన నుండి మామయ్యగారితోటకు వెళ్ళే రోడ్డు మలుపులో ప్రమాదాలు జరిగి అనేకమంది గాయపడ్డారు. ఇప్పుడు కొత్తగా మామయ్యగారితోటకు వెళ్ళే రోడ్డును వెడల్పు చేస్తున్నారు. ఆ మలుపులో ఒకవైపు దాసాంజనేయ స్వామి కోవెల, మరో మలుపులో గౌరీ శంకర ఆలయాలు ఉన్నాయి. ఆ మలుపులో భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో మూడు రోడ్లకు ఒక్క స్పీడు బ్రేకరు కూడా లేదు. దీంతో తరచు యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఈ మూడు రోడ్ల కూడలిలో మూడు స్పీడు బ్రేకర్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

నేరస్తులపై నిఘా పెంచండి : డీఎస్పీ



నగర సీఐలతో సమావేశమైన డీఎస్పీ వెంకటేశ్వరరావు

ఏలూరు క్రైం: నగరంలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా పాత నేరస్తులపై నిఘా పెంచాలని ఏలూరు డిఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు నగర సీఐలకు సూచించారు. ఏలూరుటూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో టూటౌన్ సీఐ జి.మధుబాబు, టౌన్ సీఐ ఎన్.రాజశేఖర్‌లతో సమీక్షా సమావేశం గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నగర పరిధిలో దొంగలపై నిఘా పెంచి వారి కార్యకలాపాలు తెలుసుకోవాలన్నారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, వారి జీవన విధానం, ప్రవర్తన వంటి వాటిని గుర్తించాలని సూచించారు.

నగరంలో పోలీసు యాక్టు 30, సీఆర్‌పీసీ 144 అమలులో ఉన్న దృష్ట్యా వీటిని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఎవరైనా ఉల్లంఘిస్తే ఉపేక్షించేదిలేదని, వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. చట్టప్రకారం అందరూ సమానమేనన్నారు. స్టేషన్లలో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలుపర్చడానికి ప్రత్యేక బృందాన్ని నియమించాలన్నారు. రాత్రివేళ గస్తీ ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించాలని ఆదేశించారు. ముఖ్యంగా దొంగతనాల కేసుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి నేరస్తులను అరెస్టు చేయాలన్నారు. పలు కేసుల విషయంపై సీఐలను డీఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థి సంఘ నాయకుల ప్రమాణస్వీకారం

ఏలూరు అర్బన్: సెయింట్ థెరిసా బాలికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. హెచ్ఎం మేరీకుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విధానంలో విద్యార్థి నాయకుల ఎన్నిక నిర్వహించామన్నారు. విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. విద్యతోపాటు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. కరస్పాండెంట్ మరియట్టా పూదోట మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యార్థులు భవిష్యత్‌లో బాగా రాణిస్తారని వివరించారు. ఉపాధ్యాయులు, పిఇటి మురళీకృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘ నాయకుల బృందం ఇదే

ఎస్‌పీఎల్‌గా పి.అలీనారాయ్, ఏఎస్‌పీఎల్‌గా పి.జోస్విత, స్పోర్ట్స్ కెప్టెన్‌గా పి.డాలి, స్పోర్ట్స్ అసిస్టెంట్‌గా వి.దైవకృప ఎన్నికయ్యారు. సెయింట్ ఆన్స్ హౌస్ కెప్టెన్‌గా సీహెచ్ గౌతమి, అసిస్టెంట్ కె.ప్రణతి, అబ్దుల్‌కలాం హౌస్ కెప్టెన్‌గా ఎన్.తమస్వితానియా, అసిస్టెంట్‌గా ఎ.మేఘన, ధ్యాన్‌చంద్ హౌస్ కెప్టెన్‌గా బి.తులసిఆషా, అసిస్టెంట్‌గా కె.తేజశ్రీ, మదర్‌థెరిస్సా హౌస్ కెప్టెన్‌గా సీహెచ్.గాయత్రి, అసిస్టెంట్‌గా జీఆర్‌వీ తబిత ఎన్నికయ్యారు.

శ్రీశ్రీ విద్యా సంస్థల్లో వరలక్ష్మి వ్రతం

ఏలూరు అర్బన్: తెలుగు కుటుంబాల్లో నిర్వహించే వరలక్ష్మీవ్రతాన్ని గురువారం శ్రీశ్రీ విద్యాసంస్థల్లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వరలక్ష్మితోపాటు అష్టలక్ష్ములైన ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, విజయలక్ష్మి, ధైర్యలక్ష్మి, ఆదిలక్ష్మి, సంతానలక్ష్మికి పూజలు నిర్వహించారు. విద్యార్థులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంబీఎస్ శర్మ మాట్లాడుతూ లక్ష్మీదేవిని పూజించి కటాక్షం పొందాలని విద్యార్థులకు సూచించారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల బాల బాలికలకు సంస్కృతి, సాంప్రదాయం, పూజా విధానం అలవడతాయని, సర్వమత సామరస్యం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌ఛార్జి బి.పద్మావతి, ఏవిఎన్ మాధురి, అరుణ పాల్గొన్నారు.

పీఏటీ పరీక్ష ఫీజుకు గడువు

ఏలూరు అర్బన్: ఇన్‌సర్వీస్ టీచర్లకు సెప్టెంబరులో నిర్వహించనున్న ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్టు (పిఏటి) పరీక్ష రుసుంను ఈ నెల 5వ తేదీలోగా చెల్లించాలని డీఈవో ఆర్ఎస్ గంగాభవాని తెలిపారు. చలానా రూపంలో మాత్రమే పరీక్ష రుసుం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇతర సమాచారం కోసం, దరఖాస్తు ఫారాల కోసం www.bseap.org నుంచి పొందాలని విజ్ఞప్తి చేశారు.



విగ్రహం ఏర్పాటు పనులు

22 అడుగుల గణపతి

ఏలూరు రూరల్: నగరంలో గణపతి నవరాత్రు సందడి ప్రారంభమైంది. మరికొద్ది రోజుల్లో గణపతి నవరాత్రులు ప్రారంభంకానుండడంతో వివిధ చోట్ల భారీ గణపతి విగ్రహాలను ఏర్పాటుకు ఆయా కమిటీలు సమాయత్తమయ్యాయి. స్థానిక పేరయ్య కోనేరులో జై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవమ గణపతి నవరాత్రి మహోత్సవాలు ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 4 వరకు నిర్వహించనున్నారు. మహోత్సవాల్లో భాగంగా పేరయ్యకోనేరు ఆవరణలో భారీ ఎత్తున 22 అడుగుల మట్టి గణపతి విగ్రహం తయారీలో నిమగ్నమయ్యారు. పవిత్ర గంగానది ఒడ్డు నుంచి మట్టి, గడ్డి, వెదురు కర్రలతో బెంగాల్‌కు చెందిన 15 మంది కళాకారులు విగ్రహాన్ని తయారు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా మట్టి విగ్రహాన్ని తయారు చేయిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

8న మాజీ సైనికులకు సేవారత్న పురస్కారం

మిలటరీ మాధవరం (తాడేపల్లి గూడెం రూరల్): తాడేపల్లిగూడెం మండలం మిలటరీ మాధవరంలో దేశ సేవలో పనిచేసిన మాజీ సైనికులకు సేవా రత్న పురస్కారాలను ఈనెల 8న పంచాయతీ ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్టు సర్పంచ్ పరిమళ తెలిపారు. ఆరుగురు ఉత్తమ సైనికులను సత్కరిస్తున్నామన్నారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	35	26
భీమవరం	34	27
తణుకు	34	26
తాడేపల్లిగూడెం	33	26
నరసాపురం	34	27
పాలకొల్లు	35	27
నిడదవోలు	33	26
కొవ్వూరు	33	26
జంగారెడ్డిగూడెం	33	26

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	5
రాణి చిన్నయమ్మారావు సదనం	18
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	8
బాలాజీ సదనం	ఖాళీలేవు
ఆండాళ్ సదనం	,,
పద్మావతి సదనం	,,
ధర్మ అప్పరాయ సదనం	80
కాటేజీలు	14

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	67.00
లైవ్ రిటైల్	81.00
విత్ స్కిన్	113.00
స్కిన్ లెస్	134.00

గుడ్డు ధర ఒక్కొంటికి రూ. 3.08

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	29,510
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	27,154
వెండి (కేజీ)	39,100

స్పెషల్ రౌండ్‌లో ఏపీ నిట్‌కు పెరిగిన ఆదరణ

కేటాయించిన సీట్లు 480

అడ్మిషన్ పొందినవి 431

మిగతావి భర్తీకి నేడు తుది గడువు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

ఆంధ్రప్రదేశ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగింది. ప్రతి ఏటా నిట్ విద్యా సంస్థల్లో దేశవ్యాప్తంగా సీట్లు పూర్తిస్థాయిలో భర్తీకావడం లేదు. దశాబ్దాలుగా సాంకేతిక విద్యారంగంలో అనుభవం ఉన్న విద్యా సంస్థలదీ అదే పరిస్థితి. ఆ సమస్యను అధిగమించేందుకు ఈసారి రెగ్యులర్ కౌన్సెలింగ్‌తో పాటు స్పెషల్ రౌండ్ కూడా నిర్వహించారు. అదే ఇప్పుడు ఏపీ నిట్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు దోహదపడింది. ఏపీ నిట్‌లో నిర్వహిస్తున్న ఎనిమిది కోర్సులకు 480 సీట్లు ఉన్నాయి. రెగ్యులర్ కౌన్సెలింగ్‌లో 380 సీట్లు కేటాయించారు. అందులో 348 మంది విద్యార్థులు ఏపీ నిట్‌లో చేరేందుకు రిపోర్ట్ చేశారు. తదుపరి నిర్వహించిన స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌లో అనూహ్యంగా ఏపీ నిట్‌లో ప్రవేశాలు పొందేవారి సంఖ్య పెరిగింది. ఏపీ నిట్‌లో ఉన్న మొత్తం సీట్లు భర్తీ అయ్యేలా స్పెషల్ రౌండ్‌లో కేటాయింపులు జరిపారు. అయితే ఏపీ నిట్‌కు రిపోర్ట్ చేసిన 348 మంది విద్యార్థుల్లో 57 మంది స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌లో మరో విద్యా సంస్థను ఎంపిక చేసుకున్నారు. ఇతర విద్యాసంస్థల నుంచి మరో 67 మంది ఏపీ నిట్‌కు వచ్చి చేరారు. మొత్తంమీద రెగ్యులర్ కౌన్సెలింగ్‌లో, స్పెషల్ రౌండ్‌లో కేటాయించిన సీట్లలో గరువారం నాటికి ఏపీ నిట్‌లో రిపోర్ట్ చేసిన వారి సంఖ్య 431కు చేరుకుంది. విద్యార్థులు రిపోర్టు చేసేందుకు మరో ఒకరోజు గడువు మిగిలి ఉంది. పూర్తిస్థాయిలో సీట్లు భర్తీకావాలంటే ఇంకా 49మంది విద్యార్థులు చేరాల్సి ఉంది. అయితే శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే విద్యార్థులు రిపోర్టు చేసేందుకు అవకాశం ఉంది. వాస్తవానికి గత రెండేళ్ళతో పోల్చుకుంటే స్పెషల్ రౌండ్ ఫలితంగా ఈసారి విద్యార్థుల సంఖ్య పెరిగింది. గత రెండేళ్ళలో గరిష్ఠంగా 420 మంది విద్యార్థులు మాత్రమే ఏపీ నిట్‌లో అడ్మిషన్స్ తీసుకున్నారు. ఈసారి సంఖ్య పెరిగింది. అయితే ఏపీ నిట్‌లో చేరే విద్యార్థుల ర్యాంకు స్థాయి కాస్త అధికంగా ఉంది. మౌలిక వసతుల కల్పన బోధనకు రెగ్యులర్ సిబ్బంది లేమి వంటి కారణాల వల్ల ర్యాంకు స్థాయి పెరిగేందుకు కారణమైంది. లేదంటే మంచి ర్యాంకులు వచ్చిన విద్యార్థులే ఏపీ నిట్‌లో చేరేందుకు అవకాశం ఉండేది. అయినా ఈ ఏడాది కూడా చేరిన విద్యార్థులందరికీ వసతి కల్పించడంలో అధికారులు ముప్పుతిప్పలు పడుతున్నారు. వచ్చే ఏడాదికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుకున్న విధంగా శాశ్వత క్యాంపస్‌లో వసతి కల్పిస్తే ఏపీ నిట్‌లో విద్యార్థులు రెగ్యులర్ కౌన్సిలింగ్‌లో 100 శాతం చేరేందుకు అవకాశం ఉంటుంది.

రూ. 10 నాణెం తీసుకోకుంటే క్రిమినల్ కేసులు

రూ. 2 వేల నోట్లు రద్దు వదంతులు నమ్మవద్దు

రుణ గ్రహీతలకు బయోమెట్రిక్

లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యారావు



మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యారావు

భీమడోలు: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందే అర్హులకు ఇక నుంచి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నట్టు లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యారావు తెలిపారు. భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన బ్యాంకర్ల సమావేశానికి విచ్చేసిన సూర్యారావు విలేకరులతో మాట్లాడారు. 2017-18 సంవత్సరానికిగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందే అర్హులకు దరఖాస్తు చేసుకున్న నాటి నుంచి రుణాలు మంజూరు అయ్యేవరకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి సబ్సిడీ రుణాల మంజూరుపై బ్యాంకర్లకు అవగాహన కల్పించామని, రుణాల మంజూరుకు ఆన్‌లైన్ దరఖాస్తులు గత నెల 31 నాటికి పూర్తయిన నేపథ్యంలో దరఖాస్తులను ఆయా బ్యాంకులకు పంపడం జరిగిందని, ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తుల పరిశీలన అనంతరం 15 నుంచి 30వ తేదీ వరకు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, సెప్టెంబరు 1 నుంచి 15వ తేదీ నాటికి రుణాల గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. 2017-18 నాటికి జిల్లాలో 6 వేల 525 కోట్ల రూపాయలు పంట రుణాలు లక్ష్యం కాగా 3 వేల కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. 2016-17కు గాను ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 170 ఇవ్వాల్సి ఉండగా 140 కోట్లు అందజేశామన్నారు. అలాగే బీసీ రుణాలు 107 కోట్లకు 87 కోట్లు, కాపు రుణాలు 132 కోట్లకు 100 శాతం అందజేశామన్నారు. మైనార్టీ రుణాలు 6 కోట్లకు 2 కోట్లు అందజేశామని, క్రిస్టియన్ మైనార్టీ రుణాలు 3.8 కోట్ల రూపాయలకు 3 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు లేకపోతే అక్కౌంట్లను రద్దు చేస్తామని, బ్యాంకు ఖాతాలకు పాన్ కార్డులు తప్పనిసరి కాదని స్పష్టం చేశారు. 2 వేల రూపాయల నోటు రద్దుపై వస్తున్న అపోహలు నమ్మవద్దని, అలాంటి నిర్ణయం ఆర్‌బీఐ తీసుకోలేదని, అలాగే 10 రూపాయల నాణేలు తీసుకోని వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. భీమవరం, పాలకొల్లులో శుక్రవారం జరిగే బ్యాంకర్ల సమావేశంలో రీజనల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం సంబంధిత సమాచారాన్ని వెల్లడిస్తారని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, ఆంధ్రాబ్యాంకు గ్రామీణాభివృద్ధి డైరెక్టర్ షణ్ముఖరావు, భీమడోలు డివిజన్ కన్వీనర్ కృష్ణమూర్తి, వివిధ బ్యాంకు శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రిమికీటకాల నుంచి 'స్పైడర్'తో పూర్తి రక్షణ

జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఎండీ వైటీ రాజా



స్పైడర్ మందును ఆవిష్కరిస్తున్న జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఎండీ వైటీ రాజా, సంస్థ ప్రతినిధులు

తణుకు: మారుతున్న వ్యవసాయ పరిస్థితులను బట్టి జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ నూతన ఉత్పాదనను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వైటీ రాజా అన్నారు. గురువారం జయలక్ష్మి ఫెర్టిలైజర్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ఉత్పాదనను అన్ని కీటక, క్రిమి నాశనులపై కలిపి పిచికారీ చేసిన పిదప మందు ద్రావణం వృథా కాకుండా మొక్క అన్ని భాగాలకు విస్తరించే విధంగా తయారు చేశారన్నారు. దీనిని స్పైడర్ అనే పేరుతో మార్కెట్‌లోకి విడుదల చేస్తామన్నారు. స్పైడర్ ఒక విశిష్ట గుణం గల స్ప్రెడ్డింగ్ ఏజెంట్ అని దీనిని ఎటువంటి పిచికారీ ద్రావణంలో అయినా కలిపి స్ప్రే చేయడం వల్ల ఒక్కబిందు తుంపర 120-170 రెట్లు విస్తరించే విధంగా పని చేస్తూ మొక్క పూర్తిగా తడిచేలా చేస్తుందన్నారు. మందు ద్రావణం వృథా అవకుండా ఆకులు ఉపరితలం, కింది భాగాలలోకి కూడా చొచ్చుకునేలా వ్యాప్తి చెందుతుందన్నారు. రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమన్నారు. త్వరలోనే మరో 20 నూతన ఉత్పాదనలను రైతు సోదరులకు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎంవీఎస్ఎల్‌వీ ప్రసాద్ రైతులకు నూతన ఉత్పత్తులను వివరించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6 7, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

ప్రాణాలు నిలిపిన బెలూన్స్

తాడేపల్లిగూడెం రూరల్ : సీటుబెల్టు పెట్టుకోవడంతో ఆ కుటుంబ సభ్యులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.. బెలూన్స్ వారి ప్రాణాలను నిలిపాయి. ఈ సంఘటన తాడేపల్లిగూడెం మండలం ముత్యాలంబపురం వద్ద గురువారం తెల్లవారు జామున చోటుచేసుకుంది.విశాఖపట్టణం పాయకరావుపేటకు చెందిన బద్ది సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో హైద్రాబాద్ వివాహ వేడుకకు వెళ్లి తిరిగి ఇంటికి బయల్దేరారు. అయితే ఏలూరు రోడ్డు లోని ముత్యాలంబపురం వద్దకు వచ్చేసరికి కారు ఆగిపోయింది. దాన్ని రోడ్డుపక్కన నిలుపుదల చేసి స్టార్ట్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా ముందు నుంచి లారీ వచ్చి ఢీకొట్టింది. అదే సమయంలో వెనుక నుంచి వ్యాన్ ఢీకొట్టడంతో కారు మొత్తం నుజ్జు నుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు సీటుబెల్టు పెట్టుకోవడం వల్ల బెలూన్ ఓపెన్ అయి వారికి చిన్న పాటి గాయాలు కూడా లేకుండా బయట పడ్డారు. దీంతో సీటుబెల్టు ప్రాణం కాపాడిందని స్థానికులు చెప్పుకుంటున్నారు. ఎస్సై బి.శ్రీనివాస్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడేళ్ళ నుంచి పరారీలో రౌడీ షీటర్

అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన సీఐ మధుబాబు



రౌడీ షీటర్ శ్రీనివాసరావుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న టూటౌన్ సీఐ మధుబాబు

ఏలూరుక్రైం : ఒక యువకుని హత్యాకేసులో నిందితుడిగా ఉన్న రౌడీ షీటర్ మూడేళ్ళ నుంచి పోలీసుల కౌన్సెలింగ్కు హాజరుకావడం లేదు. టూటౌన్ సీఐ జి.మధుబాబు ఆధ్వర్యంలో అతనిని అదుపులోకి తీసుకుని గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏలూరు కొత్తపేటకు చెందిన కాగితాల శ్రీనివాసరావు అదే ప్రాంతానికి చెందిన చిట్టి సతీష్ హత్య కేసులో నిందితుడు. దీంతో అతనిపై రౌడీషీటు తెరిచారు. గత మూడేళ్ళ నుంచి కోర్టు వాయిదాలకుగాని, పోలీసుల కౌన్సెలింగ్కు కాని హాజరుకాలేదు. శ్రీనివాసరావు కొత్తపేట నుంచి ఎక్కడికో వెళ్ళిపోయాడని, అతను కనిపించడం లేదని చుట్టుపక్కలవారు చెప్పుకొచ్చారు.దీంతో ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. తాడేపల్లిగూడెంలోని వీవర్స్కాలనీలో ఉంటున్నాడని గుర్తించి గురువారం అతడిని అదుపులోకి తీసుకున్నారు.సకాలంలో కోర్టు వాయిదాలకు హాజరుకావాలని, లేదంటే నాన్ బెయిలబుల్ వారెంట్లు వస్తాయని, రౌడీ కార్యకలాపాలను మాని కుటుంబ సభ్యులతో సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు.



పోలీస్లతో కాపునాడు నాయకుల వాగ్వాదం

గూడెంలో కాపు నాయకుల ఆందోళన

సీఎం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నం

అడ్డుకున్న పోలీసులు.. కాపునాయకుల వాగ్వాదం

తాడేపల్లిగూడెం అర్బన్ : ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని శుక్రవారం తాడేపల్లిగూడెం పోలీస్ ఐలాండ్ వద్ద కాపు నాయకులు ఆందోళనకు దిగారు. కంచాలను గరిటలతో వాయిస్తూ ఆందోళన చేశారు. కాపులను పూర్తిగా అణగదొక్కేందుకు చంద్రబాబు కుట్రచేస్తున్నారని అన్నారు.అనంతరం చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మ తగలబెట్టేందుకు గడ్డిబొమ్మ తీసుకొస్తున్న నాయకులను అడ్డుకుని పోలీస్ వాహనంలోకి తీసుకెళ్లిపోయారు. దీంతో పోలీస్లకు కాపునాడు నాయకులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. జీపుకు అడ్డుగా పడుకోవడంతో పక్కకు లాగేశారు.

భీమడోలు : కాంట్రాక్టర్ నుంచి 10 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు భీమడోలు డివిజన్ పంచాయతీరాజ్శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రెడ్హ్యాండెడ్గా చిక్కారు. ఏసీబీ డీఎస్పీ వి.గోపాలకృష్ణ నేతృత్వంలో ఏసీబీ అధికారులు దాడి నిర్వహించారు. నిమడద్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో ఇటీవల పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి ఉపాధిహామీ నుంచి 15 లక్షల రూపాయలు మం జూరయ్యాయి. స్థానిక గ్రామసర్పంచ్ వంగా గీతాకుమారి బంధువు ఆరేటి సతీష్ కాంట్రాక్టర్గా నిర్మాణ పనులు చేపట్టారు. పంచాయతీ కార్యాలయ నిర్మాణం శ్లాబ్స్టేజ్కు చేరుకోగా దీనికి సంబంధించిన 5 లక్షల రూపాయల బిల్లు మంజూరుకు భీమడోలు డివిజన్ పంచాయతీరాజ్ ఇంజనీర్ ఎంఏ సలీమ్కు ప్రొసీడింగ్స్ పత్రాలపై సంతకం చేయాలని గతనెల 24న కోరాడు. అయితే 5 లక్షలకు 10 వేల రూపాయల చొప్పున లంచం ఇస్తేగాని సంతకం చేయనని సంబంధిత అధికారి కాంట్రాక్టర్ను పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ సొమ్ముకోసం వేధింపులకు గురిచేశాడు. దీనిపై విసుగుచెందిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో రంగంలోకి దిగిన అధికారులు ఈఈ కార్యాలయంలో కాంట్రాక్టర్ సతీష్ నుంచి 10 వేల రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. సంబంధిత పత్రాలను, రికార్డులను స్వాధీనపరుచుకున్న ఏసీబీ అధికారులు పోలసానిపల్లిలో నివాసం ఉంటున్న ఈఈ ఇంటిపై కూడా సోదాలు నిర్వహించారు. ఆయన గృహంలో పెద్దఎత్తున సొమ్ముతో పాటు బంగారు ఆభరణాలు, పలు విలువైన పత్రాలను అధికారులు స్వాధీనపరచుకుని ఆస్తుల వివరాలను సేకరిస్తున్నారు. సోదాలు రాత్రివరకు కొనసాగాయి. ఏసీబీ డీఎస్పీ గోపాలకృష్ణతోపాటు సీఐలు కె.శ్రీనివాస్, విల్సన్, సిబ్బంది పాల్గొన్నారు.



ఈఈ నుంచి వివరాలు సేకరిస్తున్న ఏసీబీ డీఎస్పీ గోపాలకృష్ణ



లంచంగా తీసుకున్న 10 వేల రూపాయల సొమ్ము

ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఇంజనీర్

కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ చిక్కిన అధికారి

ఈఈ నివాసంలోనూ సోదాలు

జంగారెడ్డిగూడెంలో ఏసీబీ సోదాలు

ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్ బావమరిది డాక్టర్ కృష్ణమూర్తి ఇంట్లో తనిఖీలు

భారీగా బయటపడ్డ ఎర్రచందనం, బర్మా టేకు

జంగారెడ్డిగూడెం టౌన్ : పట్టణంలో ఏసీబీ అధికారుల సోదాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్ (విజయవాడ) పాముల పాండు రంగారావు అక్రమ ఆస్తుల తనిఖీల్లో భాగంగా పట్టణంలోని అతని బంధువు ఇంట్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. రంగారావు బావమరిది డా.కృష్ణమూర్తి ఆసుపత్రి, ఇంటిపై తనిఖీలు జరిపి రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో స్టోరూమ్లో సైజులుగా దాచిపెట్టిన ఎర్రచందనం, బర్మా టేకు కలప బయటపడ్డాయి. ఏసీబీ అధికారులు పారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు రంగప్రవేశం చేసి కలప స్వాధీన పరచుకున్నారు. పట్టుబడిన కలపకు సంబంధించి పర్మిట్లను చూపించేందుకు డాక్టర్ కృష్ణమూర్తి అందుబాటులో లేరు. కృష్ణమూర్తి ఇంట్లో ఏసీబీ తనిఖీలను గ్రహించడం ఇది మూడోసారి. ఈ తనిఖీల్లో ఏసీబీ సీఐయు మెయిన్ బ్రాంచ్ డీఎస్పీ రమాదేవి, ఇన్స్పెక్టర్ బి.సుదర్శన్, జి.అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఏసీబీ సిఐయు డీఎస్పీ రమాదేవి

డ్రగ్స్ వాడకంతో సమాజంలో చిన్నచూపు

ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్

మాదక ద్రవ్యాలపై అవగాహన

వీరవాసరం : మాదకద్రవ్యాలు వాడకం వ్యసనంగా మారడమే కాక అనైతిక, అమానుష, అనాగరిక వ్యసనంగా మారి మనిషిలోని నైతిక విలువలను మట్టుబెడుతుందని సమాజం ఆ మనిషిని వేలెత్తి చూపే పరిస్థితి ఎదురవుతుందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ (ఏలూరు) అన్నారు. గురువారం వీరవాసరం మద్దాల రామకృష్ణమ్మ పాలిటెక్నిక్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్ప్రయోజనాల పై అవగాహనను ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సలహా సంఘం, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. యువత మాదకద్రవ్యాల వైపు కాకుండా శరీరసౌష్టవం, శారీరక శ్రమ, మానసిక వికాసం వైపు దృష్టి సారించాలని తెలియజేశారు. అదేవిధంగా డ్రగ్స్ అలవాటుతో శారీరక, మానసిక వ్యాధులకు గురై ఆస్తులు కోల్పోవడమే కాకుండా ప్రాణాలను కోల్పోయిన పలు సంఘటనలను కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కె.బలరామరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డి.ప్రమోద్, పీడీ కేవీఎల్ నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



సదస్సులో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

మొగల్తూరులో కాపులు రాస్తారోకో.. 14 మంది అరెస్ట్

మొగల్తూరు: కాపు ఉద్యమ నేత ముద్రగడకు సంఘీభావంగా గురువారం మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్లో, పోలీస్ స్టేషన్ ఎదుట కాపు సంఘ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాపు సంఘ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్ మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే కాపులను బీసీ జాబితాతో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 14 మంది కాపులను మొగల్తూరు పోలీసులను అరెస్ట్ చేశారు. ఈ ఆందోళనలో కోటిపల్లి సురేష్, తమ్మిశెట్టి బాబ్జి, కావలి నాని, దాసరి శ్రీనివాస్, పుల్లయ్యనాయుడు, దేశంశెట్టి శ్రీను,తన్నీడి గిరి, మేకల పరుశరామన్, గురుజు శ్రీను, పోతురెడ్డి సూరిబాబు, కొత్తపల్లి ఆంజనేయులు,మెండి రాజేష్, పులపర్తి ప్రతాప్, లక్కు శేషు, బాలాజీ, చల్లా ముత్యాలరావు, నారిన యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీబొమ్మల సెంటర్లో రాస్తారోకో చేస్తున్న కాపు సంఘం నాయకులు

బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం మండలంలోని కుంచనపల్లిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పల్లంట్లకు చెందిన కోసా నాగరాజు తన భార్య పిల్లలతో అత్తారింటికి ఈనెల 1న వచ్చాడు. పనిపై బావమరిది యాళ్ల శ్రీనును తీసుకుని బైక్పై అప్పారావుపేట వెళ్లి తిరిగి వస్తుండగా కుంచనపల్లి జువ్వలపాలెం రోడ్డులో ఎదురుగా మోటారు సైకిల్ వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో నాగరాజు, శ్రీనులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నాగరాజు ఫిర్యాదు మేరకు హెచ్సీ విజయకుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు



నిందితుడు శ్రీనివాస్

జంగారెడ్డిగూడెం టౌన్ : బాలికపై అత్యాచార ఘటనలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఎం.కేశవరావు తెలిపారు. వివరాల ప్రకారం ఎ.పోలవరం గ్రామానికి చెందిన మైనర్ బాలికపై ఇంటి దగ్గరలో నివాసం ఉంటున్న కుక్కల శ్రీనివాస్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. శ్రీనివాస్ను డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు.

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

జంగారెడ్డిగూడెం టౌన్ : జంగారెడ్డిగూడెం గరుడపక్షి నగరకు చెందిన మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైనట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. తమ్మినేడి శుభశ్రీ అనే మహిళ గత నెల 30 వ తేదీ నుంచి కనబడటం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎం.కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్సైజ్ దాడులు : ఇద్దరు అరెస్టు

చింతలపూడి : రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ బి.సత్యనారాయణ తెలిపారు. గురుభట్లగూడెం గ్రామంలో బెల్ట్షాపు నిర్వహిస్తున్న కె.సీతారామారావు అనే వ్యక్తిని అరెస్టు చేసి ఎనిమిది నిబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సీతానగరం గ్రామంలో షేక్ రిజ్వాన్ అనే వ్యక్తి నుంచి రెండు లీటర్ల సారా పట్టుకుని అరెస్టుచేసినట్లు తెలిపారు. బెల్ట్షాపులు గాని, నాటుసారా గాని ఉంటే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

12మంది పేకాట రాయుళ్ల అరెస్టు

జీలుగుమిల్లి : పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై పి.చెన్నారావు తెలిపారు. లక్ష్మీపురంలో పామాయిల్ తోట వద్ద గురువారం పేకాట స్థావరంపై ఎస్సై పి.చెన్నారావు ఆధ్వర్యంలో సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.5,200 నగదు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.

ప్రమాదంలో.. పశ్చిమ నేల



- జిల్లాకు పొంచి ఉన్న ముప్పు - తగ్గుతున్న భూసారం
- అత్యధిక పురుగు మందుల వినియోగమే కారణం
- సేంద్రియ వ్యవసాయమే రక్షణ కవచం



పరీక్షలు చేస్తున్న శాస్త్రవేత్తలు

తాడేపల్లిగూడెం రూరల్ : పాడి, పంటలకు స్వర్గధామంగా విలసిల్లే పశ్చిమ పంటపై ముప్పు పొంచి ఉంది. యథేచ్ఛగా పురుగుమందుల పిచికారీతో భూమిలో ఉండే పోషక విలువలు కొద్దికొద్దిగా క్షీణిస్తున్నాయి. వ్యవసాయ శాఖ రెండేళ్లగా చేపడుతున్న మట్టి నమూనా పరీక్షల్లో ఇది తేటతెల్లమైంది.దీనిని అధిగమించేందుకు రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటికే వ్యవసాయాధికారులు,శాస్త్రవేత్తలు అవగహన కల్పిస్తున్నారు. కానీ రైతుల్లో మా త్రం మార్పు అంతంతమాత్రంగానే ఉంది. ఇకనైనా రైతులు మారకపోతే సారవంతమైన పశ్చిమ భూ ములు చౌడు భూములుగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతే కాకుండా దీనిపై శాస్త్రవేత్తలు పలు పరిశోధనలు చేస్తున్నారు.అయితే ప్రస్తుతం కొంత అవగాహన పెరిగి భూసార పరీక్షలకు ఎదురు చూసే రైతులు క్రమే పి పెరుగుతున్నారు. దీనికి కారణం జిల్లాలో గత రెండేళ్లగా చేపట్టిన భూసార పరీక్షల జాబితానే.

30 శాతం జింక్ లోపం..



మన ప్రాంత నేలలో జింక్ ప్రమాదకర స్థితిలో ఉందని ప్రభుత్వం రైతులకు జింక్ ఎరువును ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకూ చేసిన పరీక్షల్లో 30 శాతం వరకూ జింక్ లోపం ఉందని తేలింది. భాస్వరం ఎక్కువగా కనిపిస్తుందని మట్టి నమూనా పరీక్షలు వెల్లడిస్తున్నాయి. నత్రజని మాత్రం తక్కువ నుంచి మధ్యస్థంలో ఉంది. అంటే నత్రజని రాబోయే రోజుల్లో వృద్ధి చేసుకోకుంటే ప్రమాదకర స్థితికి చేరుతుంది. పొటాష్ కూడా మధ్యస్థం నుంచి ఓ మోస్తరుగా సరిపడా ఉందని పరీక్షా ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

రెండేళ్లు.. 1.32 లక్షల పరీక్షలు

జిల్లాలో 2016వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ లక్షా 32 వేల 271 మట్టి నమూనాలను పరీక్షించారు. వాటిని ఇప్పటికే జాతీయ సమాచార శాఖ వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. వాటి ద్వారా జిల్లా కేంద్రం నుంచి ఆయా మండలాలకు వారి రైతుల మట్టి నమూనా పరీక్షా వివరాలను అందజేశారు. మొదటి సంవత్సరంలో 26482 మట్టి నమూనాలను పరీక్షించగా, ఈ ఏడాదిలో రెండు దఫాలుగా 71,982, 33,822 మట్టి నమూనాలను పరీక్షించారు.

మండలానికో పరీక్షా యూనిట్..

ప్రస్తుతం తాడేపల్లిగూడెంలో ఉన్న జిల్లా మట్టి నమూనా కేంద్రాన్ని రైతులకు మరింత చేరువ చేసేందుకు మండలానికో యూనిట్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. దీనిలో భాగంగా వ్యవసాయాధికారి, విస్తరణాధికారులకు పరీక్షలపై శిక్షణ ఇచ్చారు. అత్యవసర సమయంలో జిల్లా కేంద్రానికి పంపాల్సిన అవసరం లేకుండా రైతులకు అవసరమైన నివేదిక వ్యవసాయాధికారులే అందించేందుకు వీలుంటుంది.

సేంద్రియ వ్యవసాయంపైనే ఆశ...

సన్నగిల్లుతున్న పోషక విలువలను పెంపొందించేందుకు రైతులు సేంద్రియ వ్యవసాయం చేయడం, పచ్చిరొట్టను పెంచి కలియదున్నడంతోనే సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు. కానీ గ్రామాల్లో ఈ తరహా వ్యవసాయం చేసే వారి సంఖ్య మరీ స్వల్పంగా ఉంటుంది. దీనికి ప్రభుత్వం నుంచి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రైతులకు అందిస్తున్నా క్షేత్ర స్థాయిలో రైతులను చేరడంలేదనేది పలువురు రైతుల వాదన.

కలవర పెడుతున్న పశుసంపద

పశు సంపద ఎక్కువగా ఉండే ప్రాంతంలో పంట చేలలో పంట విరామసమయంలో పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, పిల్లిపెసర, జనుము తదితరాలు వేసేవారు . కానీ ప్రస్తుతం పశుపోషణ తక్కువైపోతున్న తరుణంలో రైతులు పచ్చిరొట్ట విత్తనాలు చల్లేందుకు ఆసక్తి చూపడంలేదు. ఆ పంట విరామ సమయంలో వాణిజ్య పంటలపై మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితి కొంత కలవరపెడుతోంది.

పురుగు మందులు వాడొద్దు

పి.లలిత సుధా, ఏడీఏ, తాడేపల్లిగూడెం



మట్టి పరీక్షా ఫలితాల ఆధారంగా రైతులు వ్యవసాయం చేస్తే పోషక విలువలు పెరిగే వీలుంటుంది. దీనికి తోడు పంట విరామ సమయంలో పచ్చిరొట్ట విత్తనాలు వేసుకుని పంటకు ముందు కలియదున్నితే సత్ఫలితాలనిస్తాయి. పురుగుమందులు అవసరానికి మించి ఉపయోగిస్తే ఇటు అధిక ఖర్చుతో పాటు మన నేలను మనమే పాడుచేసుకున్నట్టవుతుంది.

వరలక్ష్మీ నమోస్తుతే

మహిళల పండుగ వచ్చేసింది.. ఊరూవాడా సందడి తెచ్చేసింది.. పెళ్లయిన ప్రతీ మహిళా తప్పకుండా చేసుకునే వ్రతం వరలక్ష్మీ వ్రతం.. ప్రతీ ఏడాది ఈ వ్రతం తప్పకుండా ఆచరిస్తారు.. అందుకే ఈ వ్రతం ఆచరించేవారి సంఖ్య ఏడాదికేడాదికి పెరుగుతోంది. అష్టయిశ్వర్యాలు.. ఆయురారోగ్యాలు .. మాంగల్య బలం ఇమ్మని లక్ష్మీదేవిని కొలుస్తారు.. ఉన్నంతలో శుభ్రం చేసుకుని అమ్మవారిని ఆరాధిస్తారు. ఈ పండుగకు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు.. ఒక్కరోజులోనే అన్ని రకాల ధరలు అకాశన్నంటుతాయంటే అతిశయోక్తి కాదు.. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ధరలు అమాంతం పెంచేస్తారు. అయినా అమ్మవారి పూజకు వెనుకాడరు.. ఈ పండుగ వచ్చిందంటే వ్యాపారులకు లక్ష్మీకటాక్షమే..



భీమవరంటౌన్ : వరలక్ష్మి వ్రతం అంటే మహిళల పండుగ. శ్రావణ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వత్రాన్ని ఆచరిస్తారు. నవ వధువు చేత అత్తింటివారు ఈ వ్రతాన్ని చేయించడం ఎప్పటి నుంచో ఆచారంగా వస్తోంది. తొమ్మిది రకాల పిండి వంటలతో అమ్మవారికి నైవేద్యం పెడతారు. దీనిలో భాగంగా అత్తింటివారు తమ కోడలికి నూతన వస్త్రాలతో పాటు బంగారు ఆభరణాలను కానుకలుగా ఇస్తారు. అంతే కాకుండా ప్రతీ ఇంటిలోను అమ్మవారి పూజను చేసుకుని సకల సౌభాగ్యాలు అందించాలని కోరుకుంటారు. ఇళ్ళను ముగ్గులతోను, తోరణాలతో అలంకారం చేసి పూజ గదిలో ప్రత్యేక మండపం ఏర్పాటు చేసి కలశంపెట్టి అమ్మవారిని ఆవాహన చేసి పూజలు చేసుకుంటారు. అమ్మవారి ఆశీసులు పొందుతారు. చేతికి తోరణం కట్టుకుని తమ భక్తిని చాటుకుంటారు. ఈ రోజంతా సందడిగా ఉంటుంది.

రూపును మెడలో ధరిస్తే మంచిది..

అమ్మవారికి ప్రతీ ఏడాది బంగారు రూపు పెట్టి పూజ చేయడం చాలా మందికి ఆనవాయితీగా వస్తుంది.. వరలక్ష్మి వ్రతంలో బంగారు రూపులో ఉన్న అమ్మవారికి మహిళలు పూజలు చేసుకుంటారు. వారివారి స్తోమతను బట్టి ఈ రూపు చేయించుకుంటారు. అయితే పూజ చేసిన రూపును తప్పనిసరిగా మెడలో ధరించాలని పండితులు చెబుతున్నారు. పూర్వం ఈ రూపులతో కాసుల పేరు తదితర ఆభరణాలు చేయించుకునేవారు. అయితే ప్రస్తుత తరం మాత్రం దీని విశిష్టత తెలియక ఏ ఏడాదికి ఆ ఏడాది మార్చివేస్తున్నారు. లేదంటే బీరువాల్లో దాచుకుంటున్నారు. అది మంచిదికాదని తప్పనిసరిగా ధరించాలని చెబుతున్నారు. అంతే కాకుండా ఒక మహిళ మెడలో ఎన్ని రూపులు ధరిస్తే అంత పెద్ద ముత్తయిదువుగా మన పూర్వీకులు గుర్తించేవారు.

పూజ ఖర్చు రూ. 5 వేలు...

వరలక్ష్మి వత్రం చేసుకోవాలంటే సామాన్యప్రజలకు కొంత ఇబ్బందిగానే మారింది. ఎందుకంటే ధరలు పెరిగిపోవడంతో ఖర్చులూ పెరిగిపోతున్నాయి.. గతంలో పూజ చేసినా ఖర్చు చాలా స్వల్పంగా ఉండేది.. ఎందుకంటే అరటి ఆకులు.. మామిడి ఆకులు తదితరాలు ఇంటి పెరట్లోనే లభించేవి. అయితే ప్రస్తుతం అన్నీ కొనుగోలు చేసుకోవడమే.. దీంతో పూజ ఖర్చు సుమారు రూ. 5 వేల వరకూ అవుతుంది. చీర, రూపు, పూజా సామగ్రి తదితర ధరలు పెరిగిపోయాయి. దీంతో సామాన్యులు లక్ష్మీదేవిని కొలవాలంటేనే భయపడిపోతున్నారు. దీంతో చాలా మంది మామూలుగా పూజ చేసుకునేందుకు చూస్తున్నారు.



చామంతి



గడ్డి బంతి



కనకాంబరం



మల్లె పువ్వులు



అరటి పండ్లు

సిరిసంపదలిచ్చే వ్రతం ఇది..

పరమేశ్వరుడు ఒకనాడు తన భస్మసింహాసనంపై కూర్చుని ఉండగా మహిళలు సర్వ సౌఖ్యాలు పొంది పుత్రపౌత్రాభివృద్ధి చెందే వ్రతాన్ని చెప్పాలని కోరారు. దీంతో శివుడు వరలక్ష్మి వత్రాన్ని వివరించారు. పూర్వకాలం మగధ పట్టణంలో చారుమతి అనే ఒక బ్రాహ్మణ మహిళ సుగుణవతి ప్రతీ రోజు ప్రాతః కాలంలో నిద్ర లేచి భర్త పాదాలకు నమస్కరించుకుని పనులు చేసుకుంటూ, అత్తమామలను సేవిస్తూ మితంగా సంభాషిస్తూ జీవిస్తుండేది.. ఆమెకు కలలో వరలక్ష్మి సాక్షాత్కరించి శ్రావణ పౌర్ణమి నాటి ముందు వచ్చే శుక్రవారం నన్ను పూజించు నీవు కోరిన వరాలు ఇస్తానని చెప్పగా ప్రార్థించింది.వెంటనే మేల్కొని తన కల గురించి భర్త, అత్తమామలకు తెలియజేసింది. ఇదే విషయం పరిసర ప్రాంత మహిళలకు తెలియడంతో శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రాగానే ఉదయాన్నే లేచి తలారా స్నానం చేసి పట్టు వస్త్రాలు ధరించి చారుమతి ఇంటికి చేరుకున్నారు. ఆ ఇంటిలో మండపాన్ని ఏర్పాటు చేశారు. బియ్యంపోసి పంచపల్లవులైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మిని పూజించారు. తొమ్మిది పోగులతో చేసుకున్న తోరణాన్ని చేతికి కట్టుకున్నారు. ప్రదక్షిణ నమస్కారాలు చేశారు. మూడు ప్రదక్షిణలు పూర్తి చేసే సరికి చారుమతి ఇంటితో పాటు మిగిలిన మహిళల ఇళ్ళు ధన,కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి. వారంతా ప్రతీ ఏడాది అమ్మవారి వ్రతాన్ని చేసుకుంటూ సిరి సంపదలతో జీవించారని వివరించారు. ఈ కథను విని అక్షింతలు వేసుకోవాలి. ముత్తయిదువులకు వాయినాలు ఇవ్వాలి. తీర్థ ప్రసాదాలు స్వీకరించాలి. అమ్మవారికి నైవేద్యం పెట్టినవి తినాలి. రాత్రి ఉపవాసం ఉండాలి.. భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మి దేవి. వివరించారు.

పూజకు ముందు ఇలా చెప్పండి

నమస్తే సర్వలోకానాం
జనన్యే పుణ్యమూర్తయే
శరణ్యే త్రిజగద్వన్యే
విష్ణు వక్ష స్థలాలయే...

"సర్వలోకాలకు అధిపతియైన
అమ్మా నీకు నమస్కారం..
జనులందరికీ పుణ్యమూర్తిగా
ఉద్భవించి
ముల్లోకాలు శరణు వేడుతూ..
విష్ణు వక్ష స్థలంపై నివసిస్తున్న
అమ్మా నీకు నమస్కారం"..

యువతుల్లోనూ పెరిగిన ఆధ్యాత్మికత...

గతంలో కంటే ఇప్పుడు ప్రతీ ఒక్కరిలోని ఆధ్యాత్మికత పెరిగింది... ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా ఉంది.. చదువుకుంటున్న వారిలో చాలా మంది ఆలయాలకు వచ్చేవారు ఎక్కువగా ఉంటున్నారు. పూర్వం ఆచార వ్యవహారాలను అడిగి తెలుసుకుంటున్నారు. వాటిని తమకు ఉన్న సమయంలో ఆచరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా భక్తి అనేది కోరికలతో నిండింది కాకుండా ఉంటే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అమ్మవార్ల ఆలయాలు ముస్తాబు

వరలక్ష్మి వ్రతాలు చేసుకున్న మహిళలు ఉదయం కానీ, సాయంత్రం కానీ తప్పనిసరిగా అమ్మవారి ఆలయాలకు వెళ్లి పూజలు చేసుకుంటారు. ముఖ్యంగా పార్వతీ అమ్మవారిని దర్శించుకుంటారు.గ్రామాల్లో ఉన్న గ్రామదేవతలతో పాటు ముఖ్యమైన ఆలయాలకు వెళ్లి దర్శనాలు చేసుకుంటారు. మన జిల్లాలో ప్రత్యేకంగా అమ్మవార్ల ఆలయాలు ముస్తాబు చేశారు. ఎందుకంటే పంచారామక్షేత్రాల్లో పార్వతీదేవి కొలువై ఉంటుంది. మన జిల్లాలో ముఖ్యంగా మావుళ్ళమ్మ ఆలయం, గునుపూడిలోని ఆదిలక్ష్మి, పంచారామ క్షేత్రమైన సోమేశ్వర స్వామి ఆలయం, పార్వతీ, అన్నపూర్ణాదేవి ఆలయం, కోట సత్తెమ్మ, దానమ్మ, కన్యాకపరమేశ్వరి, పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి, పెనుగొండ వాసవీమాత తదితర ఆలయాలు ఉన్నాయి.



పండగ అధరహో

తాడేపల్లిగూడెం అర్బన్ : వరలక్ష్మి వ్రతం కావడంతో మార్కెట్లో గురువారమే సందడి ప్రారంభమైంది. పువ్వులు, పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. శ్రావణమాసంలో వచ్చే తొలి పండుగ వరలక్ష్మి వ్రతం కావడంతో మహిళలు ఈ పూజను అత్యంత భక్తి శ్రద్ధలతో చేస్తారు. ఇదే అదునుగా వ్యాపారులు ధరలను పెంచారు.అయినా పువ్వుల కొట్లు మొదలుకుని, బంగారం షాపులు, పండ్ల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. శ్రావణమాసంలో పెళ్లిముహూర్తాలు, దానికి తోడుగా వరలక్ష్మివ్రతం రావడంతో పూల ధరలు మరింత ప్రియమయ్యాయి. చామంతి పువ్వులు హోల్‌సేల్ కిలో రూ.500, జాజులు రూ.700, మల్లెలు రూ.600, కనకాంబరాలు బారు రూ.140, తమలపాకులు మోద రూ.30 విక్రయించారు.ఇక పండ్ల ధరలు చూస్తే యాపిల్ రూ.10 నుంచి 30, ద్రాక్ష కిలో రూ.100, బత్తాయి డజను రూ.80 నుంచి 100, మొక్కజొన్నపొత్తు ఒక్కటి రూ.10, దానిమ్మపండు ఒక్కొక్కటి రూ.10 నుంచి రూ.30, పంపరపనాసకాయ రూ.30 నుంచి రూ.40 , అరటి పండ్లు డజను రూ.50లకు విక్రయించారు. పండగ సీజన్‌కావడంతో మార్కెట్‌కు తక్కువగా పువ్వులు వచ్చాయని వ్యాపారులు చెబుతున్నారు. దీని వల్ల హోల్‌సేల్ ధరలు ఇలా ఉంటే రిటైల్ వ్యావపారులు కొద్దో గొప్పో లాభం వేసుకుని అమ్ముకోవాలని చెబుతున్నారు. దీంతో రిటైల్ వ్యాపారులు 5 చామంతి పువ్వులు రూ.10లకు అమ్మారు. సాధారణంగా శ్రావణమాసంలో వరలక్ష్మి తల్లికి చామంతి పువ్వులతో పూజ చేయాలని పురోహితులు చెబుతుంటారు. ఇదే అదునుగా వ్యాపారులు క్యాష్ చేసుకున్నారు.









పండుగ సందడి

ఒకనాడు పండుగ వస్తుందంటే పల్లెల్లో అంతా ఇంతా హడావుడి కాదు..అయితే ప్రస్తుతం ఆ సందడి అంతా పట్టణాలకు చేరింది.. పల్లె ప్రజలంతా వివిధ రకాల వృత్తులు వ్యాపారాల నిమిత్తం పట్టణాలకు చేరడంతో వారితో పాటే సందడి వలస వచ్చింది. భీమవరం, ఏలూరు, కొవ్వూరు, తణుకు, తాడేపల్లిగూడెం, నరసాపురం, పాలకొల్లు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం పట్టణాల్లో గురువారం సాయంత్రం అడుగుతీసి ఆడుగేయలేని పరిస్థితి.. ఎందుకంటే భక్తజనం పూజా సామగ్రి రోడ్డెక్కారు.. దీంతో పట్టణ ప్రధాన వీధులన్నీ ఇలా కిటకిటలాడాయి. భీమవరం, ఏలూరు, కొవ్వూరులోని ఈ చిత్రాలే అందుకు నిదర్శనం..

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term investment credit lending in agriculture, contributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్పారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్పరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్పరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్పోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

వంట గ్యాస్‌పై సబ్సిడీ కొనసాగించాలి : మారుమూడి థామస్

చింతలపూడి : కేంద్రం ప్రభుత్వం వంట గ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలని గురువారం ఓ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మారుమూడి థామస్ పేర్కొన్నారు. మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాన్ని ప్రభుత్వం మోపిందన్నారు. వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసి ప్రతీనెల ధర పెంచాలనే ఆలోచన దుర్మార్గమైందన్నారు. ఇప్పటికే పెరిగిన రైల్వే చార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, జీఎస్టీ భారం ప్రజలు ఎదుర్కొంటుంటే తాజాగా గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసి నెలకు రూ. 4 చొప్పున ధరలు పెంచడం సరికాదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న కేంద్రప్రభుత్వం పేదలకు ఇచ్చే నిత్యావసరమైన గ్యాస్ సబ్సిడీ ఎత్తివేయడం అన్యాయమన్నారు.

గురుబోధ



విద్యార్థులకు చదువు పట్ల ప్రేరణ కల్పించాలి

ఏవీఎస్‌ఎన్ భాస్కర్‌కుమార్
ఉపాధ్యాయుడు, తూర్పు యడవల్లి

"విద్యార్థులకు చదువు పట్ల ప్రేరణ కల్పించి, విద్యార్జన వైపు నడిపించడమే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలి. విద్యార్థులు సమాజంలో ఏ విధంగా మెసులుకోవాలి. ఏవిధంగా వినయ విధేయతలతో సాటివారితో కలిసి ఉండాలి అనే విషయాలపై ఉపాధ్యాయులు తెలియజేయాలి. ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు గురువు బాధ్యతగా విద్య అందించాలి. విద్యార్థికి గురువు ప్రథమపాత్రుడు కావాలి. అప్పుడే సమాజాభివృద్ధి సాధ్యపడుతుంది."

● కామవరపుకోట

బస్సులు నడపండి..

- రాష్ట్ర సరిహద్దు.. చింతలపూడి మండల విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
- సీతానగరంలో విద్యార్థుల ఆందోళన
- శ్రద్ధ చూపని ఆర్టీసీ అధికారులు



సీతానగరంలో బస్సును నిలిపి ఆందోళన చేస్తున్న విద్యార్థులు

చింతలపూడి : రాష్ట్రవిభజన జరిగిన మూడేళ్లు గడిచినప్పటికీ విద్యార్థులకు ఇక్కట్లు తొలగడం లేదు. సరిహద్దు గ్రామాల్లోని విద్యార్థుల సమస్యలను ఆర్టీసీ జిల్లా అధికారులు పరిష్కరించలేకపోయారు. చింతలపూడి మండలం తెలంగాణా రాష్ట్ర సరిహద్దులో ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు సరిహద్దు గ్రామంలోని విద్యార్థులు సత్తుపల్లిలోని పలు కళాశాలలకు వెళ్లి చదువుకునే వారు. ప్రధానంగా రాఘవాపురం, సత్తుపల్లి, సీతానగరం, సత్తుపల్లి మార్గాల్లో పలు గ్రామాల నుంచి నిత్యం వెళ్లేవారు. రాష్ట్ర విభజనతో సత్తుపల్లికి వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. వీరంతా చింతలపూడి కళాశాలలో చేరి చదువుతున్నారు. విద్యార్థుల బస్ బపాస్‌లను తెలంగాణ ఆర్టీసీ అనుమతించడం లేదు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు కళాశాలకు హాజరుకావాల్సి ఉంది. ఏలూరు డిపోకు చెందిన బస్సు చింతలపూడి వచ్చేసరికి ఉదయం 11 గంటల సమయం అవుతోంది. దీంతో రెండు గంటలపాటు తరగతులు పోతున్నాయి. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఒక్కొక్కసారి అనుమతించడం లేదు.

రెండేళ్లుగా ఆందోళనలు...

రెండేళ్లుగా రాఘవాపురం మార్గంలో విద్యార్థులు, ధర్నాలు, ఆందోళనలు జరపగా ఆ మార్గంలో బస్సులను పునరుద్ధరించారు. సీతానగరం, సత్తుపల్లి మార్గంలో విద్యార్థులు ఆందోళన చేయగా, గంగవరం నుంచి చింతలపూడివైపునకు బస్సు ఏర్పాటు చేసి రెండునెలలపాటు నిర్వహించారు. ఆ తర్వాత దానిని రద్దు చేశారు. ఈనేపథ్యంలో గురువారం సీతానగరంలో విద్యార్థులు బస్సులు నిలిపివేసి ఆందోళన జరిపారు. విద్యార్థులు మాట్లాడుతూ తాము ఏలూరులోని ఆర్టీసీ అధికారులకు నాలుగైదుసార్లు ఫిర్యాదులు చేశామని, ఉదయం వేళ కాలేజీలకు వచ్చే విధంగా బస్సు సర్వీసు నడపాలని మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గంలో సుమారు 150 మంది విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక ఈ మార్గంలో ఎప్పటికీ ఇంతేనా అని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

చదువుకంటే జర్నీ భారంగా ఉంది..



ఆంధ్రప్రాంతం సరిహద్దు విద్యార్థులకు చదువుకంటే జర్నీ భారంగా మారింది. ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చింతలపూడికి బస్సులు ఉదయం వేళ నడపడం లేదు.

కిరణ్, విద్యార్థి, సీతానగరం

అధికారులకు చాలాసార్లు చెప్పాం



మండల సరిహద్దులోని సీతానగరం, చింతంపల్లికి చెందిన విద్యార్థులు కళాశాల యాజమాన్యాలతో వెళ్లి ఆర్టీసీ అధికారులకు పలుమార్లు బస్సు నడపాలని విజ్ఞప్తి చేశాం. ఫలితం లేదు.

దీపక్, విద్యార్థి, సీతానగరం

ఆందోళన చేస్తూనే ఉంటాం..



గతంలో సత్తుపల్లి వెళ్లి చదువుకునే వాళ్లం. విభజన అనంతరం ఆర్టీ సర్వీసులు నడపక ఇబ్బందులు ఎదురయ్యాయి. మూడేళ్లుగా అధికారులు పట్టించుకోవడం లేదు. పరిష్కారం చూపే వరకు ఆందోళనలు చేస్తాం.

అనిల్‌కుమార్, విద్యార్థి, సీతానగరం



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ శుక్రవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

మఠంగూడెం, ధర్మాజీగూడెం, అయ్యప్ప రాజుగూడెం, కలరాయినగూడెం, బాపిరాజుగూడెం, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

‘శ్రావణ’ సందడి

ఆకాశాన్నంటిన పువ్వులు, పండ్ల ధరలు
అమ్మవార్ల ఆలయాలు ముస్తాబు

చింతలపూడి : వరలక్ష్మి వ్రతం పురస్కరించుకుని గురువారం మార్కెట్లో సందడి ప్రారంభమైంది. పువ్వులు, పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. శ్రావణమాసంలో వచ్చే తొలి పండుగ వరలక్ష్మి వ్రతం కావడంతో మహిళలు ఈ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. ఇదే అదునుగా వ్యాపారులు ధరలను పెంచారు. ప్పువ్వులు, పండ్ల దుకాణాల వద్ద అధికసంఖ్యలో మహిళలు కనిపించారు. పూల ధరలు మరింత ప్రియమయ్యాయి. చామంతిపువ్వు ఒక్కొక్కటి రూ. 2 నుంచి రూ. 5 వరకు, చిన్న సైజు అరటి పండ్లు డజను రూ. 40 వరకు విక్రయిస్తున్నారు. సాధారణంగా శ్రావణమాసంలో వరలక్ష్మి తల్లికి చామంతి పువ్వులతో పూజ చేయాలని పురోహితులు చెబుతుంటారు. ఇదే అదునుగా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పూజే ప్రధానమని హెచ్చు ధరలకు కొనుగోలు చేస్తున్నామని కొందరు మహిళలు తెలిపారు.



చింతలపూడిలో పూలు అమ్ముతున్న వ్యాపారి

రహదారి బురదమయం

గొల్లగూడెం గ్రామస్థులకు తప్పని ఇబ్బందులు

లింగపాలెం : యడవల్లి గ్రామం నుంచి గొల్లగూడెం వెళ్లే రహదారి బురదమయంగా తయారయింది. ఈ రహదారి మట్టిరోడ్డు అయినప్పటికీ కొద్దిరోజుల నుంచి కురుస్తున్న వర్షానికి అధ్వానంగా తయారై నడిచేందుకు వీలులేకుండా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రోడ్లు బురదమయం కావడంతో పాటు మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి పరిస్థితిపై పలుమార్లు పంచాయతీ అధికారులకు, ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్లను సీసీ రహదారులుగా నిర్మించాలని గొల్లగూడెం గ్రామస్థులు కోరుతున్నారు.



బురదమయంగా ఉన్న గొల్లగూడెం రహదారి

సంక్షిప్త సమాచారం..

డీఏ ప్రకటన పట్ల హర్షం

చింతలపూడి : ఉద్యోగులకు 2016 నుంచి డీఏ 3.668 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించడంపై తాలూకా ఎన్‌జీవో అధ్యక్షుడు ఎస్‌కే అబ్రార్‌హుస్సేన్ హర్షం ప్రకటించారు. పెరిగిన డీఏతో 22 శాతం అమలులోకి వస్తుందని, మిగిలిన బకాయిలు కూడా ప్రభుత్వం విడుదల చేయాలని ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

4,600 మందికి ఎంఆర్ టీకాలు వేశాం

వైద్యాధికారిణి హర్ష్యాఫిర్దోష్

చింతలపూడి : రాఘవాపురం, యండపల్లి, మల్లేశ్వరం గ్రామాల్లో గురువారం 4 వేల 600 మందికి ఎంఆర్ టీకాలు వేశామని రాఘవాపురం వైద్యాధికారిణి హర్ష్యాఫిర్దోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తట్టు, రెబెల్లా వ్యాధులను నివారించేందుకు ఈ టీకా ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. తల్లిదండ్రులు తమ 15 ఏళ్ల లోపు వయసు కలిగిన పిల్లలందిరికీ టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో స్కూళ్ల విద్యార్థులకు టీకాలు నూరు శతం లక్ష్యాన్ని పూర్తి చేస్తామని చెప్పారు.

కరెంట్ కోతలు లేవు

విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు

లింగపాలెం : మండలంలో కరెంట్ కోతలు లేవని ఏలూరు విద్యుత్‌శాఖ డీఈ కె.నాగేశ్వరరావు అన్నారు. గురువారం రంగాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎటువంటి అప్రటికత విద్యుత్ కోతలు లేవని, వర్షాభావ పరిస్థితుల కారణంగా గాని, మరమ్మతుల వల్ల మాత్రమే విద్యుత్‌ని నిలిపివేస్తామన్నారు. సమావేశంలో పెదవేగి ఏడీఈ సుబ్బారావు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి : 98856 65001
కామవరపుకోట : 98662 37516
లింగపాలెం : 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఏజెంట్ భైరవ
శ్రీరత్న	గౌతమ్‌నంద
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	నక్షత్రం

కలపర్రు వద్ద వాహన తనిఖీలు

కలపర్రు (పెదపాడు) : పెదపాడు మండలం కలపర్రు వద్ద జాతీయరహదారిపై పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ముద్రగడ్డ పాదయాత్ర నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు. టోల్‌గేట్ వద్ద వాహనాలను నిలుపుదల చేసి ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పెదపాడు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురు బోధ



క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉన్నతి సాధ్యం

మల్లిపూడి రత్నరాజు,
ఉపాధ్యాయుడు, చల్లచింతలపూడి

‘ ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలి. అర్థంకాకపోతే ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకోవాలి. ప్రతీ రోజూ తప్పనిసరిగా పాఠశాలలో ఇంటికి ఇచ్చిన హోంవర్కును పూర్తి చేసుకోవాలి. చదువుతోపాటు దస్తూరి అందంగా ఉండేలా అలవాటు చేసుకోవాలి. బట్టీపద్ధతినే కాకుండా జనరల్ నాలెడ్జ్ పెంచుకునేందుకు కృషి చేయాలి. ప్రతీ విషయంపై అవగాహన కలిగి ఉండాలి. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాని కోసం నిరంతర సాధన చేస్తూ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటించాలి. ’

● దెందులూరు

ప్రమాదం అంచున ప్రయాణం

● పట్టించుకోని అధికార గణం

పెదపాడు : వాహన సామర్థ్యం కంటే అధికంగా సామాన్లు, మనుషులను చేరవేస్తున్న వాహనాలను తనిఖీ చేసి నిరంతరం జరిమానాలు విధిస్తున్నా వాహనదారులు నిర్లక్ష్యం వీడటంలేదు. ఇవేమీ పట్టనట్లుగా అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో పరిమితికి మించి మనుషులను ఎక్కించుకుంటూ వాహనదారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతున్నారు. పెదపాడు గ్రామం మీదుగా నిత్యం కొల్లేరు పరిసర ప్రాంతాల చేపల చెరువుల వద్దకు పట్టుబడికి నిత్యం కూలీలు వెళుతుంటారు. అయితే వీరిని బొలెరో, ఐషర్ వంటి వాహనాల్లో వాహన సామర్థ్యం కంటే రెండు మూడు రెట్లు అధిక సంఖ్యలో కూలీలను తీసుకెళుతున్నారు. వీరంతా వాహనం నడుస్తున్న సమయంలో కూడా నిల్చునే ప్రయాణిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే జరిగే ప్రయాణికులకు తీవ్ర ముప్పు తప్పదు. ఇలాంటి వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను పలువురు కోరుతున్నారు.



వాహన సామర్థ్యానికి మించి కూలీలను తీసుకెళుతున్న వాహనం

ఐవోటీపై విద్యార్థులకు శిక్షణ

వట్లూరు (పెదపాడు) : పెదపాడు మండలం వట్లూరులోని సర్ సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ మరియు ఐటీ విభాగాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సహకారంతో ఇంటర్నెట్ ఆఫ్ థింక్స్ (ఐవోటీ) పై మూడు రోజుల శిక్షణ గురువారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్‌సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెం దిన విద్యార్థులతో పాటుగా పరిసర ప్రాంత ఇంజనీరింగ్ కళా శాలల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జి.సాంబశివరావు మాట్లాడుతూ ఐవోటీ రాబోయే కాలంలో ప్రతి వ్యక్తి జీవితంలో ఒక భాగంగా మారుతుందన్నారు. సీఆర్ఆర్ విద్యాసంస్థల అధ్యక్షుడు కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంతటి గొప్ప అవకాశాన్ని ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపి, ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టరు ఎ.ఏసుబాబు మాట్లాడుతూ భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో ఉద్యోగాల స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోతాయన్నారు. రాబోయే కాలంలో చాలావరకు వస్తువులు గృహోపకరణాలు అంతర్జాలం ద్వారా అనుసంధానం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేషన్ విశాఖపట్నం రీజియన్ మేనేజర్ సూర్యనారాయణ, డాక్టరు కృష్ణారావు, ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం వద్దంటూ ఆందోళన

పెదవేగి : పెదవేగి మండలం కూచింపూడిలో బ్రాందీ షాపు ఏర్పాటుపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి దుకాణదారులు వచ్చారు. కూచింపూడిలో రామశింగవరం వెళ్ళే రహదారి పక్కన దుకాణం ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు. దీంతో గ్రామస్థులు భారీసంఖ్యలో అక్కడకు చేరుకుని, దుకాణం ఏర్పాటు చేయడానికి వీల్లేదని భీష్మించారు. ఈ సమయంలో దుకాణదారులకు, గ్రామస్థులకు మధ్య పరిస్థితి ఉద్రిక్తతకు దారితీయడంతో సమాచారం అందుకున్న పెదవేగి ఎస్సై వి.రామకోటేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని, ఇరువర్గాలతో చర్చించారు. ఆందోళనకారులకు నచ్చజెప్పి, మద్యం దుకాణం అనేద అబ్కారీశాఖ పరిధిలోనిదని, ఏమైనా సమస్య ఉంటే ఆ శాఖాధికారులకు చెప్పి, పరిష్కారం చూసుకోవాలని సూచించారు. అయితే అప్పటివరకు దుకాణాన్ని ఏర్పాటు చేయడానికి వీల్లేదని గ్రామస్థులు పేర్కొనడంతో ఎస్సై దుకాణదారులతో మాట్లాడి, అందుకు ఒప్పించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

తల్లిపాలు బిడ్డకు అమృతతుల్యం

ఏపూరు (పెదపాడు) : అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరమని, తల్లిపాలు బిడ్డకు అమృత తుల్యమని పెదపాడు మండలం ఏపూరు గ్రామ సర్పంచ్ దుడ్డు నాగేశ్వరరావు అన్నారు. ఏపూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం కోడ్ నెంబరు 55లో ప్రపంచ తల్లిపాల వారోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ నాగేశ్వరరావు తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి బిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను వివరించారు. సెక్టారు సూపర్‌వైజర్ కె.ధనలక్ష్మి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో పాటుగా ఆరునెలల వరకు తప్పకుండా తల్లిపాలు తప్ప కుండా ఇవ్వాలన్నారు. ఈ సమయంలో ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వవలసిన అవసరం లేదని చెప్పారు. తల్లిపాలు తాగిన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి మెరుగవుతుందని, బిడ్డకు తల్లిపాలు ఇచ్చిన మహిళకు రొమ్ము క్యాన్సర్ ముప్పు నుంచి బయటపడతారని చెప్పారు. తల్లిపాలు ప్రాముఖ్యతపై తల్లులకు వివరించారు. ఈనెల 7 వరకు తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు సూపర్‌వైజర్ ధనలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, వార్డు మెంబరు నాగరత్నం, స్కూల్ టీచరు రమాదేవి పాల్గొన్నారు.

గ్రామాలకు నిరంతర విద్యుత్

● ట్రాన్స్‌కో డీఈ నాగేశ్వరరావు

పెదవేగి : గ్రామాల్లో 24గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని ట్రాన్స్‌కో డీఈ కె.నాగేశ్వరరావు తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే 1912 నంబరులో సంప్రదిస్తే తక్షణం పరిష్కారం లభిస్తుందని ఆయన చెప్పారు. పెదవేగి విద్యుత్ ఉపకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో 24గంటల విద్యుత్ సౌకర్యాన్ని కల్పించామన్నారు. అయితే ప్రకృతి వైపరీత్యాలు, మరమ్మతులు, ఏదైనా ఇతర ప్రధాన అవరోధాలు వంటివి తలెత్తితే తప్ప విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందిస్తామని ఆయన చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యంగా ట్రాన్స్‌కో చర్యలు చేపట్టిందని, దీనికి ప్రజలు సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా వర్షాకాలంలో తోటల్లో కొబ్బరి మట్టలు రాలడం, చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ లైన్‌పై పడడం వంటి కారణాలతో విద్యుత్ తీగలు తెగుతుంటాయని, రైతులే అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగిస్తే మంచిదని, దీంతో ఎలాంటి అవరోధాలు లేకుండా విద్యుత్‌ను నిరంతరాయంగా అందించే వీలుంటుందని డీఈ వివరించారు.

వాహన దొంగ అరెస్టు

పెదవేగి : పెదవేగి మండలం ముండూరులో అపహరణకు గురైన ద్విచక్రవాహనాన్ని చోరీచేసిన దొంగను పెదవేగి పోలీసులు అరెస్టుచేసి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముండూరుకు చెందిన లక్ష్మణరావుకు చెందిన ద్విచక్రవాహనం గత జూన్‌నెల 25వ తేదీన చోరీకి గురైంది. తూర్పుగోదావరి జిల్లా మల్కీపురం మండలం గుడిమెలంక గ్రామానికి చెందిన సురేష్ అనేవ్యక్తి ద్విచక్రవాహనాన్ని అపహరించినట్లు గుర్తించి, అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతనివద్దనుంచి ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసునమోదు చేశారు.



విజయరాయిలో రోడ్డుపై నిలిచిన వాననీరు

వర్షాలకు గ్రామాల్లో రహదారులు ఛిద్రం

పెదవేగి : చెదురు, మదురు వర్షాలు రహదారులను ఛిద్రం చేస్తున్నాయి. రోడ్లు గోతులమయంగా మారి, వర్షపునీటితో నిండి, మరింత ప్రమాదకరంగా తయారవుతున్నాయి. పెదవేగిలో బుధవారం 12.8 మిల్లీ మీటర్ల వర్షపాతం పడింది. దీంతో గ్రామాల్లో రహదారుల గోతుల్లో వర్షపునీరు చేరింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా పాదచారులు వెళ్ళడానికి మరింత కష్టతరమవుతోంది. పాదచారులు నడిచి వెళ్తున్న సమయంలో వాహనాలు వస్తే ఇక దుస్తులన్నీ బురదనీటితో నిండాల్సిందే..! భారీ వాహ నాలు ఎలాగోలా వెళ్తుండగా, ద్విచక్రవాహనదారులు మాత్రం నీటితో నిండిన గోతులను దాటడమంటే పద్మవ్యూహంనుంచి బయటపడ్డట్లే అవుతోందని చెప్తున్నారు. రహదారులకు మరమ్మతులు చేయించి ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నారులకు వ్యాక్సిన్లు వేయించడంలో నిర్లక్ష్యం వద్దు

దెందులూరు : వ్యాధులు వచ్చాక స్పందించేకన్నా చిన్నారులకు వ్యాధులు దరిచేరకుండా ప్రభుత్వం అందించే అన్ని రకాల ఉచిత వ్యాక్సిన్లను వేయించాలని దెందులూరు ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ ముమ్మిడి సక్కుకుమారి అన్నారు. గురువారం మండలంలోని దెందులూరు, సీతంపేట పంచాయతీ పరిధిలో 9నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారి పిల్లలకు తట్టు, పొంగు రాకుండా రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. దెందులూరులో మండల విద్యాశాఖాధికారి సింహాద్రి సత్యనారాయణ, పోతునూరులో డాక్టర్ల బృందం వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ మండలం మొత్తం మీద 11,220 మంది చిన్నారులు లక్ష్యమని, పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆసుపత్రులలో వ్యాక్సిన్ వేస్తూ లక్ష్యాన్ని పూర్తి చేస్తున్నామన్నారు.

టీకాలతో ప్రాణాంతక వ్యాధులనుంచి రక్షణ

పెదవేగి : మీజిల్స్, రుబెల్లా(ఎంఆర్) టీకాలను వేయించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అశ్రద్ధ చేయొద్దని పెదవేగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.మనోజ్‌కుమార్ తెలిపారు. ఎంఆర్ టీకాల కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలంలో పలు గ్రామాల పాఠశాలల్లోని విద్యార్థులకు వైద్యసిబ్బంది ఎంఆర్ టీకాలను వేశారు. పెదవేగి మండలం భోగాపురంలోని విజ్ఞాన్ స్కూల్‌లో మొత్తం 1,450మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ మీజిల్స్ (తట్టు), రుబెల్లా అనేవి ప్రాణాంతక వ్యాధులన్నారు. ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని. లేదంటే ప్రాణాలను హరిస్తాయన్నారు. చిన్నారుల బంగారు బాల్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎంఆర్ టీకాలను అందుబాటులోకి తెచ్చిందని, ప్రతి తల్లీ, తండ్రీ తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని, ఎంఆర్ టీకాలను వేయించాలని డాక్టర్ మనోజ్‌కుమార్ సూచించారు. గతంఓ ఎలాంటి టీకా వేసినా ఇప్పుడు ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని, చిన్నారులను వ్యాధులబారినుంచి రక్షించాలని ఆయన సూచించారు.



పెదవేగి విజ్ఞాన్ స్కూల్లో ఎంఆర్ టీకా వేస్తున్న సిబ్బంది



తిరుమలడైరీ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రైవేటు డైరీ కార్మికుల ధర్నా

దెందులూరు : కార్మిక చట్టం ప్రకారం కార్మికులతో చర్చలు జరిపిన తర్వాతే కార్మికులకు ఇచ్చిన ఇంక్రిమెంట్‌ను అందించాలని కార్మికశాఖ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజా రామ్మోహన్‌రావు అన్నారు. గురువారం దెందులూరు మండలం శింగవరంలోని తిరుమలడైరీ ఫ్యాక్టరీలో కార్మికులు, యాజమాన్యాలతో ఆయన చర్చలు జరిపారు. కార్మికుల అభిప్రాయాలు తీసుకోకుండానే అతితక్కువ ఇంక్రిమెంట్లు వేయడం న్యాయం కాదని డైరీ యాజమాన్యాన్ని వారు ప్రశ్నించారు. తిరుమలడైరీ మేనేజర్లు మాట్లాడుతూ బుధవారం తిరుమల డైరీ రీజనల్ మేనేజర్ వస్తారని, కార్మికుల కు ఇబ్బంది కలగకుండా ఇంక్రిమెంట్లు పెంచే విషయంలో యూనియన్ నాయకులతో చర్చిస్తామని తెలియజేయడంతో కార్మికులు మంగళవారం నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో శింగవరం తిరుమలడైరీ గౌరవాధ్యక్షుడు లింగరాజు, సంఘం అధ్యక్షుడు మన్నే సురేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌కుమార్, లింగా శ్రీను, కందుల రాధాకృష్ణ ఉన్నారు.


హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు :	9912392539
పెదపాడు :	9491555163
పెదవేగి :	9440614633

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.





శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

పోలవరం.. శరవేగం

(మొదటి పేజీ తరువాయి)

మూడేళ్ళల్లోనే ఇంత చిత్రంగా మారిపోయిందా. మనం చూసిన కొండలేవి, గుట్టలేవి. వీటి స్థానంలో ఇప్పుడిప్పుడే పైకి లెగుస్తున్న స్పిల్‌వే. కాస్తంత పైకి కనిపిస్తున్న కాపర్ డ్యాం. ఇంకోవైపు చకచకా సాగుతున్న క్రస్ట్ రేడియల్ గేట్ల తయారీ. వందలాది వాహనాలు యుద్ధాన్ని తలపించేలా ఉరుకులు, పరుగులు. దీనికి ఆరు రెట్ల సంఖ్యలో మానవ యంత్రాలు. ఇలా ఒకటేమిటి.. చెప్పుకుంటూ పోతే రోజులు సరిపోవు. ఒక్క రోజైనా అక్కడకు వెళ్లి చూస్తేనే ఎవరికైనా ఇట్టే అర్ధమవుతుంది. అది పోలవరం ప్రాజెక్టు అని. పోలవరం పనులు శరవేగంగా దూసుకుపోతున్నాయి. పట్టరానంతగా చకచకా సాగుతున్నాయి. చూసేవారి కళ్ళకు చూడముచ్చటగా పనులు ఒక దశకు చేరువగా ఉన్నాయి. సోమవారంను పోలవరంగా మార్చి సంకల్పబలంతో, కార్యదీక్షతో పనులు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓపికకు తగ్గట్టుగా పనులు వర్షాకాలంలోనూ కొనసాగుతున్నాయి. ఒకవైపు పట్టిసీమ నుంచి గోదావరి జలాలు కృష్ణవైపు పరుగులు పెడుతూనే ఉన్నాయి. ఇంకోవైపు ఇదే వేగంతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ స్థలిలో అనుకున్న లక్ష్యానికి చేరుకునేందుకు ఏది ఏమైనా తమ హయాంలోనే ప్రాజెక్టు పూర్తి చేయాలన్న తపనతో ఇంజనీర్లు, పెద్ద ప్రాజెక్టులో పనిచేస్తున్నాం, ఖాళీ ఉండకుండా అన్నింటిని కొలిక్కి తెస్తున్నామనే ధీమాతో కనిపించే వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి పనిలో నిమగ్నమైన కార్మికుల కృషి దీనిలో దాగి ఉంది. 2018 నాటికి గ్రావిటీ ద్వారా గోదావరి జలాలను పోలవరం ప్రాజెక్టు ద్వారా మళ్ళించి తీరుతామని ఒకేఒక్క శపథంతో రాష్ట్ర ప్రభుత్వం పనుల విషయంలో ఎక్కడా వెనుకబడకుండా అంతో ఇంతో రోజువారి పురోగతిని సాధిస్తూనే ఉంది. ఇప్పటిదాకా ఉన్న అంచనా వ్యయం రెట్టింపు అవుతున్నా, దానికి లోబడే నిర్మాణవ్యయం పెరుగుతున్నా, ఆర్థిక ఇబ్బందులు వెన్నాడుతున్నా.. వీటి ప్రభావం ఏదీ పోలవరం ప్రాజెక్టుపై పొడచూపలేదు.

భూసేకరణ పూర్తి : ఒకవైపు నిర్మాణ పనులు ఇలా కొనసాగుతుండగానే మరోవైపు జిల్లా యంత్రాంగం భూసేకరణలో రికార్డు సృష్టించింది. ప్రాజెక్టు పరిధిలో పశ్చిమ గోదావరి జిల్లా వైపు సేకరించాల్సిన ప్రక్రియను 40 వేల ఎకరాలకులోబడి పూర్తి చేసింది. భూసేకరణలో ఇది ఆల్ టైం రికార్డుగా చెబుతున్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 17 వేల ఎకరాలను ఇట్టే సేకరించడం, వివాదాలు లేకుండా పరిష్కరించడం, ఆఖరుకి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడంలో శరవేగంగా ముందుకు సాగడం అనూహ్య పరిణామంగా వర్ణిస్తున్నారు. ఇప్పటికే తూర్పుగోదావరి జిల్లా వైపు భూసేకరణకు దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే అక్కడ అనేక వివాదాలు తలెత్తుతున్నాయి. కాని ఈ జిల్లా పరిధిలోని ఆదివాసి ప్రాంతాల్లో అక్కడి వారికి నచ్చేలా, మెచ్చేలా పరిహారం వారి బ్యాంకు ఖాతాల్లో చేర్చే వరకు అధికారులే బాధ్యత వహించి మరీ పని పూర్తిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ విషయంలో తన సంతృప్తిని ప్రకటించింది.

అబ్బురపడిన విపక్ష నేతలు : ప్రాజెక్టు పనులు చకచకా సాగుతున్న వైనాన్ని కళ్ళారా చూసేందుకు ఇప్పటికే ఆరు జిల్లాలకు చెందిన రైతులు పోలవరం ప్రాజెక్టు స్థలికి వచ్చి వెళ్ళారు. ఇప్పుడు వరుసగా వివిధ రాజకీయపక్షాల నేతలు పోలవరం బాట పట్టారు. ఒక్క గురువారం నాడే సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, లోక్ సత్తా అధిపతి జయప్రకాష్ నారాయణ పోలవరం ప్రాజెక్టును పరిశీలించి నిర్మాణాలు శరవేగంతో సాగుతున్న తీరును ప్రశంసించారు. 'పోలవరం ప్రాజెక్టు పనులు చాలా బాగా జరుగుతున్నాయి. చూస్తుంటేనే అర్ధమవుతోంది. ఇది బహుళార్ధక ప్రాజెక్టు. జాతీయ ప్రాజెక్టు. తెలుగు రాష్ట్రాలకు అత్యున్నతంగా ఉండే ప్రాజెక్టు' అంటూ నారాయణ ప్రాజెక్టు నిర్మాణ పనితీరును చూసి మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. జయప్రకాష్ నారాయణ సైతం ఈ ప్రాజెక్టు విషయంలో ఎలాంటి అపోహలు ఎవరికీ ఉండాల్సిన అవసరంలేదని వ్యాఖ్యలు చేశారు. ఇప్పటిదాకా పోలవరం ప్రాజెక్టుపై ప్రధాన పక్షం నుంచి వస్తున్న ఎదురుదాడికి విరుగుడిగా మిగతా పక్షాల నేతలు ప్రశంసలు కురిపించడం సహజంగానే రాష్ట్ర ప్రభుత్వం ధైర్యాన్ని మరింతగా కీర్తించినట్లైంది.

పొగాకు రైతు ఆగ్రహం..!

● సకాలంలో బేళ్ళు తేలేదని వేలం కేంద్రం వద్ద కొనుగోళ్లు నిలుపుదల

● మరుసటి రోజు అమ్మకాలు జరపాలన్న అధికారులు



జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం వద్ద అమ్మకాలు వాయిదా పడడంతో వర్షాలకు తడవకుండా బేళ్లను కప్పిన రైతులు

జంగారెడ్డిగూడెం : పొగాకు వేలం ప్రక్రియ విధానంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకును అమ్మేందుకు దూర ప్రాంతాల నుంచి వేలం కేంద్రానికి వ్యయప్రయాసలు పడి బేళ్ళను తీసుకువచ్చిన రైతులకు మొండి చెయ్యి చూపించారు. సకాలంలో బేళ్ళను కేంద్రంలోకి తీసుకురాలేదని అక్కడ అధికారులు బేళ్ళను బహిష్కరించి లోనికి అనుమతించలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రం-2లో గురువారం పి.అంకంపాలెం, చల్లావారిగూడెం క్లస్టర్ రైతులు సుమారు వెయ్యి బేళ్లను అమ్మకానికి తీసుకుచ్చారు. అయితే ఉదయం 9 గంటలకు వీటిలో 200బేళ్లను వేలం కేంద్రంలోకి తీసుకువెళ్ళి కాటా వేయించారు. మరికొన్ని బేళ్ల ట్రాక్టర్‌లపైనే ఉన్నాయి. అయితే ట్రాక్టర్‌లపై బేళ్ళను దించకుండా ఎందుకు ఉన్నారంటూ సంబంధిత వేలం అధికారి కేంద్రంలోకి రాకుండా షెట్టర్ వేసి కాటాలను నిలిపేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సూపరింటెండెంట్‌తో మాట్లాడి చర్చించి ఆయన కక్ష సాధింపు చర్యలా మొండికేసి చివరకు రేపు అమ్ముకోండని చెప్పడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో చేసిది ఏమీలేక మిగిలిని బేళ్ళతో రైతులు మరుసటి రోజు వరకు అక్కడే వేచి ఉండాల్సి వచ్చింది. దీంతో పాటు బేళ్లను చూసుకునేందుకు ప్రత్యేకంగా ఒకరిద్దరు అక్కడే ఉండాల్సిన పరిస్థితి. అయితే ఎంతో వ్యవప్రయాసలు పడి రైతులు బేళ్ళను తీసుకువస్తే చిన్నపాటి సమస్యతో ఇంత ఇబ్బందులు గురి చేయడమేమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా చాలాసార్లు 9గంటలు దాటిన తరువాత చాలా మంది రైతులు బేళ్లను దింపేవారని అయితే కేవలం ఈ క్లస్టర్ రైతులు వచ్చినప్పుడు మాత్రమే అధికారుల తీరు మారుతుందని ఆరోపిస్తున్నారు. ఇక చేసేది ఏమీ లేక అక్కడే రైతులు పడిగాపులు పడుతూ వర్షాలకు తడవకుండా బేళ్ళను కాపాడు పనిలో పడ్డారు. దీనిపై సంబంధిత వేలం అధికారి వివరణ కోరగా వేలం కేంద్రం వద్దకు ట్రాక్టర్‌లపై బేళ్ళను తీసుకువచ్చి వాటిని దించకుండా కాటా వేయకుండా ఉండడం వల్ల వేలం ప్రక్రియలో ఆలస్యమవుతుంది... ఇదే విషయాన్ని రైతులకు చాలాసార్లు చెప్పినా మార్పు రాలేదు. ఒక పద్ధతిని అలవాటు చేసేందుకే ఇలా మరుసటి రోజు వేలానికి తీసుకురావాలని చెప్పామన్నారు.

పునర్ వైభవం సంతరించుకునేనా..?

నిరుపయోగంగా సరిపల్లె వేదపాఠశాల

నేటి నుంచి యథావిధిగా 97వ వేద పరీక్షలు

దేశ నలుమూలల నుంచి వేద విద్యార్థులు రాక



నిరుపయోగంగా ఉన్న వేదపాఠశాల

సరిపల్లె (గణపవరం) : వేదమంత్రాల ఘోషతో, యజ్ఞ యాగాదులతో, గో పూజలతో, నిత్యాన్నదానంతో, భగవన్నామ సంకీర్తనలతో పునీతమైన ప్రదేశం అది. ఆ ప్రదేశంలో అడుగు పెడితే మనస్సు భక్తి పారవశ్యంతో పరవశించిపోతుంది. వేద శాస్త్రాలు ఔపోసన పట్టిన ఘనాపాఠీల రాకతో నిత్యం కళకళలాడిన ప్రదేశం ఇది. అయితే ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం ఇది మూతపడిన వేద పాఠశాల. ఎంతో మందిని ప్రావీణ్యులుగా తీర్చిదిద్దిన ఘనత గణపవరం మండలం సరిపల్లె వేదపాఠశాలది. అయితే ఒకప్పుడు వైభవంగా విరాజిల్లుతూ ఉండేది. 1921లో వేదపాఠశాలను విశాఖ సమీపంలోని యలమంచిలి గ్రామానికి చెందిన ఈమని వెంకటేశ్వర్లు నిర్మించారు. సరిపల్లె గ్రామానికి చెందిన క్రొవ్విడి వంశస్థుల సహకారంతో 14 ఎకరాలను సేకరించి ఈ వేద పాఠశాలను నిర్మించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వేద విద్యార్థులు వచ్చేవారు. వేదం, తర్కం నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసేవారు. అప్పటి వేదపాఠశాల విద్యార్థులు తిరుమల తిరుపతి, అన్నవరం, కాళహస్తి, శ్రీశైలం తదితర ఆలయాల్లో ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్నారు. అటువంటి పాఠశాల మూతపడడంతో 1986 మార్చి 15న అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పునర్నిర్మించిన వేదపాఠశాలను, టీటీడీ కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. అయితే ఈ వేద పాఠశాలకు నాటి నుంచి నేటి వరకు వేదపండితులను నియమించకపోవడంతో నిరూపయోగంగా ఉంది. ఇంత ఘనచరిత్ర కలిగిన వేదపాఠశాలను టీటీడీ పట్టించుకోకపోవడంతో వేద పాఠశాల నిరుపయోగంగా ఉంది.

నేడు 97వ వేదపరిషత్ సభ

గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 97వ వేద పరిషత్ మహాసభలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సరిపల్లెలోని టీటీడీ కల్యాణ మంటపంలో వైభవంగా జరుగుతాయని కన్వీనర్ పేరం సత్యమూర్తి తెలిపారు. అయితే వేదపాఠశాల మూతపడినా సంప్రదాయం ప్రకారం దేశ నలుమూలల నుంచి వేద విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 4న సామ వేదం, 5న రుగ్వేదం, యజుర్వేదం, 6న కృష్ణయ్యు యజుర్వేదం పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభల్లో సర్టిఫికెట్లు, నగదును కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

వెయ్.. ముక్కెయ్..!

(మొదటి పేజీ తరువాయి)

వరకు ఎంతో హాయిగా, ప్రశాంతంగా ఎదుటి వారితో పోటీ లేకుండా తమ దృష్టి అంతా ఏకాగ్రతతో చేతిలో ఉన్న పేక ముక్కలపైనే పెడుతుంటారు. ఈ ఆటనే ఎక్కువ శాతం ఇష్టపడుతుంటారు. చట్ట వ్యతిరేక క్రీడే అయినప్పటికి తమ జేబులో డబ్బు తాము నాశనం చేసుకుంటున్నాం మీకేంటి బాధ.. అనేవారు లేకపోలేదు. ఈ క్రీడకు అలవాటు పడ్డవారు తమకు ఉన్న ఆస్తులను కరిగిస్తున్నారు. చివరకు భార్య మెడలో ఉన్న పుస్తుల బొందులను తాకట్టు పెట్టి ఈ ఆటతో తిరిగి పూర్వ వైభవం పొందుతామని అపారమైన నమ్మకంతో మళ్లీ పేకాటలో పాల్గొంటున్నారు. ఇలాంటి దశలో కొంత మంది ఒడ్డున పడ్డవారు ఉండగా ఎక్కువ మంది ఒట్టి చేతులతో వెళ్లిన వారే కనిపిస్తున్నారు. దీంతో అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. బతికిచెడ్డ వారుగా సమాజంలో ముద్ర వేయించుకుంటున్నారు.

జిల్లాలో ఉద్యోగులు కూడా

గతంలో ఎక్కువ శాతం మంది వ్యాపారులు, వ్యవసాయదారులు, ఇతరులు పేకాట ఆడేవారు. కాని నేడు నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన ఉద్యోగులే పేకాటల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వ భవనాలను పేకాట స్థావరాలుగా మారుస్తున్నారు. ఇటీవల ఏలూరులోని రెవెన్యూ భవన్‌లో ఒక తహసీల్దారు, జిల్లా రెవెన్యూ నాయకుడి సహా మరి కొంతమంది పేకాట ఆడుతూ పట్టుపడటం సంచలనం కలిగించింది. ఏలూరులోని జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో పేకాట ఆడుతూ మరికొందరు పట్టుపడ్డారు. ఇలా జిల్లాలోని పలుచోట్ల కొంతమంది ఉద్యోగులు తమ విధులను పక్కనపెట్టి పేకాటపై దృష్టి పెడుతున్నారు. ఎంతో బాధ్యతగా ఉండాల్సిన ఉద్యోగుల్లో కొంతమంది పేకాటలో మునిగి తేలుతుండడం వల్ల అందరికీ చెడ్డపేరు వస్తోందని ఉద్యోగులు ఆవేదనకు గురవుతున్నారు.

కోడిపందేలు, పేకాటకు ప్రసిద్ధి

పశ్చిమ గోదావరి జిల్లా అంటే సంక్రాంతి నాటి కోడి పందేలకు, పేకాటలకు ప్రసిద్ధి. సాధారణంగా నవంబర్ నుంచి జనవరి చివరి వరకు కోడి పందేలు, పేకాటలు జోరుగా కొనసాగుతాయి. సంక్రాంతి నాడు ఇతర రాష్ట్రాల నుంచి కోడి పందేలు, పేకాట ఆడడానికి ఇక్కడకు తరలి వస్తారు. అయితే ప్రస్తుతం ఆ కాలంతో పనిలేదంటూ ఎప్పుడైనా పేకాట ఆడుకోవచ్చనే నినాదంతో పేకాటరాయుళ్ళు జోరుగా పేకాటాడుతున్నారు. కాస్త ముసురు పట్టిందంటే ఏదొకచోట పేకాటరాయుళ్ళు క్షణాల్లో స్థావరాన్ని ఏర్పాటు చేసి పేకాట సాగిస్తున్నారు. మరికొందరు నిర్వాహకులు సంబంధిత ప్రాంత పోలీసు అధికారులతో మాట్లాడుకుని మామూళ్ళతో యథేచ్ఛగా, ధైర్యంగా అనుమతి ఉన్న పేకాట స్థావరమని చెప్పుకుంటూ జనం జేబులకు చిల్లులు పెడుతున్నారు.

జిల్లాలో ఇటీవల ఓ స్థావరం పట్టుపడగా ఆ స్థావరం నిర్వాహకుడు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంతో అంతా ఆశ్చర్యానికి గురయ్యారు. రోజుకు ఎనిమిది వేల వరకు ఒక పోలీసు అధికారికి ఇస్తున్నానంటూ చెప్పడంతో బిత్తరపోయారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కొంత మంది పోలీసులు పేకాట స్థావరాలకు అనుమతి ఇచ్చారంటూ ప్రచారంతో నిర్వహిస్తున్నారు. కొంతమంది పోలీసులు మామూళ్ళతో చూసీచూడనట్టు వదిలివేస్తున్నారని తెలుస్తుంది. రాజకీయ పలుకుబడితో కొంతమంది పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.

ఆగని పేకాట స్థావరాలు

ఇటీవల జిల్లాలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేస్తున్నప్పటికి కొంతమంది స్థావరాలను మారుస్తూ కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే రిక్రియేషన్ పేరుతో క్లబ్‌లు కొన్ని కొనసాగుతున్నాయి. వాటిలో రమ్మీ ఆట(104 ముక్కలు) ఆడుతున్నామని చెబుతున్నా యథేచ్ఛగా కోత బంతి(52 ముక్కలు) బెట్టింగ్‌తో జరుగుతున్నట్టు సమాచారం. జిల్లాలోని ప్రధానమైన ప్రాంతాల్లో పేకాట కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా ఏలూరు, దేవరపల్లి, తాళ్ళపూడి, భీమవరం, గణపవరం, చేబ్రోలు, పాలకొల్లు, భీమడోలు, కొవ్వూరు, తణుకు, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో పేకాట జోరుగా కొనసాగుతున్నట్టు సమాచారం. అయితే నిర్వాహకులు పోలీసులకు చిక్కకుండా ఎప్పటికప్పుడు తమ స్థావరాలను మార్చుకుంటూ జాగ్రత్త పడుతున్నారని తెలుస్తోంది. కొన్నిచోట్ల స్థానిక నాయకులకు, పోలీసులకు మామూళ్ల ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

డిజిటల్ పేకాట

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో పేకాటరాయుళ్లు కొంత మంది ఈ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. జిల్లాలో ఇప్పటికే రెండు ముఠాలను పోలీసులు పట్టుకోగలిగారు. వీరు ఏర్పాటు చేసిన పేకాట స్థావరంలో ఆట ఆడిన వారు ఎవరైనా గెలిచిన వారే ఉండరు. కచ్చితంగా ప్రతీ ఒక్కరూ ఓడి రావాల్సిందే. ముందుగానే ఏ పేక ముక్కలో ఏముందో వారి వద్ద ఉన్న డిజిటల్ పరికరం (సెల్‌ఫోన్‌లాగా ఉంటుంది) చెప్పేస్తుంది. చేతికి మరో వాచీ కూడా ఉంటుంది. దీనివల్ల వారు అనుకున్న విధంగానే గెలుపును పొందగలరు. జిల్లాలో ఈ ముఠా ఏర్పాటు చేసిన పేకాట స్థావరాల్లో ఆటాడిన లక్షాధికారులు సైతం భిక్షాధికారులు అయినట్లు పోలీసులు ఇప్పటికే గుర్తించారు. ఇటీవల ద్వారకాతిరుమలలో కూడా ఒక ముఠాపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

నిఘా వైఫల్యం

పేకాట స్థావరాలు పదేపదే నిర్వహిస్తూ పోలీసులకు చిక్కిన వారికి సంబంధిత స్టేషన్లలో సస్పెక్ట్ షీట్లను ఓపెన్ చేశారు. వీరి కదలికలపై నిఘా పెట్టడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారని చెప్పవచ్చు. కనీసం ఒక్కరోజైనా వారి కదలికలపై పోలీసులు దృష్టి పెట్టినట్టు పోలీసు రికార్డుల్లో ఎక్కడా కనిపించడం లేదనే చెప్పవచ్చు. ఇదే అదునుగా తీసుకున్న సస్పెక్ట్ షీటర్లు ప్రాంతాలు మారుస్తూ తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే చెప్పవచ్చు. వీరి బారినపడి ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా దెబ్బ తింటున్నాయి. ఉన్నతాధికారులు తక్షణం పేకాట స్థావరాలపై దృష్టిపెట్టి ప్రత్యేక చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నాయి.

దోపిడీలు.. ప్రశ్నిస్తే చావుదెబ్బలు..!

జంగారెడ్డిగూడెం : పంచ మాఫియాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పాలిస్తున్నాయని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విమర్శించారు. పోలవరం పర్యటనకు వెళ్తూ గురువారం ఉదయం ఆయన జంగారెడ్డిగూడెం పట్టణంలోని అన్నపూర్ణ హెరిటేజ్‌లో విలేకర్లతో మాట్లాడారు. మైనింగ్, భూ మాఫియా, ఇసుక, మద్యం, డ్రగ్స్ మాఫియాలు ప్రభుత్వాలను పాలిస్తున్నాయన్నారు. విచ్చలవిడి దోపిడీలు ప్రశ్నించిన వారికి చావు దెబ్బలు.. నాన్ బెయిల్ కేసులు నమోదు చేసి ప్రజావ్యతిరేక, లౌకిక విధానాలకు వ్యతిరేకంగా పరిపాలిస్తున్నారన్నారు. వైజాగ్‌లో భూ మాఫియా చెలరేగిపోతుంటే, హైదరాబాద్‌లో డ్రగ్స్, హైదరాబాద్ రూరల్‌లో భూమాఫియా, ఇంక రాష్ట్రం అంతటా ఇసుక మాఫియాలు దోపిడీ చేస్తుంటే ప్రభుత్వాలు వారికి అండదండలను అందిస్తున్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు ఉన్న సిరిసిల్ల నియోజకవర్గంలో రోజుకు 1700 లారీల ఇసుకను రవాణా చేస్తూ ఏడాదికి రూ.47వేల కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అడ్డువచ్చిన వారిని చితకబాది అక్రమ కేసులను బనాయిస్తున్నారన్నారు. అలాగే గో వధ నిషేధంతో మైనార్టీ వర్గాలపై విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారన్నారు. తమకు అడ్డతగిన వారిని గోవ్యధ పేరుతో హింసించి పలు కేసులను పెడుతున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది సామాన్య ప్రజలకు లబ్ధి చేకూరే గ్యాస్ సబ్సిడీని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుందని నారాయణ తెలిపారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రభుత్వాలను పాలిస్తున్న పంచ మాఫియాలు

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

● **మోదీ ప్రభుత్వం...హోల్‌సేల్ అవినీతి ప్రభుత్వం**

కార్పొరేట్ సంస్థలకు చేయూతనందిస్తూ మోదీ ప్రభుత్వం ప్రజలు మోసం చూస్తూ అవినీతికి పాల్పడుతుందని నారాయణ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రిటైల్ అవినీతి జరిగితే మోదీ ప్రభుత్వ హయాంలో హోల్ సేల్ అవినీతి జరుగుతుందన్నారు. గడిచిన మూడేళ్ళల్లో పదమూడున్నర లక్షల కోట్లు కార్పొరేట్ సంస్థలకు ప్రధాన మంత్రి మోదీ దారాదత్తం చేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇతర దేశాల్లో ఉన్న బ్లాక్ మనీని తీసుకువచ్చి ప్రతీ సామాన్య కుటుంబానికి రూ.15లక్షల చొప్పున పంచేస్తానన్న మోదీ కార్పొరేట్ సంస్థలతో చేతులు కలిపి అవినీతిని ప్రోత్స హిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి వెంకటేశ్వరరావు, వైట్ల గంగాధర్, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ నెక్కంటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో 'పోలవరం' పూర్తి చేయాలి

పోలవరం : పోలవరం ప్రాజెక్టును ఎన్డీయే ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిందని, మరింత చిత్తశుద్ధితో ప్రభుత్వం పనులను నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు కె.నారాయణ అన్నారు. గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఆయన స్పిల్‌వే ప్రాంతం నుంచి పనులను పరిశీలించారు. ఆయనకు ప్రాజెక్టు నమూనాల ద్వారా పూర్తి వివరాలను ఎస్ఈ రమేష్‌బాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, దీని నిర్మాణంతో ఉత్తర, దక్షిణ, కోస్తాలతో పాటు తెలంగాణ, రాయలసీమకు కూడా తాగు, సాగునీరు అందించవచ్చన్నారు. ముంపు లేకుండా ప్రాజెక్టు నిర్మించడం సాధ్యం కాదని, నిర్వాసితులకు న్యాయం చేసి పూర్తిస్థాయిలో ప్యాకేజీ అందించాలన్నారు. పోలవరం ప్రాజెక్టును కొన్ని పార్టీలు ఓట్లు కోసం కావాలి అని చెబుతుంటే తమ పార్టీ మాత్రం ప్రజల కోసమే నిర్మించాలని కోరుతోందన్నారు.



చదరంగం పోటీలను వీక్షిస్తున్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట భోగయ్య

భీమవరంలో అండర్- 19

చదరంగం పోటీలు

భీమవరం ఎడ్యుకేషన్ : జిల్లా చెస్ అసోసి యేషన్, అనసూయ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో డీఎన్ఆర్ కళాశాల రోడ్డులోని కిడ్డీ ప్లే స్కూల్‌లో జిల్లా జూనియర్స్ అండర్-19 బాలురు, బాలికల చదరంగం పోటీలను గురువారం నిర్వహించారు. ఈ పోటీలకు పలు ప్రాంతాల నుంచి చదరంగం ఆటగాళ్ళు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ పోటీల్లో బాలికల విభాగంలో ఏ.వైష్ణవి (భీమవరం), కె.శ్రీవైష్ణవి (పాలకొల్లు), బి.రోహిణి (భీమవరం),టి.సౌమ్య శ్రీవల్లి(వాగల్లు) మొదటి నాలుగు స్థానాల్లో నిలవగా, బాలురు విభాగంలో కె.మాధవరాజేష్ (ఉండి), కెఎస్ఆర్ రిషిక్ (భీమవరం), రవిరాజ్(జంగారెడ్డి గూడెం), కెజిఎస్ సత్యేంద్ర(భీమవరం) మొదటి నాలుగు స్థానాల్లో నిలిచారన్నారు. ఈ 8 మంది క్రీడాకారులు ఆగస్టు 7,8,9 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ చదరంగం పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి మాదాసు కిషోర్, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము, స్కూల్ డైరెక్టర్ లతాదేవి, అల్లు శ్రీనివాస్, చదరంగం ఆటగాళ్ళు పాల్గొన్నారు.

చిన్నతనం నుంచీ ఆసక్తి



చదువుతో పాటు చదరంగంపైనా చిన్నతనం నుంచి ఆసక్తి. పలు చదరంగం పోటీల్లో ఆడాను. జాతీయస్థాయిలో ఆడాలన్నదే ఆశ. తల్లిదండ్రుల ప్రోత్సాహం బాగుంది. సెలవురోజుల్లో శిక్షణ తీసుకుంటున్నాను.

- అభిరామ్, అమలాపురం

గుర్తింపు పొందాలి



ఆరు సంవత్సరాల నుంచి ఆడుతున్నాను. ఉదయం, సాయంత్రం 2గంటల పాటు చదరంగం ప్రాక్టీస్ చేస్తాను. జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో కూడా ఆడాను. మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందాలన్నదే నా లక్ష్యం.

- రోహిణి, భీమవరం

జాతీయస్థాయిలో ఆడాలి



చదరంగంలో ఎంత శిక్షణ పొందితే అంత ప్రతిభ చాటొచ్చు. సెలవు రోజుల్లో శిక్షణ పొందుతాను. జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్నదే లక్ష్యం. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది.

- వాసవి, భీమవరం



స్పిల్‌వే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న లోక్ సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

పోలవరం ప్రాజెక్టుతోనే
తాగునీటి సమస్యకు పరిష్కారం

నాణ్యత విషయంలో అనుమానాలొద్దు

నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ ఇవ్వాలి

లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

పోలవరం : రాష్ట్రంలో తాగునీటి కొరత తీరాలంటే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ముందుగా పట్టిసీమ ఎత్తి పోతల పథకం, ఇటుకల కోట వద్ద డెలివరీ పాయింట్‌ను పరిశీలించి అనంతరం ప్రాజెక్టు వద్ద కీలక నిర్మాణమైన స్పిల్‌వే, డయాఫ్రమ్‌వాల్ నిర్మాణంలో కాంక్రీట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును 2018కి పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని, రాష్ట్ర విభజన తరువాత రెండు సంవత్సరాలు నత్తనడకన పనులు సాగినా ప్రస్తుతం అత్యంత వేగంగా పనులు జరగడం సంతోషకరమని అన్నారు. పోలవరంలో కీలక నిర్మాణమైన డయా ఫ్రమ్‌వాల్ నిర్మాణానికి అటు ఇటు నిర్మించే కాఫర్‌డ్యాంలు రెండు పూర్తి కావాల్సి ఉందన్నారు. పోలవరం నిర్మాణంతో గోదావరి జలాలతో రాయలసీమతో పాటు శ్రీకాకుళం వాసుల తాగునీటి కష్టాలు తీరతాయన్నారు. విశాఖలో చిన్న ఎత్తిపోతల పథకం నిర్మిస్తే గోదావరి జలాలను శ్రీకాకుళం తరలించవచ్చన్నారు. గోదావరి, కృష్ణ అనుసంధానం చేసినట్టుగానే, ఒరిస్సాలో ఉన్న మహానదిని, గోదావరిని కూడా అనుసంధానం చేయాలన్నారు. పోలవరం నిర్మాణంలో పలువురు అపోహలు వ్యక్తం చేస్తున్నారని నాణ్యత విషయంలో అనుమానాలు వద్దన్నారు. పోలవరం పూర్తయి ఉంటే పట్టిసీమ వద్ద ఎత్తిపోతల పథకం ఆవశ్యకత ఉండేది కాదన్నారు. పోలవరం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు, కర్ణాటక 21 టీఎంసీలు, మహారాష్ట్ర 14 టీఎంసీలను వినియోగించుకోవచ్చన్నారు. ప్రస్తుతం ప్రతీ సంవత్సరం గోదావరి నుంచి 5 వేల టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలోకి పోతుందన్నారు.

దానిని కొంత మేర వినియోగించుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పోలవరం నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు గతంలో అన్యాయం జరిగిందని, నిర్వాసితులకు పూర్తి న్యాయం చేసి ప్రాజెక్టు నిర్మించాలని అన్నారు. ప్రస్తుతం ప్యాకేజీ బాగుందని, అధికారులు కూడా అవినీతి లేకుండా ప్యాకేజీని నిర్వాసితులకు అందించాలన్నారు. జయప్రకాష్ నారాయణ్‌కు ప్రాజెక్టు ఎస్ఈ రమేష్‌బాబు పూర్తి వివరాలు తెలియజేశారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి.బాబ్జీతో పాటు ప్రాజెక్టు ఈఈలు కుమార్, పుల్లారావు, బుల్లియ్య, ట్రాన్స్‌ట్రాయ్ జీఎంలు సత్యనారాయణ, మల్లిఖార్జునరావు, లోక్ సత్తా నాయకులు ఉన్నారు.

కరాటే పోటీల్లో మీసాల రాధకు బంగారు, రజత పతకాలు

కొవ్వూరు టౌన్ : నాలుగో ఇంటర్నేషనల్ షాటోకాన్ కరాటే పోటీల్లో కొవ్వూరుకు చెందిన మీసాల రాధ సీనియర్ మహిళల కటా, కుమితే విభాగాల్లో బంగారు, రజత పతకాలను కైవసం చేసుకుంది. జూలై 29, 30 తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్‌లో జరిగిన కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో 8దేశాల నుంచి 1800 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి 20మంది క్రీడాకారులు హాజరయ్యారు. కొవ్వూరు పట్టణానికి చెందిన మీసాల రాధ నాలుగో డాన్ సీనియర్ మహిళా కటా, కుమితే విభాగాల్లో బంగారు, రజత పతకాలు సాధించింది. అమృతసర్ నుంచి గురువారం కొవ్వూరు విచ్చేసిన రాధను సెవెన్త్ డాన్ బీఎ.నారాయణ, ఎం.ఇబ్రహీం బేగ్ అభినందించారు.



అమృతసర్‌లో బహుమతి తీసుకుంటున్న రాధ

మట్టిపూడిక పనులు పరిశీలించిన జేసీ

పోడూరు : మండలంలోని జిన్నూరు గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సేకరించిన భూమిలో గత యేడాది చేపట్టిన మట్టి పూడిక పనులను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.కోటేశ్వరరావు పరిశీలించారు. సుబ్బారాయుడు కాలనీలో నాలుగు ఎకరాల 20 సెంట్లు, తూర్పుపేటలో ఒక ఎకరం ఎనిమిది సెంట్లు భూమిని గతంలో ఇందిరమ్మ పథకంలో భాగంగా సేకరించారు. గత ఏడాది మే నెలలో రూ.38లక్షల 50వేలు వ్యయంతో మట్టి పూడిక పనులు చేపట్టారు. గురువారం సాయంత్రం జేసీ కోటేశ్వరరావు పూడిక తీసిన స్థలాలను పరిశీలించి లబ్ధిదారుల వివరాలను తహసీల్దార్ కె.శ్రీరమణిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ దాసరి మిస్సమ్మ, మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు తదితరులు ఉన్నారు.

గురుబోధ



క్రమశిక్షణతోనే విజయాలు వరిస్తాయి

ముత్యాల రామకృష్ణ, ఉపాధ్యాయుడు

' విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకోవాలి. అప్పుడే విద్యాభ్యాసం సజావుగా జరిగి ఉన్నత శిఖరాలకు చేరుకోగలరు. అందమైన దస్తూరి నేర్చు కోవడం, ఏకాగ్రతతో విద్యను అభ్యసించడం వలన ఉన్నతస్థితికి చేరుకోవడం చాలా సులభం. ప్రణాళికాబద్ధంగా కష్టపడి ఎవరైతే చదువుతారో విజయం వారి వెంటే ఉంటుంది. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతీ విద్యార్థి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి. అప్పుడే పరీక్షల్లో విజయం సొంతమవుతుంది. చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి. '

● పోడూరు

ఆచంట మండల అధికారులు ఫోన్ నంబర్లు

తహసీల్దార్ -	9491041461
ఎంపీడీవో-	9493742405
ఆర్అండ్‌బీ ఏఈ-	9440818721
హౌసింగ్ ఏఈ-	7799722472
ఎలక్ట్రికల్ ఏఈ -	9440812797
ఏఈ, డ్రెయిన్స్-	9491066980
వ్యవసాయాధికారి	8886612972
ఎస్ఐ -	9440796670
ఎంఈవో -	9949510501
మీసేవా కేంద్రం-	08814-235919

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంట్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

సినిమా గైడ్

ఆచంట :
కళ్యాణ చక్రవర్తి — గౌతమ్‌నందా
వల్లూరు :
విజయకృష్ణ — గౌతమ్‌నందా
పెనుగొండ :
వినర్వా — డీజే

ఉపాధ్యాయులు కావలెను

బదిలీలు, రేషనలైజేషన్‌తో నష్టపోతున్న విద్యార్థులు

ఆచంట : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కోసం అనేక వసతులు కల్పిస్తున్నాం.. బాగా చదవండి అని ప్రభుత్వం ఇటీవల విస్తృత ప్రచారం చేస్తూ విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా ఆకర్షిస్తోంది. మండలంలో పాఠశాలల్లో అన్ని వసతులు బాగానే ఉన్నాయి కానీ పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు కరువయ్యారు. ప్రస్తుతం జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో మండలం నుంచి 28 మంది ఉపాధ్యాయులు వివిధ ప్రాంతాలకు వెళ్లగా, వేరే ప్రాంతాలు నుంచి మండలానికి కేవలం 15 మంది ఉపాధ్యాయులు మాత్రమే వచ్చారు. దీంతో మండలంలోని కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. పెదమల్లం పాఠశాలలో ఎనిమిది మంది ఉపాధ్యాయులకుగాను కేవలం నలుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఆచంట శివారు స్టువర్టుపురం పాఠశాలలో ఐదుగురికి ఇద్దరు, అయోధ్యలంక శివారు గ్రామాలలో ఐదుగురు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ప్రాథమిక పాఠశాలలతోపాటు హైస్కూల్‌లో కూడా కొన్ని చోట్ల ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. వల్లూరు హైస్కూల్‌లో 21 మంది ఉపాధ్యాయులకుగాను 15 మంది మాత్రమే ఉన్నారు. భీమలాపురం హైస్కూల్‌లో హెచ్ఎం పోస్టు ఖాళీగా ఉంది. విద్యాశాఖాధికారులు గత సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకుని రేషనలైజేషన్ చేయడంతో బది లీల విషయంలో మండలానికి తీవ్ర అన్యాయం జరిగింది. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు లేనప్పుడు పాఠశాలకు ఇంకెందుకు వెళ్లేది అని కొంత మంది విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో కూడా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బది లీలు, రేషనలైజేషన్ కార్యక్రమాలు విద్యార్థులకు నష్టం కలిగించేలా ఉన్నా యని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి పితాని సత్యనారాయణ సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి మండలంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కనీసం విద్యా వాలంటీర్లను నియమించినా కొంత వరకు సమస్య పరిష్కారం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



స్టువర్టుపురం ప్రాథమిక పాఠశాల

డిజిటల్ తరగతులతో ప్రపంచ జ్ఞానం

పోడూరు : డిజిటల్ తరగతుల నిర్వాహణతో చిన్నారులకు విద్యతో పాటు విజ్ఞానం కూడా పెరుగుతుందని పెనుమదం సర్పంచ్ పొన్నపల్లి రాధా కృష్ణమూర్తి అన్నారు. పెనుమదం మండల ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని సర్పంచ్ రాధాకృష్ణమూర్తి, ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కె.మోహన్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కొత్త ప్రయోగాలు చేయడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి మాట్లాడుతూ డిజిటల్ స్ర్కీన్‌తో బోధన చేస్తే చిన్నారులకు సులభంగా అర్థమై జ్ఞాపకం ఉంచుకోవడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ తరగతి గదిలో ప్రొజెక్టర్ డిజిటల్ స్ర్కీన్‌పై కనిపించిన అక్షరాలతో కూడిన బొమ్మలు, చిన్న చిన్న ఇంగ్లీష్ పదాలు చిన్నారులును ఎంతో ఉత్సాహపరిచాయి. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పి.దేవదాసు, వైకె.వెంకటేశ్వర్లు, ఎమ్.రామకృష్ణ, కెకె.భగవాన్, సీఆర్పీ పి.ఎలి జిబెత్‌రాణి పాల్గొన్నారు.



డిజిటల్ తరగతి గదిని ప్రారంభిస్తున్న సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

పోడూరు : పెనుమదంలోని పెదపేట అంగనవాడీ కేంద్రంలో గురువారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని, వాటితోనే పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం తల్లిపాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ వై.భాగ్యకుమారి మాట్లాడుతూ మహిళలు తల్లిపాలపై అవగాహన పెంచుకోవాలని, పాలు ఇస్తే అందం చెడిపోతుందన్న ఆలోచనలో చాలా మంది మహిళలు ఉన్నారని, దీనికి అందరూ పుల్‌స్టాఫ్ పెట్టాలని అన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమన్న విషయాన్ని తల్లులు తెలుసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగా హన పెంచేందుకు మహిళలు కృషి చేయాలన్నారు. కార్యక్రమానికి అంగన్ వాడీ కార్యకర్త వర్ధనపు రాజమణి అధ్యక్షత వహించగా మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దురా భవాని, ఉపాధ్యాయుడు కె.సత్యనారాయణ, డ్వాక్రా లీడర్లు తణుకుల జయ, మౌనిక, శైలజ పాల్గొన్నారు.

పెనుమంట్ర : తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వ హించిన సమావేశంలో ఐసీడీయస్ ప్రాజెక్టు ఆఫీసర్ టి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలలో లభించే పోషకాలు పోతపాలులో లభించవన్నారు. తల్లిపాలు పిల్లలలో వ్యాధి నిరోదకశక్తిని పెంచుతాయన్నారు. తల్లి పాలు తాగే పిల్లలు శారీరకంగా ధృడంగా ఉంటారని రాజ్యలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.



పెనుమంట్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, మహిళలు

డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటు

వల్లూరు(ఆచంట) : ఇళ్ళ రుణాలు, ఫించన్లు మంజూరు చేయ డానికి టీడీపీ నాయకులు డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ విమర్శించారు. వల్లూరులో గురువారం నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో పాల్గొన్న కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదల జీవితాలతో అధికా రపార్టీ నాయకులు చెలగాటం ఆడుతున్నారని, ప్రతీ గ్రామంలో పింఛన్లు, ఇళ్ళ రుణాలు ఇతర ప్రజా సంక్షేమ పథకాలు అమలులో టీడీపీ నాయకులు చేతివాటం చూపుతున్నారని సాక్షాత్తు మంత్రి పితాని ఆరో పించడం అవినీతి ఏరకంగా జరుగుతుందో ప్రజలకు అర్థమవుతోందని విమర్శించారు. మండల ప్రతిపక్ష నాయకుడు సుంకర సీతారామ్ మాట్లాడుతూ జన్మభూమి కమిటీలను శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలను పక్కనబెట్టి డబ్బులు ఇచ్చిన వారికి పింఛన్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. నిరు పేదలు పడుతున్న కష్టాలు తీర్చడానికి యువనేత జగన్ నవరత్నాల్లాంటి పథకాలు ప్రకటించారని అన్నారు. సమాశంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు చెల్లెం వరప్రసాద్, ఎంపీటీసీ పెచ్చెట్టి సత్యనారా యణ, మాజీ ఎంపీపీ మట్టా ఆనంద్‌కుమర్, గొడవర్తి వెంకన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ఎన్టీఆర్ భరోసా పింఛన్‌దారులకు వరం

పోడూరు : ఎన్టీఆర్ భరోసా పథకం వృద్ధులకు, వితంతులకు, వికలాం గులకు ఒక వరమని సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి, ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు రాచకొండ విశ్వనాథం (పెద బాబు), దేవరపు దొరబాబు అన్నారు. మండలంలోని పెనుమదం గ్రామంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రూ.200 ఉన్న పింఛన్‌ను తెలుగుదేశం ప్రభుత్వం రూ.1000 చేసి లబ్ధిదారులకు భరోసానిచ్చిందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయడం తగదు

మార్టేరు(పెనుమంట్ర) : కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ రేటు పెంచి దశల వారీగా వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తి వేయడాన్ని నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మార్టేరు సెంటర్లో ధర్నా నిర్వహించి ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ నాయకుడు కేతా గోపాలన్ పిల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరినాట్లు

పెనుమంట్ర : ఇటీవల కురిసిన వర్షాలకు గోస్తనీ నది మురుగు కాలువ పొంగటం వలన వరినాట్లు నీట మునిగాయని మండల వ్యవసాయాధికారి మాధురి రైతులకు తెలిపారు. మండలంలోని యస్.ఇల్లిందపర్రు, మల్లిపూడి, కొయ్యేటిపాడు గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలు చేసి పొలాలను పరిశీలించారు.

గురు బోధ



పట్టుపడితే.. విజయం మీదే

అరుణ, ప్రిన్సిపాల్, ఎస్‌కెఎస్‌డీ

"కష్టపడి చదివితే విజయం తథ్యం. యువకులంతా పోటీపరీక్షలకు పట్టుదలగా చదవాలి. ఏదో చదివాలేం అన్నట్టు కాకుండా.. ఇది మన జీవిత లక్ష్యం అన్నట్టు ఉండాలి. అప్పుడే విజయం మన వశమవుతోంది. నేను కోచింగ్ సెంటర్‌లో చేరాను కదా.. ఉద్యోగం అదే వస్తుందిలే అనుకోకూడదు.. మన ప్రయత్నం మనం చేయాలి. చాలా మంది పరీక్షలకు ప్రిపేర్ అవ్వడంలో నిర్లక్ష్యం చూపిస్తున్నారు.. అలా కాకుండా పట్టుదలతో చదవండి."

● తణుకు

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 30,31 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 4న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 30,31 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 4న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 29,30 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 4న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు రూరల్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	9985411556
తణుకు టౌన్	9652889592
తణుకు అర్బన్	9966228918
తణుకు రూరల్	9666662909
అత్తిలి	9848964821
ఇరగవరం	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	నిన్ను కోరి
మినీ లక్ష్మి	రాధ
నరేంద్ర	జాప్ హర్రీ మెట్ స్పెజాల్
మినీ నరేంద్ర	వశం
శ్రీచిత్ర	డీజే..దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర	గౌతమ్‌నంద
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా

అత్తిలి :

వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి

భౌబోయ్!

పట్టణంలో పెరిగిన వీధి కుక్కలు

తణుకు : తణుకు వస్తున్నారా..జాగ్రత్తగా రండి.. కుక్కల భారిన పడితే మాకు సంబంధం లేదండి.. ఆ తరువాత ఖర్చులన్నీ మీరే భరించాలి.. ఇదీ చాలా మంది సరదాగానో.. మరోమాటగానో బంధువులకు చేస్తున్న హెచ్చరిక.. ఎందుకంటే పట్టణంలో కుక్కలు పెరిగిపోయాయి.. ఎక్కడ చూసినా.. ఎటు చూసినా గుంపులు.. గుంపులుగా దర్శనమిస్తున్నాయి. అడుగు తీసి అడుగేయాలంటేనే భయపడే పరిస్థితి. ఎందుకంటే కుక్క కనిపిస్తే ఏం చేస్తుందోనని భయం ప్రతీ ఒక్కరిలోనూ వెన్నాడుతోంది. ముఖ్యంగా నరేంద్ర సెంటర్, కూరగాయల మార్కెట్, బస్టాండ్, బ్యాంక్ కాలనీ, ఉండ్రాజవరం జంక్షన్ తదితర ప్రాంతాల్లో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ దారిలో వెళ్లాలంటేనే భౌబోయ్ అంటూ భయపడిపోతున్నారు. గతంలో కుక్కల నిర్మూలనకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టేవారు. అయితే గత రెండు మూడేళ్లగా అటువంటి చర్యలేం లేవు. దీంతో పట్టణవ్యాప్తంగా విచ్చలవిడిగా పెరిగిపోయాయి. పట్టణంలో సుమారు ఒక రెండు వందల కుక్కల వరకూ ఉండొచ్చని ఒక అంచనా.. కొత్తవారెవరైనా కనిపిస్తే వెనుదిరిగి చూడకుండా మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయి. గతంలో కుక్కలు దాడి చేయడం వల్ల చాలా మంది గాయాలపాలైన దాఖలాలు ఉన్నాయి. కుక్క కాటుకు గురైతే వైద్య పరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



పట్టణ వీధుల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కలు

మార్గదర్శి.. వివేకానందుడు

శ్రావ్యానంద మహరాజ్



స్వామీజీకి బొకే అందజేస్తున్న హెచ్‌ఎం శ్రీకాళహస్తీశ్వరుడు

తణుకు: స్వామి వివేకానంద యువతకు స్పూర్తి అని విజయవాడ రామకృష్ణా సేవా సమితి స్వామీజీ శ్రావ్యానంద మహరాజ్ అన్నారు. ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాల,బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. స్త్రీ శక్తి సామాజిక జీవన విధానానికి ప్రగతికి తోడ్పడుతుందన్నారు. నేటి మహిళలంతా శారదా మాతను, సీతను ఆదర్శంగా తీసుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరుణ మాట్లాడుతూ వివేకా నందుడి ఆశయాలు మనందరికి నూతనోత్తేజాన్ని కలుగ జేస్తాయన్నారు.ఏవో డాక్టర్ జె. చంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆధునాతన భారత నిర్మాత స్వామి వివేకానంద అన్నారు. ఈ సందర్భంగా వివేకానంద వాహిని ప్రచారరథం ద్వారా వివేకానందుని బోధనలకు సంబంధించిన పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ పద్మావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డి.కుమారస్వామి, కె. గిరీశ్వరరావు, హెచ్‌ఎం బందెల శ్రీకాళహస్తీశ్వరుడు,ఉపాధ్యాయులు బీఎం గోపాల రెడ్డి,ఎస్.సూర్యనారాయణ,టి.వీరలక్ష్మి,ఉమ ఉదయభాస్కర్, వీర భద్రరావు, బి.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ ధర పెంపుపై ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

గ్యాస్‌పై ధర తగ్గించాలని నిరసన

తణుకు: వంట గ్యాస్‌పై రాయితీ ఎత్తి వేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అన్నారు. గ్యాస్‌పై రాయితీ ఎత్తివేత నిర్ణయాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నరేంద్ర కూడలిలో గురువారం నిరసన ప్రదర్శన చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సామాన్యులపై భారం మోపుతూనే ఉందన్నారు. గ్యాస్‌పై రాయితీ ఎత్తివేయాలనే నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. వంట గ్యాస్‌పై ధర పెంపు నిర్ణయం వెనక్కుతీసుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు దిర్శిపో రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోరాడ సుధీర్‌బాబు, అత్తిలి శ్రీను, అప్పారి శ్రీను, బొద్దాని మురళీకృష్ణ, బొద్దాని రాజు, సారిపల్లి శ్రీనివాస్, బొద్దాని గంగరాజు,మార్లపూడి బర్మా, నమ్మి ప్రసాద్, సాంబత్తుల రవికుమార్,నాయకులు బొక్కా భాస్కరరావు, కడలి రామారావు, చేశెట్టి నాని, పంపన సుబ్బారావు, సవిరిగాని బోసు, శ్రీహరి, కొరిపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

చైతన్యలో కేబినెట్ ఎన్నికలు

తణుకు: విద్యార్థుల్లో న్యాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్కూలు కేబినెట్ ఎన్నికలు నిర్వహించామని ప్రిన్సిపాల్ వి.నాగరాజు అన్నారు. స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూలులో ఓటు హక్కుపై అవగాహనకు గురువారం కేబినెట్ ఎన్నికలు నిర్వహించారు. ప్రజలు ఏ విధంగా తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఎన్నికలను నిర్వహించామన్నారు. స్కూలు హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, డిప్యూటీ హెడ్‌బాయ్, తదితర విభాగాలకు ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. 3 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కనకదుర్గ, డీన్ దుర్గారావు, ఏవో రామాంజ నేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థినులు



ఎస్‌ఐ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

ఇద్దరు ఎస్‌ఐలకు అభినందన

తణుకు : పోలీసుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.వేల్పూరులోని క్యాంప్ కార్యాలయంలో బదిలీపై ఇతర మండలాలకు వెలుతున్న ఎస్‌ఐలను గురువారం సన్మానించారు. పట్టణ, రూరల్ ఎస్‌ఐలుగా పనిచేసిన గుబ్బల శ్రీనివాస్, వి.జగదీశ్వరరావును పూల మాలలు, బొకేలు, నూతన వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ చింతా రాంబాబు ఉపసర్పంచ్ రెడ్డి నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కెఎస్‌డీలో విద్యార్థిని సంఘ ఎన్నికలు

తణుకు అర్బన్ : ఎస్‌కెఎస్‌డీ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థిని సంఘం ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకే విద్యార్థిని సంఘ ఎన్నిలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.రామకృష్ణ, జి.అరుణకుమారి ,ఎస్ సాయి మహితి, కె.దుర్గా ప్రసన్న,కె.వాణి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఫిజిక్స్ లెక్చరర్ కృష్ణసాయి, అధ్యాపకులు కల్యాణి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు 31 మంది ఎంపిక

తణుకు అర్బన్ : తణుకు శశి జూనియర్ కళాశాల నుంచి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సెక్టార్ ఇన్‌స్పైర్ స్కాలర్ షిప్‌కు 31 మంది విద్యార్థులు అర్హత సాధించారని శశి విద్యా సంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ అర్హత సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా నరేంద్రకృష్ణ, క్రాంతి సుధ, ప్రిన్సిపాల్ నల్లూరి రాఘవేంద్రరావు, రాజేంద్రప్రసాద్ అభినందించారు.

వీఎస్‌వీకి జాతీయ స్థాయి పురస్కారం

తణుకు: హైదరాబాద్‌కు చెందిన శ్రీ కిరణ్ సాంస్కృతిక సమాఖ్య ఇటీవల భరోసా అనే అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీల్లో తణుకు పట్టణ కవి వీఎస్‌వీ ప్రసాద్‌కు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. దూరదర్శన్ పూర్వ సంచాలకులు డాక్టర్ పాలకుర్తి మధు సూధన రావు ఆధ్వర్యంలో పలువురు సన్మానించినట్టు తెలిపారు.





ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు : రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా 'వెల్ల'కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.



మార్కెట్‌కు శ్రావణ రద్దీ

భయపెట్టిన పూజ సామాగ్రి ధరలు

భీమవరంటౌన్ : వరలక్ష్మి వత్రానికి కావలసిన పూజా సామాగ్రి ధరలు చూస్తే జనానికి చుక్కలు కనిపించాయి. గురువారం సాయంత్రం నుంచి కొనుగోలు దారులతో మావుళ్ళమ్మ గుడి వీధి, ఛాంబర్ ఆఫ్ కామర్సు రోడ్డు నిండిపోయింది. పూజకు అవసరమైన అరటిపండ్లు, తమలపాకులు, కొబ్బరి కాయలు, అరటి ఆకులు, అమ్మవారి విగ్రహాలు ఇలా ప్రతీ వస్తువుల ధరలు ఎక్కువగానే ఉన్నాయి. అరటిపండ్లు డజను 40 నుంచి పైనే అమ్మారు. అమ్మవారి విగ్రహం చిన్నవి 70 రూపాయలు, ఏనుగులతో ఉన్న లక్ష్మీదేవి విగ్రహం 150 రూపాయలు అమ్మారు.



మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

మునిసిపల్ చైర్మన్ చినబాబుకి వినతి

భీమవరం టౌన్ : మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు)కు, కమిషనర్ నాగ నరసింహారావులకు వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంలో వారి సమస్యలను వివరించారు. మునిసిపల్ స్కూల్స్‌లో అన్ని తరగతలకు తెలుగు మాధ్యమం కొనసాగించాలని, ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులలో ఉన్న అసంబద్ధతలను సవరించాలని పూర్వపు పద్ధతిలో పదోన్నతులు కల్పించాలని, పాఠశాలలు ప్రారంభించి 40 రోజులు అయినా ఇంత వరకు పుస్తకాలు అందలేదని, ప్రదానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించి జీవో 40లో ఉన్న అధికారాలు ఇవ్వాలని, ఆన్‌లైన్‌లో అంతటా బదీలీలకు అవకాశం కల్పించాలని, ఉపాధ్యాయులకు వారానికి 30 పిరియడ్లు మించకుండా చూడాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపి మూర్తి, కార్యదర్శి పట్టాభిరామయ్య, ఎం.రవితేజ, బుచ్చిబాబు, జీఆర్‌కె మూర్తి, రాధకృష్ణమూర్తి, సత్యనారాయణ తదితర నాయకులు ఉన్నారు.


చైర్మన్ చినబాబుకు సమస్యలు వివరిస్తున్న నాయకులు


పింఛన్‌లు అందిస్తున్న మునిసిపల్ చైర్మన్ చినబాబు

అర్హులందరికి పింఛన్లు : చైర్మన్ చినబాబు

భీమవరం టౌన్ : పట్టణంలో అర్హులైన వారందరికి పింఛన్‌లు అందించేందుకు కృషి చేస్తామని మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు)అన్నారు. కొత్తమంజూరైన పింఛన్‌లను అందించే కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం పాత కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే అర్హులకు పింఛన్‌లను అందిస్తున్నామన్నారు. అర్హులైనవారిని కౌన్సిలర్ల ద్వారా ఎంపిక చేసి వారి మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అర్హులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. మునిసిపల్ కమిషనర్ నరసింహారావు, మునిసిపల్ వైస్‌చైర్మన్ సూర్యసూర్యనారాయణరాజు, మెంటే కాశీ విశ్వేశ్వరరావు, కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు గాదిరాజు సుబ్రహ్మణ్యరాజు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం

ట్రాన్స్‌కో డీఈ శ్రీరామ చంద్రమూర్తి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్ట్రికల్ డీఈ శ్రీరామ చంద్రమూర్తి

భీమవరం అర్బన్: విద్యుత్ వినియేగదారులకు విద్యుత్ సరపరా విషయంలో ఎటువంటి సమస్య వచ్చినా అధికారులు,సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని భీమవరం విద్యుత్ శాఖ డీఈ వి.శ్రీరామచంద్రమూర్తి అన్నారు. నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఆయన గరువారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తుందన్నారు. నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఆకీవీడు తన పరిధిలో ఉంటాయని తెలిపారు. ఈ నెలలో సుమారు డివిజన్‌లో 42 కోట్ల మేర విద్యుత్ బిల్లులు వసులయ్యాయ్యన్నారు. ఈ పరిధిలో 231 పంచాయతీలకు గాను సుమారు రూ. 64 లక్షల మేర విద్యుత్ బకాయిలు ఉన్నాయని వాటిని సంబందిత పంచాయతీలు వెంటనే చెల్లించాలని లేదంటే సరఫరా నిలిపి వేస్తామని హెచ్చరించారు. భీమవరం ఏడీఈ ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి సమర్పించిన సారెతో ధర్మకర్తలు

మావుళ్ళమ్మకు శ్రావణమాస సారె

భీమవరం టౌన్ : మావుళ్ళమ్మకి గురువారం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు శ్రావణమాస సారె అందించారు. దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవాకి పసుపు, కుంకుమ, చీర, జాకెట్టుముక్క, చలివిడి, వివిధ రకాల స్వీట్లు, పండ్లతో మేళతాళాలతో ఆలయానికి కుటుంబ సభ్యులు రాగా వారికి దేవస్థానం సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, సిబ్బంది స్వాగతం పలికారు. ఆలయ అర్చకులకు సారెను అందించారు. చక్రధరరావు మాట్లాడుతూ ఈ నెల 20 తేదీ వరకు భక్తులు అమ్మవారికి సారె అందించవచ్చునన్నారు. ధర్మకర్తలు అడ్డగర్ల ప్రభాకర గాంధీ, దేవరపల్లి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల రామసీత, శిరిగినీడి చంద్రశేఖర్, కారెంపూడి ఆదిలక్ష్మి, అడ్డాల సత్యనారాయణ, కట్టా వెంకటేశ్వరరావు, లంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


బంగారం అందిస్తున్న దాతలు

మావుళ్ళమ్మకు బంగారం విరాళం

భీమవరంటౌన్ :మావుళ్ళమ్మ అమ్మవారికి బంగారు ఆభరణాలు తాయరు చేయించే నిమిత్తం పట్టణానికి చెందిన దాతలు బంగారం విరాళంగా అందించారు. చెరుకువాడ కీర్తి 8 గ్రాముల బంగారం అందించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. ధర్మకర్తలు దేవరపల్లి వెంకటేశ్వరరావు, అడ్డాల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నిర్మాణంలో నిర్లక్ష్యం

ముందుకు సాగని మరుగుదొడ్ల నిర్మాణం

39వ వార్డు వాసుల ఇక్కట్లు

భీమవరం అర్బన్ : స్వచ్ఛభారత్‌లో భాగాంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ వాటి నిర్మాణంలో మాత్రం నిర్లక్ష్యం చూపుతున్నారంటూ పట్టణంలోని 39వార్డు వాసులు వాపోతున్నారు. పట్టణంలోని 39వ వార్డు దుర్గాపురంలో కొబ్బరితోటలో సుమారు పది నుంచి 20 మంది వరకు తమకు మరుగుదొడ్లు నిర్మించాలని ఎన్నిసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు స్పందించడం లేదంటున్నారు. దీంతో మరుగుదొడ్ల నిర్మాణం పునాదుల వరకు వచ్చి ఆగిపోయాయన్నారు. నిర్మాణాలు కూడా నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండల మరియమ్మ అనే వృద్ధురాలు మరుగుదొడ్డి కోసం 2016 సంవత్సరంలో దరఖాస్తు చేసుకోగా 2017 వరకు ఆమెకు మరుగుదొడ్డి పూర్తికాలేదు. అధికారుల చుట్టూ, కాంట్రాక్టర్ చుట్టూ తిరగగా సుమారు రెండువారాల క్రితం సమీపంలోని కూల్చివేసిన వాటర్‌ట్యాంకు ఇటుకలతో మరుగుదొడ్లు నిర్మించారని తెలిపారు. దీంతో నిర్మించిన వారానికే దానిలో ఉన్న సీటు కిందకు దిగి పగిలిపోయింది. అలాగే మిగిలిన లబ్ధిదారులకు సంవత్సరం క్రితం బేస్‌మెంట్ వేసినా ఇప్పటికీ అవి బేస్‌మెంట్‌లుగానే ఉండిపోయాయి. కొంతమంది మరుగుదొడ్లు నిర్మించుకున్నా ప్రభుత్వం నుంచి రావలసిన సొమ్ము రాకపోవడంతో అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నామని వాపోతున్నారు. స్వచ్ఛభారత్ అంటూ పదేపదే వేలాది రూపాయలు వెచ్చించి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అయితే మరుగుదొడ్లు నిర్మించుకుంటామని ముందుకు వస్తున్న లబ్ధిదారులకు మాత్రం అధికారులు మొండిచేయి చూపిస్తున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరుదామని ప్రయత్నించగా ఆయన ఫోన్ పని చెయ్యలేదు.


నిర్మాణానికి వినియోగిస్తున్న పాత ఇటుకలు


బేస్‌మెంట్ వేసి వదిలేసిన మరుగుదొడ్డి

చాలా ఇబ్బందులు పడుతున్నాం

కొండాల మరియమ్మ



నా వయస్సు 70 సంవత్సరాలు. నా భర్తకు సుమారు 80 సంవత్సరాలు ఉంటాయి. ఆయన పక్షవాతంతో బాధపడుతున్నారు. మరుగుదొడ్డి లేక బయటకు వెళ్ళే పరిస్థితి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా. అధికారులను వేడుకోగా ఇటీవల నిర్మించారు..కానీ నాణ్యత లేకపోవడంతో అది పాడైంది.

బేస్‌మెంట్‌లు వేసి మరిచారు..

రొక్కం భారతిదేవి, స్థానికురాలు



మరుగుదొడ్డి నిర్మించమని అధికారుల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగా. ఎట్టకేలకు నిర్మిస్తామని చెప్పి బేస్‌మెంట్లు వేసి సంవత్సరం క్రితం నుంచి వదిలేశారు. ఇప్పటికీ మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదు. మరుగుదొడ్లు వెంటనే పూర్తిచేయాలి.

గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు

వీరవాసరం : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తోలేరు,మత్స్యపురి, వీరవాసరం గ్రామాల్లో ర్యాలీలను, పౌష్టికాహార ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. తల్లిపాలు నవజాత శిశువుకు గంటలోపు ఇవ్వడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుందని, తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని, తల్లిపాల ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హసీనాబేగమ్, కమల, అంగన్‌వాడీ వలంటీర్లు నిర్మల, భవానీ, నాగరత్నం, పుష్పరాగం తదితరులు పాల్గొన్నారు.

గురు బోధ



గణితంలో చతుర్వేద ప్రక్రియపై విద్యార్థులు పట్టు సాధించాలి

బివి నారాయణ , గణిత ఉపాధ్యాయుడు, మత్స్యపురి

"విద్యార్థి చతుర్వేద ప్రక్రియపై పట్టు సాధించాలి. ఉపాధ్యాయుడు బోధన సమయంలో పిల్లల స్థాయిని గుర్తించి వారికి బోధన జరపాలి. సులభపద్ధతిలో అనగా పునరావృత సంకలనం అంటే గుణకారం, పునరావృత వ్యవకలనం అంటే భాగహారాలు తెలియచేయాలి. కృత్యాధార పద్ధతిలో కూడా విద్యార్థి గణితాన్ని అర్థం చేసుకుంటాడు. లెక్కలు చేసేటప్పుడు సూత్రాలు ఏ సందర్భంలో ఉపయోగించాలో సందర్భోచితంగా ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలి. జామెట్రీలో బేసిక్స్ బాగా అర్థమయ్యేలా విద్యార్థి ఉపాధ్యాయుడిని ప్రశ్నించి తెలుసుకోవాలి. వీటిని బోధించేటప్పుడు పరిసరాలలో అంటే వృత్తాలు, దీర్ఘచతురస్రాలు ఉదాహరణలతో చూపించాలి. తదుపరి విద్యార్థి ప్రతిరోజూ సూత్రాలను, నిర్వచనాలను చదవాలి. అర్థం కాని విషయాలను ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో అవగాహన చేసుకోవాలి."

● వీరవాసరం



గృహనిర్మాణ శాఖ కార్యాలయం



దరఖాస్తుదారుల వివరాలు ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

ఇక్కడంతా ఓకే..

లబ్ధిదారులకు సేవలు భేష్
గృహనిర్మాణ శాఖ కార్యాలయం విజిట్

వీరవాసరం : సమయపాలన.. సందర్భపాలన ఆ శాఖలో బాగానే ఉన్నాయి. దరఖాస్తుదారులు వచ్చిన కార్యకలాపాలను తెలుసుకోవడం వారికి సరైన సమాధానం ఇవ్వడం ఆ కార్యాలయ సిబ్బంది వద్ద బాగానే ఉన్నాయి. లబ్ధిదారులు తమ అవసరాలను తెలియచేయడానికి వచ్చిన సమయంలో కూడా సిబ్బంది సముచితంగానే సమాధానమిచ్చారు. మొత్తంగా వారి సేవలు లబ్ధిదారులకు అనువుగానే ఉన్నాయి. గురువారం గృహనిర్మాణ శాఖ కార్యాలయాన్ని ఆంధ్రజ్యోతి విజిట్ చేసింది. ఆ సమయంలో సిబ్బంది దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నారు. వచ్చిన లబ్ధిదారులకు సమాధానం చెప్పడంలోనూ జవాబుదారీతనం కనిపించింది. మండలంలోని 23 గ్రామపంచాయతీలకు ఒక ఏఈ, నలుగురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఒక కంప్యూటర్ ఆపరేటర్ సేవలు అందిస్తున్నారు. ఒక వర్క్‌ఇన్‌స్పెక్టర్ సెలవులో ఉండగా మరో ఇద్దరు క్షేత్రస్థాయి కార్యకలాపాలకు వెళ్ళారు. ఏఈ వీడియోకాన్ఫరెన్స్‌కు తహసీల్దార్ కార్యాలయం వద్ద హాజరు కాగా, కంప్యూటర్ ఆపరేటర్, మరొక వర్క్ ఇన్‌స్పెక్టర్ నూతనంగా ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్ చేస్తూ విధులు నిర్వహిస్తున్నారు.

పూలు ప్రియం..ప్రియం..

పండుగ సందర్భంగా చుక్కలు చూపిన చామంతులు, మల్లెల ధరలు

వీరవాసరం : నేడు వరలక్ష్మి వ్రతం. ఈ రోజున శ్రీమహాలక్ష్మి చామంతులు, తదితర పూవులతో ఆరాధిస్తారు. చామంతులు సైతం శ్రావణమాసంలోనే అందుబాటులోకి వస్తాయి. ప్రారంభం నుంచే చామంతుల ధర కూడా ఎక్కువగానే ఉంటుంది. పండుగ సందర్భంగా ఆ ధరతో చామంతులు కొనుగోలు చేయలేక పూలలెక్కనా, గ్రాముల లెక్కనా కొని సమర్పిస్తుంటారు. ఈ ఏడాది కూడా పూల ధరకు రెక్కలు వచ్చాయి. చుక్కలు చూపిస్తున్నాయి. చామంతులు, మల్లెలు, కనకాంబరాలు మరింత ప్రియమయ్యాయి. వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని పూల దుకాణాలు కొత్త అందాలను సంతరించుకున్నాయి. గులాబీలు, బంతులు చామంతులు, మల్లెలతో ఆకట్టుకుంటున్నాయి.కొనుగోలు కోసం దుకాణం వద్దకు వెళితే ధరలు బేజారెత్తిస్తున్నాయి.చామంతులు కేజీ రూ.600 పలుకుతున్నాయి. నిన్న మొన్నటివరకు కేజీ రూ.400 పలికిన మల్లెలు రూ.1200లకు చేరాయి. దీనితో మల్లెలు,సామాన్యంగానే అందుబాటులో లేకుండా పోయాయి. మూర రూ 25 ఉండే కనకాంబరాలు రూ.60కి చేరాయి. బంతుపూలు మాత్రమే రూ. 20 నుంచి 40కు దొరుకుతున్నాయి.



విక్రయానికి ఉంచిన చామంతులు,మల్లెలు

కొణితివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్,రుబెల్లా వ్యాక్సినేషన్

వీరవాసరం : కొణితివాడ గ్రామంలోని కొణితివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది బాలబాలికలకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్ అందించారు. కొణితివాడ గ్రామసర్పంచ్ యరకరాజు వెంకట సుబ్రహ్మణ్యంరాజు (చినబాబు) గురువారం విద్యార్థులకు వ్యాక్సిన్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 124 మందికి ఈ వ్యాక్సిన్ వేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి సత్యనారాయణరాజు, ఆదిలక్ష్మి, మూర్తి, ఆశ వర్కర్ నాగమణి, సూర్యప్రభ, శంకర్‌లు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

యనమదుర్రు గ్రామంలో తాగునీటికి అవస్థలు

ఎంపీడీవోకు వినతి

భీమవరం రూరల్ : యనమదుర్రు గ్రామంలో తాగునీటి సమస్య తీరని సమస్యగా ఉందని, ఒకపూటే కుళాయిల ద్వారా నీరు అందిస్తున్నారని, సమస్య పరిష్కరించాలంటూ యనమదుర్రు గ్రామస్తులు కొందరు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పరదేశీకుమార్‌కు వినతిపత్రం అందించారు. గ్రామంలో రెండు మంచినీటి పథకాలు ఉన్నప్పటికీ ఒకపూటే కుళాయిల ద్వారా నీరు వదలడం, అది కూడా రెండు, మూడు బిందెలే నివాసితులకు రావడం వల్ల తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. రెండు పూటలా నీరు ఇచ్చేలా చూడాలని కోరారు.తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు తెలిపినప్పటికీ వారు కుళాయిల నుంచి నీరు వదలడం అన్నది పంచాయతీకి సంబంధించిన విషయమని తెలిపారని, దాని వల్ల సమస్య తీరలేదని, సరిపడా నీరు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరారు. మెల్లా రాంబాబు, బద్దా శాంతారావు, చందు నాని, కటికతల యస్సయ్య తదితరులు వినతిపత్రం అందజేశారు.



ఎంపీడీవో పరదేశీకుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న యనమదుర్రు గ్రామస్థులు



సమావేశంలో మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ సాయినాథ్‌కుమార్

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి

హౌసింగ్ ఈఈ సాయినాథ్ కుమార్

భీమవరంరూరల్ : ఎన్టీఆర్ గృహాలు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా నిర్మాణదారులకు అధికారులు సూచించాలని గృహనిర్మాణ శాఖ ఈఈ సాయినాథ్‌కుమార్ (నరసాపురం) సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉండి, భీమవరం నియోజకవర్గ గృహనిర్మాణ శాఖ అధికారులకు సమావేశం నిర్వహించారు. సాయినాథ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ గృహనిర్మాణాలు నిబంధనల ప్రకారం జరగాలని, అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. ఏ విధమైన సమస్యలున్నా తెలపవచ్చునని, లబ్ధిదారులకు కూడా సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఎంత వరకు గృహనిర్మాణాలు జరిగాయి అన్నది కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉండి డీఈ నాగరాజు, భీమవరం డీఈ వెంకటరమణ, ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపైనా ప్రావీణ్యం ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ విఎన్ లక్ష్మి

భీమవరం ఎడ్యుకేషన్ : తెలుగు భాషతో పాటు ఆంగ్లభాషపైనా విద్యార్థులు ప్రావీణ్యత కలిగి ఉంటే ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉంటాయని సౌదీ అరేబియాలోని ఖసిమ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వీఎన్ లక్ష్మి సూచించారు. డీఎన్‌ఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు అధ్యక్షతన గురువారం ఆంగ్లభాష ప్రాముఖ్యత పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ఆంగ్లభాష ధారాళంగా మాట్లాడగలిగితే కోర్సు పూర్తయిన తరువాత ఇంటర్వ్యూల్లో అది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే ప్రముఖ కంపెనీలన్నీ ఆంగ్లభాషపై పట్టు ఉన్నవారినే ఎంచుకుంటున్నారన్నారు. భాష నేర్చుకునే విధానంలో నూతన పద్ధతుల గురించి వివరించారు. విద్యార్థులు ఆంగ్లభాషలో ఎలా మాట్లాడాలి. ఏ విధంగా ఉండాలి అన్నదానిపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు, అధ్యాపకులు సీహెచ్ రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుందరకుమార్

హరిజనులు అని పిలవడం మానాలి

దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందరకుమార్

భీమవరం అర్బన్ : హరిజన అనే పదాన్ని ఉపయోగించరాదని 1995 డిసెంబర్ 25న ప్రిన్సిపల్ సెక్రటరీ రాము అన్ని జిల్లా కలెక్టర్లకు కాపీలు పంపించారని, దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందరకుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం యాపిల్ మిషన్ కార్యాలయంలో దళిత ఐక్యవేదిక భీమవరం శాఖ సమావేశం జరిగింది. సుందరకుమార్ మాట్లాడుతూ 1995 డిసెంబర్ 25న మునిసిపల్ సెక్రటరీ రాము అన్ని జిల్లా కలెక్టర్‌కు కాపీ మెమో నెం.4282/హెచ్1/95ప్రకారం హరిజనుడు అని కాని, హరిజనులు అనే పదాన్ని ఉపయోగించకూడదన్నారు. కానీ ఇంకా అనేకచోట్ల హరిజనులు, హరిజనవాడ అని అంటున్నారని అలా పిలవడం మానాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాలవర్తి సాగర్, బన్నావిక్టర్, పరమానందం, జోషి, ప్రసాద్‌కుమార్, కిషోర్‌కుమార్,రాజు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	గౌతమ్‌నంద
రామకృష్ణ (కొణితివాడ)	ఫిదా

కాపు కార్పొరేషన్ మండలాధ్యక్షుడిగా త్రిమూర్తులు

గోపాలపురం : కాపు కార్పొరేషన్ మండలాధ్యక్షుడిగా కరిచర్ల గూడెం గ్రామానికి చెందిన అనిశెట్టి త్రిమూర్తులు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం నియామక పత్రాన్ని అందజేసినట్టు త్రిమూర్తులు తెలిపారు. తాను పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పదవి రావడానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.


త్రిమూర్తులును అభినందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

నల్లజర్ల మండలంలో..

ఆస్పత్రి సమాచారం..

నల్లజర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలు వైద్య సేవలు అందిస్తారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు వైద్యుడు జి.సుధీర్‌కుమార్ అందుబాటులో ఉంటారు.

సంత మార్కెట్లు..

ఆదివారం, సోమవారం అనంతపల్లి, మంగళవారం దూబచర్ల, బుధవారం పోతవరం, గురువారం నల్లజర్ల, శుక్రవారం ప్రకాశరావుపాలెం గ్రామాల్లో సంత మార్కెట్లు నిర్వహిస్తారు.

యోగా సమాచారం

నల్లజర్ల మండలం దూబచర్ల దత్తసాయి మందిరంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నారు.ప్రతి రోజు ఉదయం 5.30గంటల నుంచి 6.30గంటలకు శిక్షణ ఉంటుంది. యోగా గురువు దూబకుంట్ల రాజారావు శిక్షణ ఇస్తున్నారు. ఫోన్ నెంబర్: 9866030669

అన్నదానం

ప్రతి గురువారం నల్లజర్ల సాయిబాబా ఆలయం వద్ద, అనంతపల్లి సాయిబాబా, ఘంటసాల ఆలయం, దూబచర్ల దత్తసాయి, శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. - నల్లజర్ల



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	8.00	14.00
50 కేజీల బస్తా..		
	400	700

సినిమా గైడ్

దేవరపల్లి :

వెంకటేశ్వర	గౌతమనంద
త్రినాథ్	ఫిదా
రామనాథ్	గౌతమనంద

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	గౌతమనంద

అనంతపల్లి :

అన్నపూర్ణ	గౌతమనంద

పౌష్టికాహారాన్ని వినియోగించుకోండి

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

దేవరపల్లి : అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేసి దృఢమైన జాతిని తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.గురువారం మండలంలోని బంధపురం, రంగరాయకాలనీ, ఇందిరమ్మ కాలనీల్లోని 3 అంగన్‌వాడీ భవనాలను ఆయన ప్రారంభించారు. ప్రజలంతా అంగన్‌వాడీ సెంటర్లను వినియోగించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో మరిన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్ల భవనాలు ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీకాకుళపు వెంకట నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ ముళ్లపూడి వెంకట్రావు, సర్పంచ్ సుంకర యామిని, టీడీపీ నాయకులు తంగెళ్ల మునీశ్వరరావు, ఒరుగంటి వాసు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఒరుగంటి సుజాత, పీవో రత్నకుమారి పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

220 మందికి పింఛన్‌ల పంపిణీ

మండలాభివృద్ధి కార్యాలయంలో 220 మంది వృద్ధులు, వికలాంగులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పింఛన్లు పంపిణీ చేశారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చేలా అంతా అండగా ఉండాలని ఆయన కోరారు. ఏఎంసీ చైర్మన్ ముళ్లపూడి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వృద్ధులను, వికలాంగులను ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి, ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనరసింహరావు, ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, తహసీల్దార్ ఎ.రవికుమార్, టీడీపీ మండలాధ్యక్షుడు కొయ్యలమూడి చిన్నబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పామాయిల్‌కు మంచి భవిష్యత్ ఉంది..

ఫుడ్‌ఫ్యాక్ట్ నేషనల్ అగ్రి హెడ్ తిలారి శ్రీనివాసరావు

దేవరపల్లి : దేశంలో ఉత్పత్తి అవుతున్న పామాయిల్ అవసరాలకు సరిపోవడంలేదని ఫుడ్‌ఫ్యాక్ట్ నేషనల్ అగ్రి హెడ్ తిలారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం దేవరపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇతర దేశాల నుంచి 70వేల కోట్ల విలువైన పామాయిల్‌ను దేశం దిగుమతి చేసుకుంటుందన్నారు. దేశంలోని 18రాష్ట్రాల్లో ఆయిల్‌పాం పంటకు అనుకూలమైన భూములు ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వం గుర్తించి అవసరమైన సబ్సిడీలు అందిస్తోందన్నారు. 20 లక్షల హెక్టార్లలో ఆయిల్ పాం వేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించగా 3 లక్షల హెక్టార్లలో మాత్రమే ఈ పంట పండుతోందన్నారు. అన్నిరకాల అవకాశాలు, వసతులు ఉండి కూడా మన దేశంలో విస్తీర్ణం పెరగడం లేదన్నారు. కనీసం మద్దతు ధర లేకపోవడం మార్కెటింగ్ సదుపాయాలు తక్కువగా ఉండటం వల్లే విస్తీర్ణత పెరగడం లేదనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. ఆయిల్‌పాం తోటలతో పాటు కోకో వేయడానికి సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఫ్యాక్టరీ వద్ద ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రతి రైతుకు యూనిక్ కోడ్‌తో ఉన్న ఒకకార్డును ఇస్తామన్నారు. దాని ద్వారా రైతు వివరాలు ఆన్‌లైన్ అవుతాయని, దీని వల్ల ఎటువంటి మోసాలకు అవకాశం ఉండదన్నారు. ఇండియాలో పామాయిల్ వినియోగం పెరిగిపోతుందన్నారు. ప్రపంచంలో 42 దేశాల్లో పామాయిల్ తోటలు ఉన్నాయన్నారు. భారత దేశంలో ఆయిల్ పాంకు బంగారు భవిష్యత్ ఉందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఫుడ్ ఫ్యాక్ట్ పామాయిల్ ఫ్యాక్టరీ డీజీఎం రవీంద్రరావు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు


మందుల షాపును ప్రారంభిస్తున్న ఎంపీపీ వడ్లమూడి ప్రసాద్

జనరిక్ మందుల షాపు ప్రారంభం

ద్వారకాతిరుమల : ప్రతి ఒక్కరికీ మందులు తక్కువ ధరకు అందుబాటులో ఉండాలని జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేసినట్టు ఎంపీపీ వడ్లమూడి ప్రసాద్ అన్నారు. మండలంలోని ఎం.నాగులపల్లి గ్రామంలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పథకం ద్వారా జనరిక్ షాపును గురువారం ప్రారంభించారు. బడుగు, బలహీన వర్గాల వారికి ఆరోగ్యకరంగా ఉండేందుకు అనేక రకాలైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. జనరిక్ మందుల షాపుల ద్వారా తక్కువ రేట్లకు అన్ని మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తూంపాటి సుధీర్, దొరసానిపాడు ఎంపీటీసీ రాయపాటి సోమేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి గ్రామోత్సవం

ద్వారకా తిరుమల : ఏకాదశిని పురస్కరించుకుని వెంకటేశ్వస్వామి, అమ్మవార్లకు గురువారం రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా శ్రీస్వామి, అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలతో అలంకరించి తొళక్కం వాహనంపై ఊరేగించారు. ప్రత్యేక పూజలు చేసి, హారతులిచ్చారు. మంగళ వాయిద్యాలతో శ్రీస్వామి, అమ్మవార్లు గ్రామపురవీధుల్లో తిరుగాడారు. పురవీధుల్లో తిరుగాడుతున్న శ్రీస్వామి, అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తరించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథరావు పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై అవగాహన అవసరం

నల్లజర్ల : ప్రతి ఒక్కరూ తల్లిపాల విశిష్టతపై అవగాహన పెంచుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగాయమ్మ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు పిల్లల ఆరోగ్యం, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శాంతి, ప్రేమావతి, శివకుమారి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఏకేఆర్‌జీ విద్యార్థులు

నల్లజర్ల : ఏకేఆర్‌జీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఇన్‌స్పైర్ స్కాలర్‌కు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. దేవిన తేజశ్విని, పి.లీలాధన కొండ, విజయలక్ష్మి, ప్రణీత, శ్రావణి, పూజ స్కాలర్‌కు ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థులను చైర్మన్ చావా రామకృష్ణరావు అభినందించారు.

సొసైటీల్లో రికార్డుల పరిశీలన

ద్వారకా తిరుమల : మండలంలోని డీసీసీబీ బ్రాంచి పరిధిలోని సొసైటీల్లో రుణాలపై రికార్డులు పరిశీలిస్తున్నట్టు అసిస్టెంట్ రిజిస్ట్రార్ సేల్ అధికారి డీసీసీబీ(ఏలూరు) కె.నాగమోహనరావు తెలిపారు. పరిశీలనలో భాగంగా మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక సొసైటీలో, ద్వారకా తిరుమల ప్రాథమిక సొసైటీలో పరిశీలించినట్టు తెలిపారు. రుణాలపై లీగల్ యాక్షన్ కవరేజ్ 71 నోటీసులు జారీ, తదితర అంశాలను పరిశీలించినట్టు తెలిపారు. రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని తెలిపారు.

లిఫ్టు -5 ద్వారా నీరు విడుదల

గోపాలపురం :తాడిపూడి కాల్వలోని లిఫ్టు 5 ద్వారా గురువారం అధికారులు నీటిని విడుదల చేశారు. జలవనరుల శాఖ డీఈ శ్రీనివాసరావు బంధపురం వద్ద ఉన్న ఒక మోటార్ ద్వారా నీటిని విడుదల చేయడంతో దేవరపల్లి, బంధపురం, బుచ్చియ్యపాలెం, వెదుళ్ళగుంట, వాడాలగుంట గ్రామాల పొలాలకు నీరు చేరింది. అయితే కాల్వ పనులు సరిగా చేయకపోవడంతో నీరు బయటకు ప్రవహిస్తోందని కాల్వ గట్లను పునరుద్ధరించి నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేయాలని ఆయా గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ద్వారకా తిరుమల : సూర్యచంద్రరావుపేట వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. జాదులకుంట పంచాయతీ పరిధిలోని మలసానికుంటకు చెందిన కొండేపూడి నవీన్ మరో ఇద్దరితో కలిసి ద్విచక్రవాహనంపై భీమడోలు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గ మధ్యలో పంగిడిగూడెం పంచాయతీ పరిధిలోని సూర్యచంద్రరావుపేట వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో నవీన్‌కు, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల సహకారంతో 108 వాహనంలో వైద్య చికిత్సల నిమిత్తం ఏలూరు ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ ఐ.వీర్రాజు తెలిపారు.

ఎంఆర్ టీకాతో ఆరోగ్యకరమైన సమాజం

ద్వారకాతిరుమల : ఎంఆర్ టీకాల వల్ల ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని, అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి అన్నారు. మండలంలోని తిమ్మాపురంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలను గురువారం వేశారు. ఈ సందర్భంగా లక్ష్మీరమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలబాలికలు ఎంఆర్ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఎంఆర్ టీకా వేయించుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి కె.మేరీకేథరిన్, ఏఎన్ఎం పొన్నారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీపై ఎరువుల డీలర్లకు అవగాహన

ద్వారకా తిరుమల :ఎరువులు, పురుగు మందులు విక్రయించే డీలర్లు జీఎస్టీ చట్టం నిబంధనలకు లోబడి ఎరువులు విక్రయించాలని డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కె.రమేష్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో డీలర్లకు జీఎస్టీ చట్టంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణపై తెలిపారు. వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ మాట్లాడుతూ ఎరువులను ఈ-పోస్ మిషన్ ద్వారా అమ్మాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా పాత పద్ధతిలో విక్రయిస్తున్నట్టు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీలర్లు, సొసైటీ కార్యదర్శులు, ఏఈవో సిద్దయ్య పాల్గొన్నారు.

సాయి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల, సి.హెచ్.పోతేపల్లి, దేవినేనివారిగూడెంలోని సాయిబాబా ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలతో పాటు పూజలు నిర్వహించి, హారతులిచ్చారు. భక్తులు సాయిబాబాను దర్శించుకుని తరించారు.

సబ్‌ప్లాన్ నిధుల మళ్లింపు సిగ్గు చేటు

జంగారెడ్డిగూడెం : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఆయా సామాజిక వర్గాలు నివసించే ప్రాంతాల్లో ఖర్చు చేయకుండా ఇతర ప్రాంతాలకు మళ్ళించడం పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన జంగారెడ్డిగూడెంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు జంగారెడ్డిగూడెంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగమయ్యాయని దీనికి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గరగపర్రు ఘటన జరిగి 3నెలలు గడుస్తున్న నేటికీ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బండి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీతో సామాన్యులపైనా భారం



సభలో మాట్లాడుతున్న పట్టణ కార్యదర్శి ఏసుబాబు

జంగారెడ్డిగూడెం : జీఎస్టీ విధానం వల్ల ప్రజలపై మరింత భారం పడిందని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కెవి. రమణ అన్నారు. జీఎస్టీకి వ్యతిరేకంగా ఆగష్టు మొదటి వారంలో నిరసన, ప్రదర్శనలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లో గంపల శ్రీను అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ జీఎస్టీ విధానం వల్ల దేశంలో అన్ని వర్గాల ప్రజలను పన్నుల పరిధిలోకి తీసుకువచ్చి పన్నుల భారం పెంచారన్నారు. ఈ విధానాల వల్ల చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాలు దివాళా తీసి కార్పొరేట్ సంస్థలు దోచుకోవడానికి గేట్లు తీయడమేనన్నారు. దేశంలో వ్యాపారులు ప్రజలు వ్యతిరేకిస్తున్నా బీజేపీ ప్రభుత్వం బిల్లు తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ బిల్లు వల్ల కొన్ని రాష్ట్రాల్లో ప్రజల అవసరాల దృష్ట్యా కొన్ని వస్తువుల ధరల తగ్గించుకునే అవకాశం గతంలో ఉండేదని ఇప్పుడు ఏ రాష్ట్రంలో అటువంటి అవకాశం లేకుండా పోయిందన్నారు. సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి యు.ఏసుబాబు మాట్లాడుతూ జీఎస్టీ బిల్లు ద్వారా రైతులు ఉత్పత్తి చేసే ఆహార పంటలు ఉత్పత్తికి అవసరమయ్యే ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ పనిముట్లకు భారీగా పన్నులు విధించారన్నారు. రైతులపై ఈ విధంగా పన్నుల భారం మోపి అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజానీకం ఉద్యమించాలని అన్నారు. ఈ సభలో పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.భూషణం, ఎఐకెఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఎ.ధర్మారావు, గంపల వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రాయుడు

'ముద్రగడ' పాదయాత్రకు అనుమతివ్వాలి

జంగారెడ్డిగూడెం : ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈనెల 7వ తేదీన జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు అన్నారు. గురువారం జంగారెడ్డిగూడెంలో జరిగిన కాపు సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏలూరులో జరిగే ఈ కార్యక్రమానికి కాపు సోదరులంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాపులను బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ ముద్రగడ పాదయాత్ర తలపడితే దానిని అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ముద్రగడ పాదయాత్రను అనుమతించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాపు నాయకులు జెట్టి గురునాథరావు, నరిశే సోమేశ్వరరావు, అచ్యుత శ్రీనివాసరావు, జుంగా బాబ్జి, పాములపర్తి శ్రీనివాసరావు, చింతల నాని, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, టి.నరసాపురం కాపు నాయకులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నిరసన

జంగారెడ్డిగూడెం : చిన్న స్థాయి ప్రైవేటు విద్యా సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ పాఠశాలల చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఇ.భూషణం అన్నారు. పీడీఎస్‌యూ జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ స్కూల్ వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం దుర్మార్గమైన చట్టాలను అమలు చేస్తుందన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం అనుకూలమైన సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ పాఠశాలల చట్టం 2017 తీసుకువచ్చారన్నారు. నూతనంగా వచ్చే ఈ చట్టంతో ప్రతీ సంవత్సరం ఎవరి అనుమతి లేకుండా 12శాతం ఫీజులను పెంచుకోవడం, ఆటస్థలం నిబంధన ఎత్తివేయడం, విద్యార్థులకు ఉపాధ్యాయులకు హక్కులు లేకుండా చేయడం, చివరకు కోర్టులకు కూడా వెళ్ళకుండా ఈ చట్టం ద్వారా నిబంధనలు ఉంటాయన్నారు. ప్రభుత్వం అనుసరించే విద్యార్థి వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు నవీన్, ఆనంద్, రాజు, కుమార్ పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం హైస్కూల్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

15వ రోజుకు ఎంఆర్‌పీఎస్ దీక్షలు

జంగారెడ్డిగూడెం టౌన్ : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరుగుతున్న నిరసన దీక్షలు గురువారం 15వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్రనేత విస్సంపల్లి సిద్దు మాదిగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉషామెహ్రా కమిషన్ నియమించి సమస్యను పరిష్కరించమందని, కాని అర్టికల్ 341ని సవరించకుండా క్లాజ్ 3 యాడ్ చేయకుండా తాత్సారం చేయడం మాదిగలను నిర్లక్ష్యం చేయడమేనన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా కాలయాపన చేయడానికి కారణాలను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేకా ఈశ్వరయ్య, బీఎస్పీ జిల్లా కో-ఆర్డినేటర్ కలపాల రాజ్‌కుమార్, సుంద్రరావు సంఘీభావం తెలిపారు. దీక్షలో మండల ఉపాధ్యక్షుడు దిద్దే రాంబాబు, ఇ.వెంకటేశ్వరరావు, విజయ, ఎం.వెంకటేశ్వరరావు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, ఉప్పాటి ప్రసాద్, టి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గురు బోధ



ప్రతి పాఠాన్ని క్షుణ్ణంగా చదవాలి

గిరిభగవాన్ దాస్, ఎంఈవో, కుక్కునూరు

"విద్యార్థులు ప్రతి సబ్జెక్టులోని పాఠాలను క్షుణ్ణంగా చదవాలి. అప్పుడే పాఠంపై పూర్తి అవగాహన కలుగుతుంది. దీంతో పరీక్షల్లో ఎటువంటి ప్రశ్నలు వచ్చినా సులభం గా జవాబులు రాయగలరు. అలాగే పోటీ పరీక్షల్లోనూ మంచి ప్రతిభను కనబరిచే అవకాశం ఉంది. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు పాఠంపై పూర్తి అవగాహన వచ్చేలా బోధన చేస్తే విద్యార్థులకు మేలు జరుగుతుంది. విద్యార్థులు కూడా క్రమశిక్షణతో విద్య నభ్యసించాలి."

● కుక్కునూరు


అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

జంగారెడ్డిగూడెం : అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సమయస్ఫూర్తిగా వ్యవహరించినట్లయితే ఎటువంటి నష్టం జరగదని జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్ర అధికారి కె.శ్రీనివాసరావు సూచించారు. గురువారం పట్టణంలోని ఇండియన్ కాన్సెప్ట్ స్కూల్‌లో అగ్ని ప్రమాదాలు, నష్ట నివారణపై విద్యార్థులకు, స్కూల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలను ఉపయోగించే విధంగా ఆలోచించాలన్నారు. అక్కడ జరిగే నష్టాన్ని తగ్గించేందుకు ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎవి.శంకరరావు, సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు, యాజమాన్యం ఉన్నారు.

కుక్కునూరు/వేలేరుపాడు


గుండేటి వాగు బ్రిడ్జి వద్ద కోతకు గురైన రహదారి

ఆదమరిచారో అంతే..!

కుక్కునూరు : కుక్కునూరు-దాచారం గ్రామాల మధ్య రహదారి ప్రమాదరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు గుండేటివాగు ప్రమాదకరంగా ప్రవహించింది. లో లెవల్ బ్రిడ్జికి ఇరువైపులా వరదనీరు ప్రవహించింది. దీంతో బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న అప్రోచ్‌లకు, రహదారికి గండ్లు పడ్డాయి. ప్రస్తుతం కేవలం వాహనాలు వెళ్లేంత వరకే రహదారి ఉంది. ఏమాత్రం అదమరిచి ప్రయాణించినా గుంతలో పడి, ఆపై వాగులో పడి ప్రమాదానికి గురి కాక తప్పదు. మండలంలోని దాదాపు 15 గ్రామాల ప్రజలు, వేలేరుపాడు మండల ప్రజలు రహదారి మీదుగానే ప్రయాణిస్తుంటారు. రాత్రిపూట ప్రజలు ప్రయాణిస్తుంటారు. అలాగే ఇదే రహదారిపై పలు చోట్ల గోతులు ఏర్పడ్డాయి. కనీసం తాత్కాలిక మరమ్మత్తులైనా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	నిన్నుకోరి
,, స్క్రీన్-2	వైరస్
శ్రీ పద్మ	వాసుకి
శ్రీ రాజరాజేశ్వరి	గౌతమ్‌నంద

ఎమ్మెల్యే, డీఈవోలకు ధనకుమార్ కృతజ్ఞతలు

జంగారెడ్డిగూడెం టౌన్ : పేద, మధ్య తరగతి వర్గాల విద్యాభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయమని పేరంపేట ఎంపీటీసీ కెఎల్ఎన్.ధనకుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పేరంపేట ఎంపీయూపీ పాఠశాలను ఇటీవల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయ్యేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే పీతల సుజాతకు, డీఈవో గంగాభవానిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వర్గోన్నతి పొందిన సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె.భీమయ్య అధ్యక్షతన తొమ్మిదో తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బి.పూర్ణిమ, పివిఆర్.రాజ్యలక్ష్మి, ఎ.అనిల్‌కుమార్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలనకు 'కిడ్స్' చేయూత



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : పోలియో మహమ్మారిని ప్రపంచం నుంచి తరమి కొట్టడంలో రోటరీ అంతర్జాతీయంగా చేస్తున్న కృషి ఫలితమే కోట్లాది పిల్లలను పోలియో బారిన పడకుండా కాపాడగలిగిందని కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కోరా రేవతీరాణి అన్నారు. గురువారం రోటరీ జంగారెడ్డిగూడెం పోలియో స్కూల్ ఫండ్ కార్యక్రమం అధ్యక్షుడు చల్లారి మాణిక్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గత 4 సంవత్సరాలుగా తమ కిడ్స్ విద్యార్థులు పోలియో నిధి సేకరణలో రోటరీకి సహకరించడం బిల్‌గేట్స్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ ఈ మహత్తర లక్ష్యానికి రోటరీకి చేయూతనివ్వడం సంతోషంగా ఉందని రేవతీరాణి అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కెఎల్ఎన్.ధనకుమార్, కోశాధికారి ఎస్ఆర్ఎం.రెడ్డి పాల్గొన్నారు.



గురు బోధ



దండనకు బదులుగా
బహుమతులు ఇవ్వాలి
కెఎస్ఐ మధు శేఖర్, ఉపాధ్యాయుడు

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉండి మారుతున్న సమకాలీన సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యాబోధన కోసం పాటుపడాలి. విద్యార్థుల్లో అంతర్గత సామర్థ్యం వెలికి తీసేలా బోధన చేయాలి. జ్ఞాన నిర్మాణం పెంపొందించడంతో పాటు స్వీయ అభ్యాసనకు పాటుపడే విధంగా కృషి చేయాలి. విద్యార్థులకు దండనకు బదులుగా బహుమతులను అందించాలి. తరగతి గదిలో బోధన అభ్యసన ప్రక్రియ విద్యార్థిని ఆకర్షించేలా ఉండాలి. విద్యార్థి పట్ల ఉపాధ్యాయుడు స్నేహభావంతో మెలిగినట్టయితే సత్ఫలితాలను సాధించవచ్చు.

● కొవ్వూరు



ఆర్టీసీ సమాచారం..

● ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
● రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
● ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
● ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
● ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
● ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	నక్షత్రం
అనన్య	ఫిదా
చాగల్లు :	
వెంకటకృష్ణ	నక్షత్రం
వెంకట్రామా	ఫిదా



'శ్రావణ' కళ..!

కిటకిటలాడిన మార్కెట్.. దడ పుట్టించిన ధరలు



శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని కొవ్వూరు మార్కెట్ కిటకిటలాడింది. పత్రి, పూజా సామాగ్రి కొనుగోలుదారులతో మెయిన్ రోడ్డు రద్దీగా మారింది. ఖాళీగా ఉండే దుకాణాలు సైతం శ్రావణ శుక్రవారం సందర్భంగా కిటకిటలాడాయి. వ్యాపారులు ఇదే అదనుగా చేసుకుని పువ్వులు, పండ్లను అధిక ధరలకు విక్రయించడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆవేదన చెందారు. ఈ ధరలతో పండుగలు జరుపుకోలేమంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. పండుగ సమయాల్లో ధరలు నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- కొవ్వూరు టౌన్**

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

మునిసిపల్ చైర్‌పర్సన్ రాధారాణి

కొవ్వూరు : తల్లిపాలు శిశువులకు ఆరోగ్యం పెంపొందిస్తాయని మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవంలో భాగంగా స్థానిక 20 వ వార్డు యానాదికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో వైబీటీ సుందరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.



ధర్మవరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో రాధారాణితోపాటు కౌన్సిలర్ మద్దుల మేరీ రత్నకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధారాణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తప్పనిసరిగా తాగించాలన్నారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని 9 నెలల నుంచి 15 సంవత్సరాలు లోపు పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ తప్పసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో రెండవ సెక్టార్ సూపర్‌వైజర్ పి.కనకవల్లి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి..

ధర్మవరంలో.. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అందించడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెంపొందిస్తాయని ధర్మవరం సర్పంచ్ నీరూడు రాణి అన్నారు. మండలంలోని ధర్మవరంలో గురువారం 111వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణి ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాల విశిష్టతను వివరించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తహీనతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పాలు, గుడ్లను గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా వచ్చి భుజించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సీతామహాలక్ష్మి, సెక్టార్ సూపర్‌వైజర్ జేవీ.రమణ, తల్లులు, గర్భవతులు, బాలింతలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న రాధారాణి

అర్బన్ బ్యాంకు పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవం

కొవ్వూరు టౌన్ : ది కొవ్వూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందని ఎన్నికల అధికారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీఎస్‌వీఎస్ శివనాగరాజు తెలిపారు. పాలకవర్గం ఎన్నికలకు సంబంధించి గురువారం నామినేషన్‌ల ఉపసంహరణ కార్యక్రమం నిర్వహించారు. దాఖలు చేసిన 15మంది అభ్యర్థుల్లో నలుగురు ఉపసంహరించుకోవడంతో మిగిలిన 11మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తూ ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి శివనాగరాజు మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ పదవీ కాలం ముగుస్తున్నందున జిల్లా కలెక్టర్ నూతన పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారిగా నియమించారన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 నుంచి 13వ తేదీ వరకు వివిధ ప్రదేశాల్లో ఎన్నికల జాబితాలను ప్రచురించామన్నారు. 15న ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసి ఆగస్టు 1న నామినేషన్‌లు స్వీకరించామన్నారు. 11 నియోజకవర్గాలకు సంబంధించి 15 మంది దాఖలు చేయగా గురువారం నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్‌లు ఉపసంహరించుకోవడంతో 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించామని తెలిపారు. ఈనెల 5న ఎన్నికైన అభ్యర్థులంతా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నిక నిర్వహించి మెజార్టీ పద్ధతిలో ఎన్నుకుంటారన్నారు. నూతన పాలకవర్గం ఐదేళ్ల పాటు బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు.


ఏకగీవ్రంగా ఎన్నికైన అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గ సభ్యులు

పాలకవర్గ సభ్యులు వీరే.. పాయంపాటి చినబాబు చౌదరి, పెన్మత్స లక్ష్మీప్రసాదరావు, మద్దిపట్ల మురళీకృష్ణ, కుప్పాల ప్రసాదరావు, గ్రంధి వీరభద్రస్వామి, మద్దిపట్ల శివరామకృష్ణ, దాయన రామకృష్ణ, ఎం.శ్రీ వెంకట సత్యసుబ్రహ్మణ్య రంగ కృష్ణశాస్త్రి, మురుకొండ రమేష్, యాగంటి వీర శ్రీనివాసరావు, మరపల్లి రామకృష్ణమోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు.

సిలిండర్‌పై సబ్సిడీ కొనసాగించాలి

కొవ్వూరు : వంట గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ కొనసాగించాలని టీడీపీ జిల్లా కార్యదర్శి కేవీకే.రంగారావు కోరారు. వంట గ్యాస్ సిలిండర్‌పై ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని కేంద్రం కొనసాగించాలని సబ్సిడీ పూర్తిగా ఎత్తివేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల అనేక మంది పేద, మధ్య తరగతి ప్రజలు నష్టపోతున్నారన్నారు. పెద్ద నోట్లు రద్దు, జీఎస్‌టీ పన్ను ప్రవేశపెట్టడంతో మధ్య తరగతి ప్రజలే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయడంతో జిల్లా వాసులపై ప్రతీ నెలా రూ.18 కోట్లు భారం పడుతుందన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.


మహాలక్ష్మీ సహిత సుదర్శన యాగం నిర్వహిస్తున్న పండితులు

31 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు


ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్న సిబ్బంది

కొవ్వూరు : మీజిల్స్, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను కాపాడేందుకు ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ అందజేస్తుందని కౌన్సిలర్ నాయుడు వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం 12 వార్డు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ఎస్.ధర్మరాజు ఆధ్వర్యంలో 31మంది పిల్లలకు వ్యాక్సిన్ అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయుడు వెంకటేశ్వరరావు 9నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ అందించేందుకు అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు.

మహాలక్ష్మీ సహిత సుదర్శన యాగం

కొవ్వూరు టౌన్ : పట్టణంలోని గోష్పాద క్షేత్రంలో గాయత్రి ధ్యాన మందిరం వద్ద యనమండ్ర వేణుగోపాలశాస్త్రి ఆధ్వర్యంలో గురువారం మహాలక్ష్మీ సహిత సుదర్శన యాగం నిర్వహించారు. వంద హోమ కుండాల్లో వంద మంది దంపతులు, వేద పండితులతో ఈ యాగం ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, సుబ్బరాయచౌదరి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ లోకకల్యాణం కోసం ఈ యాగం నిర్వహిస్తున్నామన్నారు. దోర్భల ప్రభాకరశర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించండి

కొవ్వూరు : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగిన పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని కొవ్వూరు పీపీ యూనిట్ వైద్యుడు ఎస్.ధర్మరాజు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటి వరకు 999 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వ్యాక్సిన్ వేయించాలన్నారు. కొవ్వూరు పట్టణంలో 8,768 మంది పిల్లలకు ఇంకా వ్యాక్సిన్ వేయాల్సి ఉందన్నారు. సెప్టెంబర్ 8వరకు పది బృందాలు ద్వారా ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. మిజిల్స్, రూబెల్లా వ్యాధులు వైరస్ వల్ల వ్యాప్తి చెందుతాయని ఈ వ్యాధి సోకినట్లయితే జ్వరం, చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండడం, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా అందజేయాలన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

కొవ్వూరు : దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం పట్టణంలో ఐఎఫ్‌టీయు అనుబంధ సంఘాలైన గోదావరి, ఇసుక కార్మిక సంఘం, మోటారు వర్కర్స్ యూనియన్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఈనెల 6న జరిగే సదస్సును విజయవంతం చేయాలన్నారు. గరగపర్రు, ప్రకాశం జిల్లా దేవరపల్లి, అగిరిపల్లి, దళితులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు, కేపీ.సుబ్బారావు, ఎం.దుర్గాప్రసాద్, ఎ.రామారావు, నంబూరి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.



దాత సోమసుందరంతో కలిసి డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న ఎంపీపీ రమామణి

డిజిటల్ తరగతులు ప్రారంభం

చాగల్లు : మండలంలోని నెలటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో దాత యడ్లపల్లి సోమసుందరావు ఆర్థిక సహకారంతో సమకూర్చిన డిజిటల్ తరగతులను ఎంపీపీ కోడూరి రమామణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రమామణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోను ఆధునిక సాంకేతిక వసతులు కల్పించి మెరుగైన విద్యాబోధన జరిగేలా దాతలు సహకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యపై మోజు తగ్గించుకుని ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఊబా దుర్గ, ఉప సర్పంచ్ యండపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నందిగం శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కోడూరి ప్రసాద్, తాళ్ళూరి హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మనుగడకు మొక్కలే జీవనాధారం

పెరవలి రూరల్ : అజ్జరం గ్రామంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా గురువారం 400 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నల్లిమిల్లి నాగిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్బారెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు నగేష్, సురేష్‌రాజు, సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపుల వివరాలను ఆన్‌లైన్ చేయాలి

పెరవలి రూరల్ : మండల కేంద్రమైన పెరవలిలో గురువారం డ్వాక్రా కార్యాలయం వద్ద డ్వాక్రా యానిమేటర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఏపీఎం ఆలపాటి రామకృష్ణ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు డ్వాక్రా గ్రూపుల వివరాలను ఆన్‌లైన్ చేయాలని గ్రూపులు ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించే విధంగా మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని రకాల పథకాలు వారికి అందే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య లీడర్లు వి.హైమావతి, డి. సత్యవతి, సీసీలు కార్యాలయ సిబ్బంది, యానిమేటర్లు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు అందజేస్తాం

ఎమ్మెల్యే శేషారావు

ఉండ్రాజవరం : నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్‌లు అంద జేస్తున్నామని ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. గ్రామంలోని హైస్కూల్‌లో గురువారం పింఛన్‌లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్‌లు ఇస్తున్నామని, ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో అర్హులకు పింఛన్‌లు మంజూరు చేశామని అన్నారు. 14 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న పనులు తమ ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తి చేస్తున్నా మన్నారు. నియోజకవర్గంలో ఐదు కోట్ల రూపాయలతో గతంలో ఎన్నడూ లేని విధంగా పంత రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వీటిలో 2 కోట్లు స్పెషల్ డవలప్‌మెంట్ కింద ప్రభుత్వం అద నంగా మంజూరు చేసిందన్నారు. జడ్పీటీసీ కొమ్మట్లపల్లి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి పింఛన్‌లు అందజేస్తు న్నామన్నారు. ఎంపీపీ తొర్ల పాటి సర్వేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు ఇల్లు, పింఛన్‌లు అందజేస్తున్న ఘన త చంద్రబాబుదేనన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేయడానికి ఎమ్మెల్యే శేషారావు చేస్తున్న కృషిని కొనియాడారు. మండల టీడీపీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. ఎంపీడీవో బి.వీరా స్వామి మాట్లాడుతూ మండలంలోని 85 మంది విక లాంగులకు కొత్తగా పింఛన్‌లు మంజూరు చేశామ ని అన్నారు. మోర్తకు చెందిన పింఛన్‌దారులు ఎమ్మె ల్యే బూరుగుపల్లి శేషారావును సత్కరించారు. అనం తరం ఎమ్మెల్యే శేషారావు ప్రతీ లబ్ధిదారుని వద్దకు వెళ్లి కొత్తగా మంజూరయిన పింఛన్ సొమ్ముతో పాటు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాచమళ్ల శ్రీని వాస్, ఆచంట కృష్ణ, కాకర్ల జయరాజు, సూర్యనారాయణ, పి.శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు, పాల్గొన్నారు.



ఉండ్రాజవరంలో పింఛన్ల పంపిణీ సభలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే శేషారావు



పెరవలిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న నాయకులు

పెరవలి రూరల్ : అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్‌లు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని నిడదవోలు ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. పెరవలిలో గురువారం కొత్తగా మంజూరైన 276 పింఛన్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్‌లు అందించడం కోసం అన్ని విధాలా ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లి శిరీష, వైస్ ఎంపీపీ శిరిగినీడి శేషగిరిరావు, టీడీపీ జిల్లా నాయకులు బొడ్డు రామాంజనేయులు, మండల నాయకులు సలాది కృష్ణమూర్తి, శ్రీహరి, ఎంపీడీవో ఎస్వీవీ రాజేశ్వరరావు, తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు

రాగోలపల్లి(తాళ్ళపూడి) : భవిష్యత్తులో పిల్లలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తట్టు రూబెల్లా వ్యాక్సిన్ అమలులో వైద్య బృందాలతో పాటు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయా పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని రాగోలపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లో వ్యాక్సిన్ తీసుకోవడానికి భయపడుతున్న విద్యార్థులను బుజ్జగించి ఉపాధ్యాయులు దున్నా దుర్గారావు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పాఠశాలలో పూర్తి చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి శాతం అమలు చేసిన అనంతరం ప్రైవేటు పాఠశాలలో వ్యాక్సిన్ అమలు చేస్తామని వైద్యుడు కే.చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్ అమలు చేయడానికి ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటారన్నారు.

చాగల్లు : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలు వయస్సు కలిగిన పిల్లలందరికి తప్పనిసరిగా ఎంఆర్ టీకాలు వేయించాలని మండల వైద్యాధికారి పి.దేశాయ్‌నాథ్ వర్మ అన్నారు. గురువారం స్థానికంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పిల్లలకు వారి తల్లిదండ్రులకు టీకాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సిహెచ్‌వో ఎంవీ.ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ టి.విల్సన్‌బాబు పాల్గొన్నారు.



రాగోలపల్లిలో విద్యార్థినికి వ్యాక్సిన్ ఇప్పిస్తున్న ఉపాధ్యాయులు

పెరవలి రూరల్: పెరవలి పీహెచ్‌సీ పరిధిలో గల కాపవరం, నల్లాకులవారిపాలెం గ్రామాల్లో ఎనిమిది పాఠశాలల్లో చదువుతున్న 238 మంది విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశామని పెరవలి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్ఎస్ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

మలకపల్లి(తాళ్ళపూడి) : మాష్టారుగా పని చేసిన మంత్రి కావడంతో విద్యార్థులను ప్రోత్సహించడానికి నోట్ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలలకు అందజేస్తున్నారని ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి అన్నారు. మంత్రి కేఎస్. జవహర్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పార్టీ శ్రేణుల సహకారంతో నోట్ పుస్తకాలను సమకూర్చారని సర్పంచ్ గెడ్డం మునికుమారి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందన్నారు. దీంతో పాటు ఆయన సమకూర్చిన నోట్ పుస్తకాలను ఉచితంగా విద్యార్థికి ఐదు పుస్తకాలు వంతున అన్ని పాఠశాలల్లో అందజేస్తున్నామన్నారు. బుధవారం మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రబాబు అధ్యక్షతన విద్యార్థులకు ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ గెడ్డం కృష్ణవేణి నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఊపందుకున్న విక్రయాలు..!

లాభదాయకంగా 'డ్వాక్రా' నోడల్ కిరాణా వ్యాపారం

సభ్యులంతా ఆర్థికంగా ఎదగాలి : ఆర్ఆర్‌సీ ఏపీఎం

తాళ్ళపూడి : మహిళా చిన్న కిరాణా వర్తకుల పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోడల్ కిరాణా, జనరల్ స్టోర్‌ను సంఘ సభ్యులు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆర్ఆర్‌సీ ఏపీఎం మంగాయమ్మ అన్నారు. వెనుకబడిన మండలంగా గుర్తించిన తాళ్ళపూడిలో సుమారు 50మంది డ్వాక్రా సంఘంలో ఉంటూ కిరాణా వర్తకాన్ని నడుపుకుంటున్న మహిళలంతా సభ్యులుగా చేరి నోడల్ కిరాణా వర్తకాన్ని నడుపుతున్నారు. మండల పరిధిలో చుట్టుపక్కల గ్రామాల నుంచి డ్వాక్రా మహిళలు కొనుగోలు చేస్తున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన వర్తకం విక్రయాలు అంచెలంచెలుగా ఊపందుకున్నాయి. మార్కెట్‌లో కొనుగోలు చేసిన ధరల కంటే తక్కువ ధలరకు డ్వాక్రా సంఘాలకు విక్రయాలు జరుపుతున్నారు. నెలకు సుమారు ఐదు లక్షల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. అయితే షాపు మారుమూలగా ఉండడంతో ప్రజలకు తెలియడంలేదు. మెయిన్ రోడ్డులో గల ఐకేపీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన నోడల్ కిరాణా షాపును గుర్తించి అంతా సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కోరారు.



తాళ్ళపూడిలో విక్రయాలు ఊపందుకున్న మహిళా కిరాణా వర్తక సంఘం దుకాణం



గురుబోధ



విద్యార్థిని బాధ్యత గల పౌరునిగా తీర్చిదిద్దాలి

సానెపు వెంకటసుబ్బారావు,ఉపాధ్యాయుడు

‘ పుస్తకాల్లో ఉండే పాఠ్యాంశాలే కాకుండా సమాజం పట్ల బాధ్యత కలిగించే విషయాలను విద్యార్థులకు బోధించాలి. చదువుపట్ల ఆసక్తి కలిగించేందుకు కథల రూపంలో ఆదర్శంగా నిలిచిన మేధావుల జీవిత చరిత్రలను, వారు లక్ష్యాలను, సాధించడానికి చేసిన కఠోర శ్రమను వివరించి విద్యార్థుల్లో ప్రేరణ కలిగించాలి. విద్యార్థుల లక్ష్యసాధనకు ఉపాధ్యాయుల సహకారం తోడైతే విజయం తథ్యం. ’

● నిడదవోలు రూరల్

నేడు పింఛన్ల పంపిణీ

నిడదవోలు : నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద నూతనంగా మంజూరైన 156 పింఛన్లను 4వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభకు మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథిగా నిడదవోలు నియోజకవర్గ శాసన సభ్యులు బూరుగుపల్లి శేషారావు పాల్గొంటారని తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు : 83410 21222
నిడదవోలు రూరల్: 9491713669
పెరవలి : 9493448995
ఉండ్రాజవరం : 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	నక్షత్రం
గణపతి	గౌతమ్‌నంద
రాధాకృష్ణ	ఫిదా

అభివృద్ధికి ఆమడ దూరంలో....

● నిడదవోలు రైల్వే స్టేషన్ ● ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



నిడదవోలు రైల్వే స్టేషన్

నిడదవోలు : ముఖ్యమైన రైల్వే జంక్షన్స్‌లో నిడదవోలు రైల్వే స్టేషన్ ఒకటి. చైన్నయ్ హౌరా మెయిన్ లైన్‌లో ఉన్న నిడదవోలు రైల్వేస్టేషన్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నిడదవోలు జంక్షన్ బి.క్లాస్ స్టేషన్ జాబితాలో ఉన్నప్పటికీ పాలకుల, ఆధికారుల నిర్లక్ష్యం కారణంగా సాధారణ రైల్వేస్టేషన్ గానే నిలిచిపోయింది. స్టేషన్ నుంచి రైల్వే శాఖకు ఆదాయం బాగానే ఉన్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించడంలో అధికారులు విఫలమౌతున్నారనే అభియోగం ఉంది. పగటి పూట విశాఖపట్టణం నుంచి సికింద్రాబాద్ వెళ్లే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రాత్రి వేళ కాకినాడ నుంచి సికింద్రాబాద్ వెళ్లే కోకనాడ ఎక్స్‌ప్రెస్, ముంబాయి వెళ్లే లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు తాడేపల్లిగూడెం, రాజమండ్రి రైల్వే స్టేష న్‌లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. నిడదవోలు రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారనే అభిప్రాయం ప్రయాణికుల నుంచి వ్యక్తమవు తోంది. ప్రతి యేడాది రైల్వే బడ్జెట్ వస్తుందనగానే నిడదవోలు, భీమవరం డబుల్ లెన్ పనులు పూర్తి అయితే నిడదవోలు జంక్షన్ అభివృద్ధికి ముందడుగు పడుతుందని ఈ ప్రాంతవాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

‘వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి’



విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కె.తిలక్‌కుమార్

నిడదవోలు : విద్యుత్ వినియోగదారులకు వారంలో ఏడు రోజులు ఇరవై నాలుగు గంటలు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ డివిజినల్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్ అన్నారు. నిడదవోలు పట్టణంలోని గురువారం విద్యుత్ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డివిజినల్ ఇంజనీర్ కె.తిలక్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో 11కేవీ ఫీడర్స్ అయిన 174 ఫీడర్స్ వద్ద ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం గల మోడెమ్స్‌ను అమర్చామని, వీటి ద్వారా రోజు వారి విద్యుత్ సరఫరా, అంతరాయాల వివరాలను నిరంతరం మాస్టర్ కంప్యూటర్‌కు డేటాను పంపుతుందని, దీని ద్వారా విద్యుత్ సరఫరా ఒక రోజులో అంతరాయాలు లేకుండా ఎంత సేపు ఇవ్వగలమనే వివరాలను అధికారికంగా తెలుస్తుందని అన్నారు. అలాగే ప్రతీ శనివారం డివిజన్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల పరిధిలో సర్వీస్ నిమిత్తం కరెంటు నిలుపుదల చేసి పనులు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులంతా తమ సమస్యను 1912 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే సీజీఆర్ఎఫ్ ద్వారా విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకం ద్వారా డివిజన్ పరిధిలో సుమారు ఆరు కోట్ల రూపాయలతో అన్నదేవరపేట, మల్లవరం, ఆలమూరు, త్యాజంపూడి వద్ద 33 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం పనులు వేగ వంతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే ఇవోడీబీ ద్వారా సులభతరంగా విద్యుత్ కనెక్షన్ పొందేందుకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏడీఈ ఎమ్. రాజ్‌కుమార్, ఏఈ కమర్షియల్ పద్మశ్రీ, ఏఈ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నిడదవోలు : మున్సిపల్ పాఠశాలలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య అధ్యక్షుడు పి.సువర్ణరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ జి. కృష్ణమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య అధ్యక్షుడు పి. సువర్ణరాజు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులలో ఉన్న అంశాలను సవరించాలని అన్నారు. పురపాలక పాఠశాలల్లో ఉన్న ప్రాథమికోన్నత పాఠ శాలలకు అవసరమైన స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జనరల్ సెక్రటరీ పీవీవీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఎంఆర్‌తో ప్రాణాంతక వ్యాధులకు చెక్



విద్యార్థికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్న వైద్యుడు శ్రీకాంత్

కోరుమామిడి (నిడదవోలు రూరల్) : ప్రాణాంతకమైన మీజిల్స్ రూబెల్లా వ్యాధిని వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా నివారించవచ్చని వైద్యుడు శ్రీకాంత్ అన్నారు. తాడిమళ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, నిడదవోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుమామిడిలో బొబ్బాకృష్ణమూర్తి సత్యవతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను గురువారం విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రుబెల్లా ద్వారా నీటి కాసులు, శుక్లం, బుద్ధిమాధ్యం, వినికిడిలోపం, గుండె సంభంధిత జబ్బులు కలిగిన పిల్లలు జన్మిస్తాథ్నారు. వీటి నివారణకు ఆగష్టు ఒకటో తేదీ నుంచి సెప్టెంబరు ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల ప్రతీ పిల్లవాడికి ఆరోగ్య సిబ్బంది ఉచితంగా వేసే మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిడదవోలు లయన్స్ క్లబ్ కార్యవర్గసభ్యులు ఆరోగ్య , ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బోటు, లారీ యజమానులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలను అందజేస్తున్న పోలీసు, రెవెన్యూ అధికారులు

ప్రభుత్వ ధరలకే ఇసుక రవాణా చేయాలి

నిడదవోలు : ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పడవ, లారీ యజమానులు ఇసుక రవాణా చేయాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎమ్.బాలకృష్ణ, తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు అన్నారు. పటణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బోటు, లారీ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎమ్. బాలకృష్ణ, తహసీల్దార్ ఎమ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చి తంగా పాటించాలని, అధిక ధరలకు విక్రయాలు సాగితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సమిశ్రగూడెం ఎస్సై కె. నరేంద్ర, ఇసుక రవాణా చేసే బోటు, లారీల యజమానులు పాల్గొన్నారు.

మద్యం షాపును తొలగించాలి

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని సంతమార్కెట్‌లో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని కోరుతూ మహిళలు, చిన్న వ్యాపారులు ధార్న నిర్వహించారు. సంత మార్కెట్‌లో మద్యం షాపు ఏర్పాటు చేయడం వలన మహిళలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మద్యం షాపును తొలగించాలని లేకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

తల్లిపాలు శ్రేష్టమైనవి

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని టక్కరిబాబాపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత ఆవశ్యకత గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సీహెచ్ లక్ష్మి, షేక్ జరీనాబేగం, బీఎన్‌వీ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ 12వ వార్డు అధ్యక్షుడిగా రెహమాన్

నిడదవోలు : పట్టణంలోని 12వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా బషీర్ రెహమాన్ ఖురేషి, కార్యదర్శిగా ఆకుల శ్రీను, ట్రజరర్‌గా అబ్దుల్ మహీన్‌లను నియమించామని పట్టణ అధ్యక్షుడు మద్దిపాటి ఫణీంద్ర, కార్యదర్శి గాజుల రంగారావు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ వజీరుద్దీన్, పువ్వల రతీదేవి, ఉసురుమర్తి సరస్వతి, గోపిరెడ్డి శ్రీనివాస్, ముంగండి కృపానందం, పెంటపాటి ప్రసాద్, షేక్ చాన్‌బాషా, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



గురుబోధ



వెనుబడిన విద్యార్థులపై

ప్రత్యేక శ్రద్ధ

పుష్పరాజ్యం, ఎంఈవో, నరసాపురం

'చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. గత ఏడాది కంటే ఈసారి పదో తరగతి ఫలితాల్లో నూరుశాతం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనిలో భాగంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో గంట పాటు విద్యార్థులకు లెక్కలు, సైన్సు, ఇంగ్లీషు, హిందీ సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. దీని వల్ల పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. చదువుతో పాటు కొద్దిసేపు యోగా నేర్పిస్తున్నాం. దీని వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది.'

● నరసాపురం రూరల్

రుస్తుంబాద ఏరియా ఆస్పత్రి వైద్యుల నంబర్లు

కె.త్రిమూర్తులు, ఎంఎస్, ఈఎన్‌టీ	8008553505
కె.రాంబాబు, డెంటల్ సర్జన్,	9885406594
కె. సుచిత్ర, సివిల్ సర్జన్	9704929349
సి.గీతకుమారి, ఎంఎస్ జనరల్ సర్జన్,	9490433689
రత్నకుమారి, సివిల్ అసిస్టెంట్ సర్జన్	9912042513
సీహెచ్ పేర్రాజు, సివిల్ అసిస్టెంట్ సర్జన్	9652744879
ఎం. తేజశ్రీ, ఎంబీబీఎస్, సీనియర్ రెసిడెంట్,	9052301131
ఆర్. అనూష, ఎండి, చిన్నపిల్లల వైద్యులు	9676464624
సీహెచ్ శ్రీహర్ష, మత్తు వైద్యులు	9985799325

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	గౌతమ్‌నంద
రాజరాజేశ్వరి	మాయామాల్
కనకదుర్గ	ఫిదా

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఫిదా
శ్రీదేవి జానకి మినీ	గౌతమ్‌నంద

'శ్రావణ' సందడి

- కిటకిటలాడిన పువ్వుల దుకాణాలు
- అమ్మవారి ఆలయాలు ముస్తాబు

నరసాపురం : మార్కెట్‌లో గురువారం శ్రావణమాసం సందడి నెలకొంది. శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో మెయిన్‌రోడ్లు కిటకిటలాడాయి. స్టీమర్‌రోడ్ సెంటర్ నుంచి శివాలయం సెంటర్ వరకు పూజా సామగ్రిని తోపుడుబండ్ల ఉంచి విక్రయించారు. ఉదయం నుంచి మార్కెట్‌లో కొనుగో లుదారులతో సందడి కనిపించింది. రాత్రి పొద్దుపోయే వరకు రద్దీ తగ్గలేదు. బట్టలు, బంగారం, కిరాణ షాపుల్లోనూ రద్దీ కనిపించింది. చాలామంది మహిళలు వ్రతానికి వినియోగించే రూపులను కొనుగోలు చేసేందుకు జ్యూయలరీ షాపులకు విచ్చేశారు. దీంతో ఉదయం నుంచి బులియన్ బజార్ కిటకిటలాడింది. ఇటు ఫ్యాన్సీ షాపుల్లోనూ రద్దీ కనిపించింది. గాజులు, ఇతర అలంకరణ సామగ్రిని కొనుగోలు చేసేందుకు మహిళలు ఆసక్తి చూపారు. వస్త్ర దుకాణాల్లోనూ ఇదే సందడి. కొత్త చీరలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. ఇటు కిరాణా షాపుల వద్ద కూడా సందడి కనిపించింది. ఇక పండ్లు, పువ్వుల కొట్టు వద్ద కూడా రద్దీ కనిపించింది.

చుక్కలంటిన ధరలు... మరోవైపు పూజా సామగ్రి ధరలు చుక్కలంటాయి. పువ్వుల నుంచి పండ్ల వరకు అన్ని ధరల్ని ఒక్కసారిగా వ్యాపారులు పెంచేశారు. దీంతో రూ.100 పెడితే గాని పూజా సామగ్రి దొరకలేదు. అరటిపండ్లు కూడా డజను రూ. 60పైనే విక్రయించారు. జామ రూ. 5, బత్తాయి రూ. 10, యాపిల్ రూ. 30 చొప్పున విక్రయించారు.

అమ్మవారి ఆలయాలు ముస్తాబు

పట్టణ, మండలంలోని అన్ని అమ్మవారి ఆలయాలను ముస్తాబు చేశారు. ఇంట్లో పూజ అనంతరం మహిళలు అలయాలను సందర్శించడం పరిపాటి. పట్టణంలోని కనకదుర్గ, కొండాలమ్మ, గంటాలమ్మ, వనువులమ్మ, గోగుల మ్మ, పుంతలో ముసలమ్మ, దుర్గమ్మ ఆలయాలను సుందరం గా తీర్చిదిద్దారు. రాయపేటలోని కనకదుర్గ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు.



బండ్ల మీద విక్రయిస్తున్న పూజా సామగ్రి



అలంకరణలో అమ్మ వారి ఆలయం



పూలకొట్టు వద్ద కష్టమర్ల సందడి

ప్రతి విద్యార్థి విధిగా టీకా వేయించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్

నరసాపురం టౌన్ : ఎంఆర్ టీకాను విధిగా విద్యార్థులు చేయించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్ అన్నారు. గురువారం పట్టణంలోని కొత్తపల్లి సుబ్బారాయుడు హైస్కూల్లోని విద్యార్థులకు ఆయన వ్యాక్సిన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు, రెబెల్లా వ్యాధులను నివారించేందుకు ఈ టీకా ఎంతగానో ఉపయోగపడు తుంద న్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో అందరూ భాగ స్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి నాని, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో... లక్ష్మణేశ్వరం గ్రామంలో ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని జడ్పీటీసీ బాలం ప్రతాప్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్లు వేయించుకోవడం వల్ల ఎటువంటి అనరాలు లేవన్నారు. పిల్లల తల్లిదండ్రులు విధిగా 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలందిరికీ టీకాలు వేయించాలని కోరారు. వైద్య సిబ్బంది కూడా ఇంటింటికి వెళ్లి పిల్లలకు వ్యాక్సిన్లు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగులమండ ఉషారాణి, సుగుణరావు, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్ టీకాలను చేయిస్తున్న జడ్పీటీసీ బాలం ప్రతాప్



మాట్లాడుతున్న కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రమేష్‌బాబు

విద్యార్థులు ప్రత్యేకతను చాటాలి

నరసాపురం రూరల్ : ఉత్తమ మార్కులు సాధించి అందరిలో ప్రత్యేకతను పొందేందుకు ప్రతీ విద్యార్థి ప్రయత్నించాలని స్వర్ణాంధ్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.రమేష్‌బాబు అన్నారు. గురువారం ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని విద్యారులను ఉద్దేశించి ఆయన మాట్లా డారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే పాఠ్య పుస్తకాలతో పాటు కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచుకోవాలన్నారు. చైర్మన్ కొండవీటి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కీర్తికుమార్, కోశాధికారి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కుమార్, కె. బాలాజీ రెడ్డి, అధ్యాపకులు శ్యాంసన్, ప్రసాద్, కుమార్ పాల్గొన్నారు.

95 శాతం ఊడ్పులు పూర్తి

నరసాపురం టౌన్ : మండలంలో ఖరీఫ్ సాగు 95శాతం పూర్తయినట్టు ఏవో డాక్టర్ రహీమ్ తెలిపారు. 28 గ్రామాల్లో ఊడ్పులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఆలస్యంగా నాట్లు వేయడం వల్ల ఇంకా 200 ఎకరాల్లో ఊడ్పులు వేయాల్సి ఉందన్నారు. ఈనెలాఖరుకు నూరుశాతం ఊడ్పులు పూర్తవుతాయన్నారు. వర్షాల కారణంగా సాగుకు తెగుళ్ల సోకే ప్రమాదం ఉందన్నారు. ఆకుకు పురుగుపట్టడం, ఎర్రని మచ్చలు వంటి లక్షణాలు ఏర్పడితే తక్షణం అధికారులను సంప్రదించాలన్నారు.

బండి ముత్యాలమ్మ ఆలయ

ఈవోగా వీరభద్రరావు

మొగల్తూరు : ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయ ఈవోగా ఎం.మురళీ వెంకటవీరభద్రరావు గురువారం బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరలతో మాట్లాడుతూ ఆలయ అభివృ ద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా నన్నారు. ఆలయం వద్ద భక్తులకు మరిన్ని సదుపాయలు కల్పించడంతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక చింతన మరింత కలిగేలా ఆలయాన్ని తీర్చిదిద్దుతానన్నారు.



వీరభద్రరావు

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

మొగల్తూరు : వెనుక నుంచి వాహనం ఢీకొట్టి గాయాల పాలవ్వడానికి కారకుడైన కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి నట్టు ఎస్.ఐ కె.గురవయ్య తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం సీతారామపురానికి చెందిన జాలాది విక్టర్ జూలై 31వ తేదీన మోటార్ సైకిల్‌పై వెళుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్ర గాయలపాలయ్యాడు. నరసాపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిరాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

నేడు ఎమ్మెల్యే బండారు రాక

నరసాపురం టౌన్ : ఢిల్లీ పర్యటనలో మూడు రోజుల నుంచి ఉన్న ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు శుక్రవారం పట్టణానికి విచ్చేస్తున్నట్టు టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా తెలిపారు. ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలి

నరసాపురం టౌన్ : డ్వాక్రా సంఘాలు ప్రభుత్వం నుంచి రుణాలు తీసుకుని ఆర్థిక పరిపుష్టి సాధించాలని కమిషనర్ రమణ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా గ్రూపుల సభ్యులతో సమావేశం నిర్వహించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించా లన్నారు. కొత్తగా గ్రూపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి మహిళ తీసుకున్న రుణాన్ని సద్వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఫణికుమార్, ప్రసాద్, దేవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వైసీపీ పాదయాత్ర

నరసాపురం టౌన్ : 'అన్న వస్తున్నాడు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి వైసీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని పొన్నపల్లి వార్డులో పాదయాత్ర నిర్వహిస్తారని పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లిమిల్లి జోసఫ్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు నేతృత్వంలో ఈ యాత్ర కొనసా గుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, వైసీపీ ఎన్నికల హామీలను ప్రజలకు వివరిస్తా రన్నారు. తొలిరోజు చేపట్టే కార్యక్రమానికి పట్టణ వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.



ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన ఎమ్మెల్యే, తదితరులు

ఉపరాష్ట్రపతిని కలిసిన ఎమ్మెల్యే

నరసాపురం : ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యనాయుడిని ఢిల్లీలో గురువారం ఎంపీలు, ఎమ్మెల్యే మాధవనాయుడు మార్యదపూర్వకంగా కలిశారు. ఉప రాష్ట్రపతిని కలిసిన వారిలో ఎంపీలు తోట నర్సింహారావు, తోట సీతారామలక్ష్మి, గోకరాజు, డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పొత్తూరి రామరాజు ఉన్నారు.



గురు బోధ



విద్యతోపాటు జీకేపై దృష్టి పెట్టాలి

కె రమేష్‌బాబు,
ఆర్‌కె స్టడీ సెంటర్ డైరెక్టర్, పాలకొల్లు

"పోటీ ప్రపంచంలో విద్యతోపాటు జీకేపై దృష్టిపెట్టాలి. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు విజయ సాధనకు సరియైన ప్రణాళికను, సమయపాలనతో సిద్ధం కావాలి. ప్రతి రోజూ జనరల్ స్టడీస్‌పై దృష్టి సారించాలి. ఎప్పటికప్పుడు జరుగుతున్న సంఘటనలు ఆధారంగా నోట్ తయారు చేసుకుని రిఫర్ చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు."

● పాలకొల్లు అర్బన్

7న చంద్రగ్రహణం సందర్భంగా క్షీరారామం మూత

పాలకొల్లు అర్బన్: ఈ నెల 7వ తేదీ చంద్ర గ్రహణం సందర్భంగా క్షీరా రామ లింగేశ్వరస్వామి ఆలయాన్ని మూసి వేస్తామని ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. చంద్రగ్రహణం సోమవారం రాత్రి 10.48 నుంచి రాత్రి 12.52 గంటల వరకు ఉంటుందని సోమవారం ఉదయం 11 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తామని, తిరిగి 8వ తేదీన సంప్రోక్షణాది కార్యక్రమాలు అనంతరం ఉదయం 10 గంటల నుంచి భక్తుల దర్శనాలకు అవకాశం కల్పిస్తామని ఈవో తెలిపారు. చంద్ర గ్రహణం కారణంగా ఆలయంలో సోమవారం జరిగే కార్యక్రమాలు జరపబడవని ఈవో తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	పటేల్ సార్
శ్రీనివాసా డిజిటల్	శమంతకమణి
రంజని	దర్శకుడు
దాసరి మినీ	వాసుకి
మారుతి	నిన్ను కోరి



కుంగిన బీటీ రోడ్డు

నిర్మించిన ఏడాదికే కుంగింది..

సంగడిరేవు-కట్టుపాలెం బీటీ రోడ్డు దుస్థితి
పర్యవేక్షణ లేకేనంటున్న ప్రజలు

యలమంచిలి: పాలకొల్లు-దొడ్డిపట్ల ఆర్ అండ్ బి రహదారిలో సంగడిరేవు-కట్టుపాలెం మధ్యలో బీటీ రోడ్డు కుంగి, బీటలు వారి వాహనదారుల్ని భయకంపితుల్ని చేస్తోందని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. ఈ రోడ్డు నిర్మాణానికి కోట్లాది రూపాయిలు వెచ్చించారని నిధులు బూడిదలో పోసిన పన్నీరే అని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ రోడ్డు ప్రారంభించి పట్టుమని 10 నెలలైనా కాలేదని వాహనదారులకు కష్టాలు ప్రారంభమయ్యాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. దీనికంతటికీ నాణ్యతా లోపమే కారణమని అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు దృష్టి సారించి రోడ్డుకు శాశ్వత మరమ్మతు చర్యలు గైకొనాలని కట్టుపాలెం, మట్లపాలెం, సంగడిరేవు, చింతదిబ్బ, సీతమ్మ చెరువు, కాంభొట్లపాలెం, ఇలపకుర్రు, మట్లపాలెం, దొడ్డిపట్ల, అబ్బిరాజుపాలెం, బూరుగుపల్లి ఇంకా పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



అధికారుల పర్యవేక్షణేదీ?

కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్డు నిర్మించిన రోడ్డు 10 నెలలకే కుంగి, బీటలు వారడం శోచనీయం. నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ కరువవ డంతోనే నాణ్యతా లోపాలతో రోడ్లు నిర్మించి చేతులు దులుపుకున్నారు.

-కొల్లా వెంకట రత్నం, సీపీఎం నాయకుడు, దొడ్డిపట్ల



10 నెలలకే కుంగింది

అధికారుల అలసత్వం వల్ల రోడ్డు నిర్మాణంలో నాణ్యతతో చేపట్టకపోవడం వల్లే ఈ రోడ్డు కుంగి ంది. దీంతో రోడ్డుమీద ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉంది. ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి శాశ్వత చర్యలు చేపట్టాలి.

-జడ్డు బదరీ, రైతు, గుంపర్రు



ఆనందం నిలవలేదు

ఎన్నో ఏళ్ళకు రోడ్డు నిర్మించారన్న సంతోషం ఎంతోకాలం లేదు. రోడ్డు కుంగి పోవడం వల్ల రాత్రి వేళల్లో ఏ మాత్రం అప్రమత్తంగా లేకున్నా ఇబ్బంది పడాల్సిందే. రోడ్డు నిర్మాణం సమయంలో అధికారుల పర్యవేక్షణ ఉండి ఉంటే రోడ్డు నాణ్యతతో ఉండేది.

-కొండేటి భూపతి, స్థానికుడు, దొడ్డిపట్ల

వాడవాడలా చంద్రన్న రోడ్లే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే రామానాయుడు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

యలమంచిలి: మండలంలోని బాడవ గ్రామంలో ఎన్ఆర్‌జిఎస్ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు సీసీ రోడ్ల నిర్మాణాలకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఏనుగువానిలంక గ్రామంలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు సీసీ రోడ్లుకు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల శంకుస్థాపనన చేశారు. మరో రెండు పూర్తయిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాడవాడలా చంద్రన్న రోడ్లు వేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర విభజన జరిగిన 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నా పించన్ల పెంపు, రైతు రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బాడవ సర్పంచ్ రాయి రాధ ఆంజనేయులు, కొడవల్లి మోహనరావు, అడబాల నాగమణి, ఎంపీటీసీ చవ్వాకుల జ్యోతి, ఏనుగువానిలంక సర్పంచ్ పాలపర్తి కుమార రత్నం, టీడీపీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, గుబ్బల ఏడుకొండలు, చింతా సత్తిబాబు, ఎంపీపీ బొప్పన సుజాత, హరికిషోర్ (చిన్న), జడ్పీటీసీ బోణం నాని, ఏఎంసీ వైస్‌చైర్మన్ చిట్టూరి ఆంజనేయులు, మాతా రత్నంరాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతు క్షేత్రం సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి

రైతు చైతన్యానికే చంద్రన్న రైతు క్షేత్రాలు

పాలకొల్లు రూరల్: వ్యవసాయ సాగులో మెలకువలు తెలియజేసి రైతులను చైతన్యం చేసేందుకే ప్రభుత్వం చంద్రన్న రైతు క్షేత్రాలు ఏర్పాటు చేసిందని జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి అన్నారు. గురువారం గోరింటాడలో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమం సర్పంచ్ మండెల మధుమీనాక్షి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సాగులో రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు కృషి చేయాలన్నారు. 100 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న జింక్ సల్ఫేట్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడీఏ ఎల్‌బివి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు జీవన ఎరువులు వాడాలని తెలిపారు. అలాగే ఇతర యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు, వేపనూనె, పిండి వాడటం వల్ల ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఏవో ఇ సుజాత, ఎంపీటీసీ గుడాల సత్యవాణి, టీడీపీ మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, సొసైటీ ప్రెసిడెంట్ మండెల త్రిమూర్తులు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.



బివిఆర్‌ఎం బాలికల హైస్కూల్‌కు డెస్కులు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

రూ. లక్ష విలువైన డెస్కుల వితరణ

పాలకొల్లు అర్బన్: విద్యార్థినుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ బీవీఆర్‌ఎం బాలికల హైస్కూల్‌కు డెస్కులు అందజేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణ మూర్తి అన్నారు. గురువారం స్థానిక బీవీఆర్‌ఎం బాలికల హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన డెస్కుల పంపిణీ కార్యక్రమంలో చైర్మన్ నారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాలకు డెస్కులను అందజేశారు. ఈ సందర్భంగా వల్లభు మాట్లాడుతూ సుమారు రూ. లక్ష విలువైన డెస్కులను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, 19వ వార్డు కౌన్సిలర్ పద్మావతి, రోటరీ అధ్యక్షుడు మైగాపుల రాంబాబు, సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, ట్రెజరర్ జె కళ్యాణ్, డాక్టర్ ముచ్చర్ల సంజయ్, చందక రాము, కావలి నగేష్, కిరణ్‌గుప్త, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గాంధీ బొమ్మల సెంటర్‌లో నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

ముద్రగడ పాదయాత్రను విజయవంతం చేయండి..

కాపు ఉద్యమ నాయకుడు ముచ్చర్ల శ్రీరామ్

పాలకొల్లు టౌన్: ముద్రగడ పాదయాత్రను విజయవంతం చేయాలని కాపు ఉద్యమ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల శ్రీరామ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో కాపులకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముద్రగడ ప్రారంభిస్తున్న పాదయాత్రను విజయవంతం చేసేందుకు కాపులంతా కృషిచేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి కాపులకు బీసీ రిజర్వేషన్ అమలు చేసేంతవరకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా ముద్రగడ పాదయాత్ర కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాపు ఉద్యమ నాయకుడు వంగా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సవరించాలి'

పాలకొల్లు టౌన్: మున్సిపల్ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ సర్వీసు రూల్స్ సవరించి, పదోన్నతులు కల్పించాలని పట్టణ యూటీఎఫ్ కార్యదర్శి దువ్వాని యేసుబాబు, జనరల్ సెక్రటరీ పి రాజశేఖర్, ఎస్‌టీయు విక్రాంత్ విజయ్, మధుసూదనరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలను సమాంతర మీడియంలుగా కొనసాగించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్టు 17న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వ్యాప్త ధర్నా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు.



విశ్రాంత హైకోర్టు జడ్జి సీఐ సోమయాజులుకు వేద ఆశీర్వాధం ఇస్తున్న పండితులు

వేంకటేశ్వరస్వామికి కుంభాభిషేకం

మొగల్తూరు : స్థానిక కేతకిపుర సామ్రాజ్య కలియుగ భూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో మండపము సంప్రోక్షణ, స్వామివారికి మహాసంప్రోక్షణ కుంభాభిషేకములు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత మండపార్చనలు, మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణంను నరసాపురానికి చెందిన వేదపండితులు అంగర సత్యనారాయణ ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. విశ్రాంత హైకోర్టు జడ్జి సీవై సోమయాజులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనలో వేలాదిగా భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సొసైటీలో అవకతవకలు వాస్తవమే



విచారణ అధికారి ధర్మరాజు

మొగల్తూరు : పేరుపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన అవకతవకలు వాస్తవమేనని విచారణ అధికారి డి. ధర్మరాజు తెలిపారు. గురువారం పేరుపాలెం సహకార సంఘంలో విచారణ చేపట్టిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గతంలో విచారణ చేపట్టిన ఆనందరాజు నివేదికలో సొసైటీలో అవకతవకలు జరిగాయని వాటిని నిర్ధారించేందుకు ఇచ్చిన నివేదికపై కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రాథమిక విచారణ జరుపుతున్నామన్నారు. విచారణకు వస్తున్నానని తెలిసి కార్యదర్శి అందే రవికిషోర్ సెలవు పెట్టారని సదరు పత్రాన్ని అధ్యక్షుడుకి ఇవ్వకుండా ఉపాధ్యక్షుడికి ఇచ్చారన్నారు. ఆయన కూడా విచారణకు హాజరుకాకపోవడంతో ఉపాధ్యక్షుడికి, కార్యదర్శికి ఈనెల 5వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేస్తున్నట్టు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు గాంధీ

పదవీచ్యుతుడిని చేసినా పోరాటం చేస్తా

మొగల్తూరు : సొసైటీ అధ్యక్ష పదవి నుంచి తనను తొలగించినప్పటికీ డైరెక్టర్‌గా సంఘ కార్యకలాపాలపై పోరాటం చేస్తానని పేరుపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడు మేళం వెంకట నారాయణ (గాంధీ) తెలిపారు. గురువారం సొసైటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది మార్చిలో సంఘ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఈరోజు వరకూ కార్యదర్శి తనకు ఏవిధమైన రికార్డులు చూపలేదన్నారు. సొసైటీలో జరిగిన అవకతవకలపై ప్రశ్నిస్తే సభ్యులను లోబర్చుకుని చెక్కుపవర్ లేకుండా చేశారన్నారు. జిల్లా అధికారులను కలిసి విచారణ చేపట్టాలని కోరడంతో వారు ఆదేశించారని ఇంతలో పదిమంది సభ్యులను మభ్యపెట్టి తాను సమావేశాలు ఏర్పాటు చేయడం లేదని, రైతుల రుణాల విషయంలో స్పందించడం లేదని వడ్డీ రాయితీని, ఇన్సూరెన్స్ వర్తింప చేయడం లేదంటూ తనపై అవిశ్వాసం పెట్టాలని డిప్యూటీ రిజిస్ట్రార్‌ను కోరారన్నారు. దీంతో ఆయన ఈనెల 18వ తేదీన సంఘ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకడుగు వేసేది లేదన్నారు. సమావేశంలో రైతులు ఓసూరి రాంబాబు, సత్తినేని శ్రీనివాస్, వీరన్న, తోట సూర్యానారాయణ, మేళం వెంకట జనార్దనరావు, గుత్తుల శేషారావు, పొన్నమండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఏ క్షణాన కూలునో..

ప్రారంభం కాకుండానే లీక్

లేతమామిడితోట మంచినీటి పథకం తీరిది

యలమంచిలి: కొంతేరు గ్రామంలోని లేతమామిడితోటలో రూ. 38 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకం నిర్మాణం జరగగా ట్రయల్ రన్‌గా ట్యాంకుకు నీరు ఎక్కించగా ట్యాంకు కింది భాగం నుంచి నీరు కారుతుండటంతో భయభ్రాంతులకు గురయ్యామని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రక్షిత మంచినీటి పథకం ఇంకా ప్రారంభం కాలేదని, పరంజా కూడా తొలగించకుండానే అడుగు నుంచి ఏకధారగా నీరు కారుతోందన్నారు. అది ఎక్కడ కూలి ప్రాణ నష్టం జరుగుతుందోనని గగ్గోలు చెందుతున్నారు. నాణ్యతాలోపం వల్లే ఇలా జరుగుతోందని, లక్షలాది రూపాయల నిధులు బూడిదలో పోసిన పన్నీరే అని పలువురు విమర్శిస్తున్నారు. నీరు తోడుదామని ట్రయల్ వేస్తే ఫెయిల్ అవడం వల్ల సంబంధిత సిబ్బంది కూడా అవాక్కయ్యారని అంటున్నారు. కొంతేరు శివారు లేతమామిడితోటలో సుమారు 60 కుటుంబాల వారు జీవిస్తున్నారు. వారికి నీరు అందడం లేదని పాలకులు చేసిన కృషికి ఫలితం లేకుండా పోయిందని అంటున్నారు. ఇకనైనా సంబంధిత పంచాయతీ అధికారులు దృష్టి సారించి రక్షిత మంచినీటి పథకం కూలి ప్రాణ హాని కలుగకుండా చూడాలని కోరుతున్నారు.



లేతమామిడితోటలో నిర్మించిన ట్యాంకర్



నీరు కారకుండా చర్యలు తీసుకోండి

తాగునీటి సమస్య తీరుతుందని ఆశపడ్డాం. అయితే రక్షిత మంచినీటి పథకం ద్వారా నీరు కారుతుంటే భయం వేస్తోంది. తక్షణం అధికారులు చర్యలు తీసుకోవాలి.

- దాకే మరియమ్మ, లేతమామిడితోట

ప్రాణహాని కలగనివ్వద్దు

రక్షిత మంచినీటి పథకం ద్వారా ఏకాధాటిగా నీరు కారుతుంటే కూలిపోతుందనే భయం వేస్తోంది. ప్రాణహాని లేకుండా ట్యాంక్‌ను పటిష్టంగా నిర్మించి, పూర్తిస్థాయిలో తాగునీరు అందించాలి.

- రామలక్ష్మి, గృహిణి, లేతమామిడితోట



తెలుగుదేశం బలోపేతానికి కృషి చేయండి

- మీవెన్నంటే ఉంటాం.. సాయం అందిస్తాం..
- ఎమ్మెల్సీ అంగర

యలమంచిలి : పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. చించినాడలో ఉప సర్పంచ్ రుద్రరాజు సత్యనారాయణరాజు నేతృత్వంలో గురువారం సుమారు 50 మంది టీడీపీలో చేరారు. టీడీపీ మండల అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ చిట్టూరి సీతారామాంజనేయులు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ చించినాడ సీపీఎంకి కంచుకోటని తాను ఎమ్మెల్యే అయ్యాక ఈ గ్రామాభివృద్ధికి రూ. 3.56 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. అభివృద్ధిని గుర్తించిన మేరకే టీడీపీలో వీరంతా చేరడం అభినందనీయమన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాంధీభగవాన్‌రాజు, మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి, ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ సభ్యుడు బోణం నాని, పాలకొల్లు ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, నంబూరి రామకృష్ణ, చీరాల రంగారావు, రేపూరి పెద్దిరాజు, టీడీపీ నాయకుడు బోణం నర్సింహారావు, కర్నేన గౌరునాయుడు, ఎంపీటీసీల ఛాంబర్ అధ్యక్షుడు కొప్పినీడి సర్వేశ్వరరావు, మాతా రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలోకి చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్

క్రీడలతో ఆరోగ్యం, ఆనందం

ఎమ్మెల్యే రామానాయుడు

పాలకొల్లు టౌన్: ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. బుధవారం రాత్రి స్థానిక కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి బుద్ధావతారం రాజు, గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు ఆద్వర్యంలో ఇంటర్ క్లబ్ టెన్నిస్ టోర్నమెంట్ లీగ్ మ్యాచ్ నిర్వహించారు. డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సభలో డాక్టర్ నిమ్మల ముఖ్య అతిథి గా మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తున్న కాస్మో క్లబ్ యా జమాన్యాన్ని అభినందిస్తున్నానన్నారు. ఏఎంసీ చైర్మన్, క్లబ్ కార్యదర్శి గొట్టుముక్కల గాంధీభగవాన్ రాజు మాట్లాడుతూ పాలకొల్లు, నరసాపురం ఇంటర్నల్ క్లబ్ టోర్నమెంట్‌లు గతంలో జరిగాయని ఈ టోర్నమెంట్‌లు మరింతగా పెంచేందుకు పెద్దాపురం, భీమవరం తదితర ప్రాంతాల నుంచి క్రీడాకారులు రావడం తమకు మరింత ప్రోత్సాహకరంగా ఉందన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన క్రీడాకారుడు దవేజీ మాట్లాడుతూ అన్ని క్లబ్‌లు కలసి వస్తే టెన్నిస్ క్రీడకు మరింతగా వన్నె తేవచ్చునన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల విజేతలకు బహుమతులు అందజేశారు. పీవీఎస్ఎస్ఎన్ రాజు, కె.రామరాజు, క్షీరపురి ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ చైర్మన్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

విజేతలు వీరే..

బుధవారం రాత్రి జరిగిన జూనియర్స్ ఫైనల్ పోటీల్లో పి. వర్మ, టి. యశ్వంత్ (పాలకొల్లు) జట్టు పి.డేవిడ్, బి.దత్తు (నరసాపురం)జట్టు పై 6-2 స్కోర్‌తోను, అదేవిధంగా సీనియర్స్ ఫైనల్ పోటీల్లో డి.ఎస్. రాజు, పి. పద్మనాభుడు (భీమవరం) జట్టు జి.ఎస్.వి.ఆర్. సూర్యనారాయణరాజు, ఇ.ఎస్. కిరణ్ (పాలకొల్లు) జట్టుపై 6-4 స్కోర్‌తో విజయం సాధించారు.



జేసీకి స్థలాన్ని చూపిస్తున్న తహశీల్దార్

ఇంటి స్థలాలను పరిశీలించిన జేసీ

యలమంచిలి: దొడ్డిపట్ల పంచాయతీ పరిధిలో కుమ్మరపాలెం, దొడ్డిపట్లలోను లేఅవుట్ చేసిన ఇంటి స్థలాన్ని జేసీ పి. కోటేశ్వరరావు గురువారం పరిశీలించారు. దొడ్డిపట్లలో, కుమ్మరపాలెంలో స్థలాల్ని లెవి లింగ్ చేయించారని తహసీల్దార్ వి స్వామి నాయుడు జేసీకి వివరించారు. భవిష్యత్ అవసరాలు, కమ్యూనిటీ భవన నిర్మాణానికి అవసరమయ్యే స్థలాన్ని వదిలారా లేదా అని తహసీల్దార్‌ను జేసీ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ చేగొండి రవిశంకర్, సర్వేయర్ బాలకృష్ణ, వీఆర్వో శ్రీనివాస్ ఉన్నారు.

పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరి

ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి

పాలకొల్లు రూరల్: 9 నెలల నుంచి 15 ఏళ్ళ లోపు పిల్లలకు తప్పని సరిగా తట్టు, రూబెల్లా వ్యాక్సిన్లు వేయించాలని ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి కోరారు. గురువారం లంకల కోడేరు జడ్పీ హైస్కూల్లో శిబిరాన్ని ఎంపిపి ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ తాళ్ళూరి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఎం. సువిద్య, హెచ్ఎం ఐఎస్ఎన్‌రాజు, విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఎంపీటీసీ జోగయ్య, సామ్యేలు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎం, అంగన్‌వాడీ పాల్గొన్నారు.

రేపు జీలుగుమిల్లిలో ఎన్టీఆర్ మెగా వైద్య శిబిరం

జీలుగుమిల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఐదో తేది శనివారం ఎన్టీఆర్ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని మండల వైద్య మిత్ర సుజాత తెలిపారు. తాడేపల్లిగూడెం మదర్‌వన్నిని, ఏలూరు గుడ్ సమరిటన్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తారని తెలిపారు.

గురుబోధ



పాఠశాల ప్రారంభం నుంచే శ్రద్ధగా చదవాలి

యు. రఘురామ కిరణ్,
ఉపాధ్యాయుడు, పాత పట్టిసీమ

‘ ప్రతీ విద్యార్థి తరగతులు ప్రారంభమైన రోజు నుంచే శ్రద్ధగా చదువుకోవాలి. పాఠశాలలో చేప్పే పాఠాలను ఇంటి వద్ద టెస్టు పుస్తకాల సహాయంతో పూర్తిస్థాయిలో చదివినపుడే నూరుశాతం మార్కులు సాధించవచ్చు. ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధతో పాఠాలు బోధిస్తున్నారు. ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. కష్టపడి చదివితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. ’

● పోలవరం

టి.నర్సాపురం మండలం అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దార్	9491041454
ఎండీవో	9493742455
పంచాయతీ ఈవో పీఆర్డీ	9848993599
వ్యవసాయాధికారి	8500702028
వైద్యాధికారి	9985695455
ఉద్యానవన శాఖాధికారి	8187890437
పశువైద్యాధికారి	9951505099
ఎంఈవో	9491151516
పంచాయతీ రాజ్ ఏఈ	9912255723
గృహనిర్మాణ శాఖ, ఏఈ	7799722430
ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ	7032444669

హలో ‘ఆంధ్రజ్యోతి’

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

బుట్టాయగూడెం	: 9948177877
టి నర్సాపురం	: 9912690499
కొయ్యలగూడెం	: 9948997745
జీలుగుమిల్లి	: 8985603329
పోలవరం	: 9491714898

సినిమా గైడ్

పోలవరం :

గంగాభవాని	శమంతకమణి

కొయ్యలగూడెం :

మహాలక్ష్మి	డీజే
రామదుర్గ	మన్యం సూర్యుడు

రహదారికి మోక్షం కలిగేనా..?

● అర్థాంతరంగా పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్ ● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మీదుగా పి.రాజవరం వెళ్లే రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. రహదారి పనులు అర్థాంతరంగా నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి మంజూరైన నిధులు చాలవని కాంట్రాక్టర్ పనులు నిలిపి వేసి సుమారు మూడు నెలలు అవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మరో వైపు రహదారి పాడై కోదండరామాయలం, షిర్డీ సాయి ఆలయం, పంచాయతీ, గృహ నిర్మాణ కార్యాలయాల వద్ద మురుగునీరు నిలుచిపోతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


కోదండ రామాలయం వద్ద రహదారిపై నిలిచిన మురుగునీరు

ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

పోలవరం : రాష్ట్రంలో ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందని, టీడీపీ పోలవరం మండల అధ్యక్షుడు రత్తయ్య అన్నారు. పోలవరం ప్రాజెక్టు కుడి కాలువ నుంచి కొత్తూరు చెరువులోకి మోటార్ల ద్వారా నీటిని విడుదల చేశారు. రైతుల కోరిక మేరకు కొత్తూరు చెరువులోకి కుడి కాలువ నుంచి నీరు ఎత్తిపోసే విధంగా పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు సహకారంతో ప్రత్యేక మోటార్లు ఏర్పాటు చేసి వాటిని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుభాషిణి, ఎంపీపీ అరుణకుమారి, కుంచె దొరబాబు తదితరులు పాల్గొన్నారు.


కొత్తూరు చెరువులోకి నీరు విడుదల చేస్తున్న దృశ్యం

విద్యార్థిని కొట్టిన టీచర్

టి.నర్సాపురం : విద్యా బుద్ధులు నేర్పి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయురాలు విద్యార్థిని చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన రేపల్లే మోహనరావు, లక్ష్మి దంపతుల కుమారుడు శ్రీనివాసరావు గ్రామంలోని యూపీ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. బుధవారం పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీనివాసరావును పిలిచి రంగులను చూపించి చెప్పమని అడుగగా చెప్పనందుకు చెక్కతో మోచేతిపై, ఎడమ దవడపై కొట్టడంతో వాపు వచ్చింది. సాయంత్రం ఇంటికి వచ్చిన పిల్లవాడిని చూసిన తల్లిదండ్రులు తగిలిన దెబ్బలకు వైద్యం చేయించారు. అనంతరం గురువారం పాఠశాలకు వెళ్లి గ్రామస్తులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయురాలిని నిలదీశారు. దీంతో ఉపాధ్యాయురాలు మీకు చేతనైన పని చేసుకోండి అని దుర్భాషలాడటంతో వారు ఏమి చేయాలో తోచక మీడియాను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎంఈవో పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులతో చర్చించి ఇటువంటి చర్యలు పునారావృతం కాకుండా చూస్తానని సర్ది చెప్పి ఉపాధ్యాయురాలిని మందలించడంతో గొడవ సర్దుమణిగింది. అదే పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజన పథకం బియ్యం వంట చేసే వారు పాఠశాల నుంచి వారి ఇంటికి తీసుకువెళ్లినట్లు గుర్తించిన స్థానికులు ఎస్ఎంసీ ఛైర్మన్ తోట లక్ష్మినారాయణ దృష్టికి తీసుకురాగా వారిని పిలిచి ఎందుకు తీసుకువెళ్లారని ప్రశ్నించగా గతంలో హెచ్ఎంగా పని చేసి ఏపీగుంట పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు తానంకి శ్రీను తీసుకువెళ్లమన్నారని తెలిపారు.ఎస్ఎంసీ ఛైర్మన్ వారిని మందలించి బియ్యాన్ని తిరిగి తెప్పించి పాఠశాలలో పెట్టించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో వాడాల్సిన బియ్యం బయటకు తీసుకువెళ్లడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ సంఘటనపై ఎం ఈవో రామ్మూర్తిని వివరణ కోరగా బియ్యం తీసుకువెళ్లిన సంఘటన తనకు తెలియదని,పూర్తిగా విచారణ చేయాల్సి ఉందన్నారు.


కొట్టిన దెబ్బలను చూపిస్తున్న విద్యార్థి


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, గ్రామస్థులు

రోడ్డుకు మరమ్మతులు చేయండి

టి.నర్సాపురం : బొర్రంపాలెం రోడ్డు దుస్థితికి నిరసనగా గ్రామస్థులు, విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. బొర్రంపాలెం రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి బస్సులను ఆపి నిరసనను తెలియజేశారు. తిరుమలదేవి పేట నుంచి అడ్డ రోడ్డు వరకు ఉన్న రోడ్డు పూర్తిగా పాడైందని, దానికి మరమ్మతులు చేపట్టకుండా ఉండటం వలన ప్రమాదాలు జరగుతున్నాయని గ్రామస్థులు అన్నారు. అధికారులు, నాయకులు రోడ్డుకు మరమ్మత్తు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గరిటెలతో కంచాలపై కొడుతూ నిరసన తెలుపుతున్న దృశ్యం

కాపులను బీసీల్లో చేర్చాలి

పోలవరం : కాపులను బీసీల్లో చేర్చాలని పోలవరంలో కాపు నాయకులంతా గురువారం ఆకలి కేకలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు రోజులుగా పోలవరంలో రిలే దీక్షలు చేస్తున్న శిబిరంలో వారంతా కంచాలు, గరిటెలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా ముద్రగడకు అండగా ఉంటామని, కాపుల భావితరాల కోసం ముద్రగడ చేస్తున్న ఉద్యమానికి పూర్తి మద్దతు తెలియజేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాపు మండల అధ్యక్షుడు సిద్దం రామకృష్ణ, కొనకాల ప్రసాద్,తాటి మంగారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు కంటి పరీక్షలు

జీలుగుమిల్లి : వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం వద్ద ఏఎస్ చౌదరి నవభారత్ నేత్రాలయం ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యుడు ఇందుర్తి వీర్రాజు కంటి సమస్యలు తలెత్తినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆరుగురు విద్యార్థులకు కళ్లజోళ్లను ఉచితంగా అందజేశారు. ఇద్దరిని ఉన్నత వైద్య పరీక్షల కోసం విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవిఎస్.సుబ్రహ్మణ్యం, ఆస్పత్రి ఇన్‌చార్జి రాచకొండ నరసింహమూర్తి, సిబ్బంది సరోజిని, రాజేష్, జనార్ధన్ పాల్గొన్నారు. ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుచేయాలి

ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలి

బుట్టాయగూడెం : ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అందుగుల ఫ్రాన్సిస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుట్టాయగూడెంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 50 యూనిట్ల లోపు విద్యుత్‌ను వాడుకునే ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా విద్యుత్‌ను ఇస్తామని ప్రకటించినా నేటికీ అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం పేదలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రకటించి మూడు సంవత్సరాలు దాటుతున్నా అర్హులను గుర్తించే పనులు నేటికీ ప్రారంభం కాకపోవడం అధికారుల చిత్తశుద్ధిని తెలియ జేస్తోంద న్నారు. అధికారులు కావాలనే పథకానికి గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయలేదని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యంతో ఉచిత విద్యుత్ పథకం అమలు కాకపోవడం వలన పేదలు నెలకు 100 నుంచి 250 రూపాయల వరకు బిల్లులు చెల్లిస్తున్నారని తెలిపారు. అర్హులైన పేదలకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని మండల పరిషత్ సమావేశంలో తీర్మానం చేశామని, అధికారులు కూడా అంగీకారం తెలిపారని అన్నారు. పథకం అమలు కాకపోవడంపై విద్యుత్ అధికారులను అడిగినా రెవెన్యూవారి నుంచి జాబితా రాలేదని సమాధానం దాటవేస్తున్నారని వాపోయారు. గతంలో మండలంలో పని చేసిన ఎలక్ట్రికల్ ఏఈకి సమారు 1400 మంది దరఖాస్తులు ఇచ్చారని ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయో అధికారులకే తెలియాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్ ఏఈ దృష్టికి కూడా ఉచిత పథకం అమలు విషయాన్ని తీసుకువెళ్లామని ఫ్రాన్సిస్ తెలిపారు. మండలంలో ఎస్సీ, ఎస్టీలు సుమారు 30 వేల కుటుంబాల వరకు ఉన్నారని, ఎక్కువ మందికి పథకం అమలు జరగడం లేదని అన్నారు. అదేమని అడిగితే కుల ధృవీకరణ పత్రాలు రావల్సి ఉందని అధికారులు చెబుతున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్ పథకం అవుతుందని, తమకు ఉచిత విద్యుత్ వస్తుందని ఆశగా చూస్తున్న ఎస్సీ, ఎస్టీలకు నిరాశే మిగులుతోందని అన్నారు. ఇదే విషయాన్ని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈ రవిశంకర్ దృష్టికి తీసుకువెళ్లగా మండలంలో 3437 మందికి ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామని, 560 దరఖాస్తులు రెవెన్యూవారి వద్ద ఉన్నందున క్లియరెన్స్ వచ్చాక అమలు చేస్తామని తెలిపారు.

రేపు సర్వసభ్య సమావేశం

కొయ్యలగూడెం : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహిస్తామని ఎంపిడివో ఎం. రాజు తెలిపారు. సమావేశం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ సమావేశపు హాల్‌లో నిర్వహిస్తామన్నారు. ఎంపీపీ అయినపర్తి చందన అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చ జరుగుతుందని, సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

పౌష్టికాహారాన్ని వినియోగించుకోండి

అత్తిలి : అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ పూతినీడి శ్రీనివాసరావు అన్నారు. అత్తిలి సంత మార్కెట్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం గర్భిణులకు, బాలింతలకు అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు సీఎం అనేక మార్పులు తీసుకొస్తున్నారన్నారు.


పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు



ఆర్‌టీసీ సమాచారం

❖ విశాఖపట్టణం వెళ్లే సూపర్ లగ్జరీ - 9.15, 9.30 గంటలకు.
❖ తణుకు -బీహెచ్‌ఈఎల్ వెళ్లే సూపర్‌లగ్జరీ -రాత్రి 8.30, అదే విధంగా 9.00
❖ బీహెచ్‌ఈఎల్ వెళ్లే ఇంద్ర ఏసీ రాత్రి. 11.15
❖ తణుకు -విశాఖపట్టణం (సూపర్‌లగ్జరీ) ఉ.9.30
❖ తణుకు -బీహెచ్‌ఈఎల్ గరుడ ఏసీ రా. 9.50
❖ తణుకు -సింధనూరు వెళ్లే సూపర్ లగ్జరీ మధ్యాహ్నం 12.15
❖ తణుకు -తిరుపతి సూపర్ లగ్జరీ రాత్రి 6.45 గంటలకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9573299422
తణుకు అర్బన్	:	9966228918
తణుకు రూరల్	:	9666662909
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592



మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన పూలు, పండ్లు

మార్కెట్‌కు శ్రావణ శోభ..

భారీగా శ్రావణ శుక్రవారం పూజా సామగ్రి కొనుగోళ్లు - అధిక ధరలు వసూలు చేస్తున్నారని పలువురి ఆవేదన

తణుకు : శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని పట్టణంలో దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి పలువురు పత్రి, పండ్లు, పూల దుకాణాలు ఏర్పాటు చేయడంతో కొనుగోలు చేసేందుకు మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. గురువారం మధ్యాహ్నం నుంచే దుకాణాలు కళకళలాడాయి.. పూజా సామగ్రి ధరలు భారీగా పెరిగిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో మామిడి తోరణాల కట్ట రూ.15, అరటి ఆకులు కట్ట రూ.10, చామంతి పూలు వంద గ్రాములు 25 రూపాయలు, కలువపూవ్వులు పది రూ.10, నారింజ కాయ ఒక్కటి రూ.10, బత్తాయి కాయ ఒకటి రూ.10, యాపిల్ కాయలు కాయ ఒకటి రూ.30, మొక్కజొన్నపొత్తులు పొత్తు 3 రూ.10, ఎలక్కాయలు ఒకటి రూ.10, పత్రికట్ట రూ.10, మారేడు కాయ రూ.10, దానిమ్మ కాయ రూ.35, సీతాఫలం డజను వంద రూపాయల చొప్పున విక్రయాలు జరిగాయి.


పత్రిని కొనుగోలు చేస్తున్న మహిళలు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

అత్తిలి : ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాల అమలులో సీఎం చంద్రబాబు ఎప్పుడూ వెనక్కి తగ్గలేదని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మండలానికి కొత్తగా మంజూరైన 230 పింఛన్‌లను అత్తిలి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా సత్యనారాయణ, జడ్పీటీసీ మేడపాటి కృష్ణ కుమారి, తాళ్లూరి సరస్వతి, కందుల సత్యనారాయణ, మండలాధ్యక్షుడు అనాల ఆదినారాయణ, కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, దాసం బాబ్జి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు ఆధ్వర్యంలో..

తణుకు రూరల్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు అన్నారు. దువ్వలో సర్పంచ్ ధనాల లక్ష్మి అధ్యక్షన జరిగిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం అత్యధిక మందికి పింఛన్లు ఇస్తోందన్నారు. మళ్లీ ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు. కొత్తగా


లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మంజూరైన వృద్ధాప్య, వితంతు, వికలాంగు పింఛన్లు పంపిణీ చేశారు. దువ్వలో 64, కోనాలలో 17, మద్దాపురంలో 16 మంది లబ్ధిదారులకు ఇక్కడ పింఛన్లు అందజేశారు. అనంతరం దువ్వ నెం.3 ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఇక్కడ సేవలందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో దువ్వ సర్పంచ్ ధనాల లక్ష్మి, కోనాల సర్పంచ్ బూరుగుపల్లి ఆనంద్ రమేష్, ముద్దాపురం సర్పంచ్ ముళ్లపూడి శ్రీనివాస్, దువ్వ ఎంపీటీసీ పిండి హరినాథ్, కాసాని కుమారి, నాయకులు గిద్దా ధనరాజు, మద్దూరి కృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తల్లిపాలపై బాలింతలకు అవగాహన

తణుకు రూరల్ : పుట్టిన శిశువుకు గంటలోపే తల్లిపాలు పట్టాలని పెరవలి ప్రాజెక్టు సీడీపీవో బోళ్ల సుజాతరాణి అన్నారు. తణుకు మండలంలో పలు గ్రామాల్లో వివిధ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిపాల వల్ల శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఇది శిశువు మానసిక, శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షకురాలు ముప్పి


అవగాహన కల్పిస్తున్న సీడీపీవో సుజాత రాణి

డి అరుణ కుమారి, మర్రి స్వప్న, షేక్ సిలార్ బీబీ, ఎం.జ్యోతి, పి.మహాలక్ష్మి, కే.రత్నకుమారి, వరహాలు పాల్గొన్నారు.

700 మందికి ఎంఆర్ టీకా వేశాం : రవి

రేలంగి(ఇరగవరం) : రేలంగి పీహెచ్‌సీ పరిధిలో ఎంఆర్ టీకా 700 మందికి వేసినట్టు వైద్యుడు బంగారు రవి తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు టీకా వేయించాలన్నారు.రూబెల్లా, తట్టు వ్యాధులను పూర్తి స్థాయిలో అరికట్టవచ్చన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉమా మహేశ్వరరావు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మండపాక హైస్కూల్లో..

తణుకు రూరల్ : 9 నెలలు నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులకు తప్పకుండా ఎంఆర్ టీకా వేయించాలని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. గురువారం మండపాక జడ్పీ హైస్కూలు విద్యార్థులకు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి. వెంకట అప్పారావు, ఆరోగ్య సిబ్బంది లక్ష్మీభాయి, పి. సూర్యనారాయణ, వి.పద్మజ, బాల త్రిపురసుందరి, యల్లారమ్మ ట్రస్టు బోర్డు సభ్యుడు తీపర్తి సూరమ్మ, సోమేశ్వర స్వామి గుడి ట్రస్టీలు పెండ్యాల భాస్కరరావు, ఆత్మకూరి కేశవరావు పాల్గొన్నారు.

తణుకులో అమ్మ ఆస్పత్రి ప్రారంభం

తణుకు అర్బన్ : పట్టణంలో గురువారం మంత్రి పితాని సత్య నారాయణ అమ్మ ఆస్పత్రిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ, మునిసిపల్ మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, ఐఎంఏ అధ్యక్షుడు పి.కృష్ణారావు, ఆసుపత్రి వైద్యులు పి.కరుణ, పి.వెంకటరమణ పాల్గొన్నారు.

జాతీయ నాయకుల ఫొటోల ఆవిష్కరణ

తణుకు రూరల్ : పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి సహకరించడం అభినందనీయమని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. గురువారం దువ్వ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 15వ వార్డు సభ్యుడు కాకిరాముడు బహూకరించిన 14మంది జాతీయ నాయకుల ఫొటోలను ఆవిష్కరించారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు సిద్దాని పాపలింగేశ్వరరావు, పీవీ సుబ్బారాయుడు, కె.అరుణ అన్నపూర్ణను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనాలలక్ష్మి, ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి, ఎంపీడీవో రమణ, కోనాల సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

'అనంతబాబు ప్రకటనలు హాస్యాస్పదం'

అత్తిలి : టీడీపీ కార్యకర్తనని అడ్డాల అనంతబాబు చెప్పుకోవడం హాస్యాస్పదమని ఏఎంసీ మాజీ చైర్మన్ దాసం బాబ్జి అన్నారు. అత్తిలి టీడీపీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు అనాల ఆదినారాయణ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్రను చంద్రబాబు అడ్డుకుంటున్నారంటూ వరిగేడు సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన అనంతబాబు కాపులను నమ్మించడానికి ఆడుతున్న నాటకమన్నారు. వరిగేడు టీడీపీ నాయకుడు అడ్డాల శేషసాయిబాబు మాట్లాడుతూ ఒప్పందం మేరకే అనంతబాబు రాజీనామా చేశారే తప్ప కాపుల కోసం కాదన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన వావిలాల సరళాదేవి

తణుకు : సమాజాభివృద్ధికి ఎల్లవేళలా తపించే వ్యక్తి సరళాదేవి అని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం వావిలాల సరళాదేవి పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. స్పందన స్కూల్లో మానసిక విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పించారు. సరళాదేవి యూత్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులు రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తదానం చేసి ఆమెపై గౌరవాన్ని చూపించారు.


మొక్కను నాటుతున్న వావిలాల సరళాదేవి



గురు బోధ



విద్యా విధానంలో మార్పులు అవసరం

ఎస్‌ఏ అలీషా, యూటీఎఫ్ నాయకుడు

"మునిసిపల్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టవచ్చును. కాని దానికి సమాంతరంగా తెలుగు మీడియం కూడా కొనసాగించాలి. మునిసిపల్ స్కూల్లో చదివే విద్యార్థులు దాదాపు 90 శాతం మంది పేదవారే. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కసారిగా ఇంగ్లీష్ మీడియం పెట్టి తెలుగు మీడియం రద్దు చేయడం వల్ల పాఠశాలకు విద్యార్థులు రారు. మునిసిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలి, జీఓ 40లో ఉన్న అధికారాలను ఇవ్వాలి. పరస్పర బదిలీలు, స్పౌజ్ ఆధారిత బదిలీలను వెంటనే చేపట్టాలి. జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలి. జిల్లా యూనిట్‌గా గుర్తించినప్పుడు బదీలకు మునిసిపాలిటీ యూనిట్‌గా కాకుండా వార్డును యూనిట్‌గా గుర్తించాలి. ఆన్‌లైన్‌లో అంతర్ జిల్లాలకు బదిలీ కల్పించాలి. ఉపాధ్యాయుల ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకొనే సౌలభ్యాన్ని కల్పించాలి."

● తాడేపల్లిగూడెం అర్బన్



పాలసీని ప్రారంభిస్తున్న నాగబాబు

ఎస్‌బీఐ సంపూర్ణ క్యాన్సర్ సురక్ష పథకం

తాడేపల్లిగూడెం టౌన్ : దేశంలో క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోందని, పేదలు ఈ వ్యాధికి గురయినట్టయితే ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి ఉంటుందని బీజేపీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు అన్నారు. ఎస్‌బీఐ లైఫ్ ఇన్స్యూరెన్స్ నూతనంగా ప్రవేశపెట్టిన సంపూర్ణ క్యాన్సర్ సురక్ష పాలసీ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం స్థానికంగా నిర్వహించారు. ఎస్‌బీఐ లైఫ్ ట్రైనీ మేనేజర్ హరీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగబాబు, పిల్లల వైద్య నిపుణుడు పాయిల సత్యప్రసాద్ హాజరయ్యారు. ఆధునిక జీవన విధానంలో వచ్చిన మార్పులు, అలవాట్ల కారణంగా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు పెరుగుతుండడం విచారకరమన్నారు. ఎస్‌బీఐ లైఫ్ ప్రవేశపెట్టిన పాలసీ ద్వారా బాధిత కుటుంబాలు సాంత్వన పొందే అవకాశాలు ఉన్నాయన్నారు.

బయోమెట్రిక్ హాజరు ఉండాల్సిందే

ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి గంగా భవాని ఆదేశం

తాడేపల్లిగూడెం టౌన్ : ఉపాధ్యాయుల జీతాలతో ముడిపడి ఉన్న బయోమెట్రిక్ విధానంలో ప్రతి ఉపాధ్యాయుడు హాజరు వేయాలని జిల్లా విద్యాధికారి గంగాభవాని ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గూడెం డివిజన్ ఉప విద్యాధికారి కామర్స్ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన గూడెం డివిజన్‌లోని ప్రధానోపాధ్యాయుల సమావేశంలో డీఈవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరో తరగతి ప్రారంభం నుంచీ విద్యార్థులకు ఒకేషనల్ తరగతులు నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఏ, బీ, తదితర గ్రేడ్‌లలో కొనసాగుతున్న విద్యార్థులను ఉత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దడంతోపాటు అదే స్థాయిలో డీ1, డీ2 గ్రేడు విద్యార్థులను కూడా తీర్చిదిద్దే విధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం పాఠశాలలు ప్రారంభం కావడానికి ముందు ఒక గంటతోపాటు, సాయంత్రం కూడా అదనంగా మరో గంట సేపు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు తమ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలలను రెండు నెలలకు ఒకసారైనా విజిట్ చేసి, పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు కిచెన్ గార్డెన్ కల్చర్‌ను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు రెమిడియల్ తరగతులను నిర్వహించే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అని ఆమె స్పష్టం చేశారు. డీవైఈవో కామర్సు నాగేశ్వరరావు కిచెన్ గార్డెన్, సైకిళ్ల పంపిణీ, పుస్తకాల పంపిణీ తదితర విషయాలపై సమీక్షించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు హనుమ, వంగపండు నరసింహమూర్తి, విలియమ్స్, పాపారావు, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏఆర్కే మూర్తి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు తీసుకుంటున్న మధ్యాహ్న భోజనాన్ని డీఈవో గంగాభవాని పరిశీలించారు. భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న డీఈవో గంగాభవాని

కాపు నాయకుల ఆందోళన



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న కాపునాడు నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్ : రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని కాపునాడు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం స్థానిక పోలీస్ ఐలాండ్ వద్ద కంచాలను గరిటలతో వాయించే కార్యక్రమం నిర్వహించారు. సుమారు అరగంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాపు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మూడు సంవత్సరాల కాలయాపన చేస్తే పాదయాత్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళదామని ముద్రగడ పద్మనాభం చేపడితే ఆయన్ను అడ్డుకున్నారన్నారు. గతంతో పాదయాత్రలు చేసిన వారిని ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేదని నిలదీశారు. ఇలాంటి ఘటనలు చూస్తుంటే కాపులను పూర్తిగా అణగదొక్కేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారనేది స్పష్టంగా అర్ధమవుతోందని తెలిపారు. అనంతరం చంద్రబాబునాయుడు దిష్టి బొమ్మను తగలబెట్టేందుకు కాపు నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు కాపు నాడు నాయకులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ ఘటనతో కాపు నాయకులు ప్రభుత్వ విధానం, పోలీసుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర నాయకుడు నరిసే సోమేశ్వరరావు, పట్టణ కాపునాడు అధ్యక్షుడు మాకా శ్రీనివాస్, పట్టణ కాపుయువత అధ్యక్షుడు మారిశెట్టి అజయ్, నాయకులు అడబాల నారాయణమూర్తి, వీర్ల గోవింద్, కర్రి సీతారామయ్య, ఎగ్గిన గంగాధర్, ఆరాధ్యులు అప్పాజీ, ఉన్నమట్ల లోకేష్, మట్టా రాంబాబు, అడపా కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పోలీసులతో వాగ్వాదానికి దిగుతున్న కాపునాడు నాయకులు

మంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం

మునిసిపల్ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) ఏరియా ఆస్పత్రిలో అవినీతి జరుగుతుందంటూ తాను చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వానికి ఇబ్బంది కలుగుతుందంటూ మంత్రి మాణిక్యాలరావు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మునిసిపల్ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్ అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గూడెం నియోజకవర్గంలో మాణిక్యాలరావుకు ఎమ్మెల్యే టిక్కెట్టు ఇచ్చి పొరపాటు చేశారన్నారు. మంత్రి అయిన ఆయన నియోజకవర్గంలో మట్టి మాఫియా ఉందంటూ నియంత్రణ కోసం కమిటీ వేసి ప్రభుత్వాన్ని, పార్టీని అల్లరిపాలు చేశారని వైస్ చైర్మన్ తూర్పారబట్టారు. దందాలు చేస్తున్నానంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రసాద్ ఖండించారు. మూడు తరాల నుంచి తమ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. మంత్రి కోసం ఎన్నికల్లో ఎంపీ గంగరాజు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఆయనకు తగిన గౌరవం ఇవ్వడంలేదన్నారు. వాట్సప్‌లో డ్రెయిన్‌పై చిన్న సమస్య ఉందంటూ స్పందించిన మంత్రి ఏరియా ఆస్పత్రిలో అవినీతి జరుగుతుందంటే ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించారు. వియ్యంకుడు అయినందు వల్ల గట్టిం మాణిక్యాలరావుకు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా నియమించారని విమర్శించారు. విలేకర్ల సమావేశంలో పట్టణాధ్యక్షుడు తాటికాయల వీరన్న, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు బడుగు వెంకటేశ్వరరావు, పల్లి విక్రమ్, దొడ్డిగర్ల కృష్ణ, కొల్లి రమావతి, పెంటా రాజేశ్వరీ, కాకర్ల సుభద్రాదేవి, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ కిల్లాడి ప్రసాద్

నేడు టీడీపీ బూత్ కమిటీ సమావేశం

(తాడేపల్లిగూడెం - ఆంధ్రజ్యోతి) తాడేపల్లిగూడెం నియోజకవర్గ టీడీపీ బూత్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. గణేష్‌నగర్‌లోని మారిశెట్టి ఫంక్షన్ ప్లాజాలో సాయంత్రం 4గంటలకు నిర్వహించే సమావేశానికి రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్ హాజరుకానున్నారు. సమన్వయకర్త ఈలి నాని అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతారని టీడీపీ పట్టణాధ్యక్షుడు తాటికాయల వీరన్న తెలిపారు. బూత్ కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.





లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్న కౌన్సిలర్లు రాంపండు, శ్రీధర్

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 4వ వార్డు కౌన్సిలర్ పట్నాల రాంపండు, 19వ వార్డు కౌన్సిలర్ గొర్రెల శ్రీధర్ కోరారు. గురువారం నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా చంద్రబాబు చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల పేదలు ఎంతో లబ్ధి పొందుతున్నారన్నారు. చంద్రన్న బీమా వల్ల ప్రమాదంలో మృతి చెందితే రూ.5లక్షలు వర్తిస్తుందన్నారు. డ్వాక్రా సంఘాలకు రుణ మాఫీ, రైతు రుణమాఫీ చేసిన ఘనత బాబుకే దక్కుతుందన్నారు.

పాఠశాలల్లో తెలుగు మాద్యమాన్ని కొనసాగించాలి

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య వినతి

తాడేపల్లిగూడెం టౌన్ : పురపాలక పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో తెలుగు మాద్యమాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫెఫ్టో) సభ్యులు కోరారు. ఈమేరకు గురువారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలోని మేనేజర్‌కు సభ్యులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను వినతుల రూపంలో అందించారు. ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఉన్న అసంబద్ధాలను సవరించాలని, సర్వీస్ రూల్స్ నేటికి అమలులోకి రాని కారణంగా ప్రస్తుత పురపాలక సంఘాల్లోని ఏర్పడిన ఖాళీలకు పాత పద్ధతిలోనే పదోన్నతులు చేపట్టాలని, ఉన్నతీకరించిన పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పోస్టులు వెంటనే పదోన్నతుల ద్వారా పూరించాలన్నారు. అదేవిధంగా ప్రాధమిక పాఠశాలల్లో ఉన్న అవసరమైన స్కూల్ పోస్టులు మంజూరు చేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో టిఎస్‌రావు, నాగేశ్వరరావు, రామకృష్ణ, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌ షాపులపై సమాచారమివ్వండి : సీఐ మూర్తి

తాడేపల్లిగూడెం రూరల్‌ : పట్టణ, మండలాల పరిధిలో ఎక్కడైనా మద్యంను విక్రయించే బెల్టుషాపులు ఉంటే తక్షణమే తమకు సమాచారం ఇవ్వాలని సీఐ ఎంఆర్‌ఎల్‌ఎస్‌ఎస్‌. మూర్తి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫ్యాన్సీ, కిళ్లీ షాపులు, హోటల్స్‌ తదితర ప్రాంతాల్లో మద్యం విక్రయిస్తున్నట్టు ఇప్పటికే తమకు సమాచారం ఉందని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మొబైల్‌ మద్యం షాపులు వెలిశాయని అటువంటి వారు ఆ చర్యలు విరమించకుంటే వారిని శిక్షిస్తామని హెచ్చరించారు. 9440796611 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

వీటికెన్నాళ్లీ కారాగారం..

ప్రమాదాల్లో బంధీలైన వాహనాలు
పట్టించుకోని అధికారులు

తాడేపల్లిగూడెం రూరల్‌ : తప్పు చేసిన వారికి శిక్ష పడడం సహజం.. తప్పులు చేసిన వారికి శిక్షపడుతుందో లేదో తెలియదు కానీ.. ప్రమాదాల ఘటనల్లో దెబ్బతిన్న వాహనాలకు మాత్రం శిక్షలు తప్పడం లేదు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే. వాహనదారులు చేసిన తప్పులకు బందీలై తుప్పల చాటున కారాగారం అనుభవిస్తున్నాయి ఈ వాహనాలు.. పలు రోడ్డ ప్రమాదాలు, చోరీల్లో పట్టుబడ్డ వాహనాలను తీసుకొచ్చి పోలీసులు సబ్‌జైలు దగ్గరలో పడేశారు. ఇక ఆ తరువాత వీటిని పట్టించుకున్నవారే లేరు. దీంతో నాలుగు కాలాల పాటు దర్జాగా రోడ్లపై రయ్‌ రయ్‌ మంటూ తిరగాల్సిన వీటిని చెత్తకంటే దారుణంగా చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వీటిలో ఓ మోటారు సైకిల్‌ను అయితే కొందరు దుండగులు ముందర భాగం విరగ్గొట్టి వారి కావాలిసిన వస్తువులు దోచుకుపోయారు. కనీసం ఇనుప సామానం వారికి అమ్మినా ఎంతోకొంత ఆదాయం వచ్చేది కదా అని చూసిన వారు అనుకుంటున్నారు.



సబ్‌ జైలు వద్ద చెట్ల కింద చెదలు పడుతున్న వాహనాలు (ఇన్‌సెట్‌లో) ముందు చక్రం లేని మోటార్‌సైకిల్‌


రావికుంటలో ఇళ్లస్థలాలను హౌసింగ్‌ అధికారులతో కలసి పరిశీలిస్తున్న జేసీ కోటేశ్వరరావు

ఇళ్ల స్థలాల పరిశీలన

పెంటపాడు : మండలంలోని మౌంజీపాడు, ఆకుతీగల పాడు శివారయిన రావికుంట, బిళ్ళకుంట గ్రామాలలో గురు వారం జేసీ కోటేశ్వరరావు లబ్ధిదారులకు ఇచ్చే ఇళ్ళస్థలాల లెవె లింగ్‌ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం వి వరాలను హౌసింగ్‌ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ మధుసూదనరావు, హౌసింగ్‌ డీఈ విజయబాబు, గూడెం, పెంటపాడు హౌసింగ్‌ ఏఈలు రాంబాబు, నాగేంద్రప్రసాద్‌, సర్వేయర్‌ రామకృష్ణ, అధికా రులు జయరాజు, ప్రసాద్‌ పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న విశ్రాంత టీచర్‌ గోపాలరాజు

పేదలకు దాతలు సహకారం అందించాలి

పెంటపాడు : ఆపదలో ఉన్న పేదవారికి దాతలు సహకారం అందించాలని విశ్రాంత ఉపాధ్యాయుడు చింతలపాటి గోపాలరాజు అన్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన బల్లి పాటి సాయిప్రసాద్‌ మాట్లాడుతూ ఇప్పటివ రకు తన వైద్యం కోసం సుమారు రూ. 7 లక్షలు ఖర్చు అయ్యాయని, ఇక ఖర్చు చేసే దుకు తనవద్ద ఏమీ లేదని మాస్టారును ఆశ్రయించారు. గోపాలరాజు తన తల్లిదం డ్రులు సూరపురాజు, పుల్లమ్మ జ్ఞాపకార్థం గురువారం పెంటపాడులోని తన నివాసం వద్ద బాధితుడికి రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. విశ్రాంత హెచ్‌ఎం ఇల్లా వెంకటేశ్వరరావు, సత్తి వీరాంజనే యులు, కొండబాబు పాల్గొన్నారు.

ఇసుక నిల్వలు చేస్తే కఠిన చర్యలు

తహసీల్దార్‌ నాగమణి

తాడేపల్లిగూడెం రూరల్‌ : ఇసుక నిల్వలకు పాల్పడినా.. అధిక ధర లకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్‌ పాశం నాగమణి అన్నారు. గురువారం తహసీల్దార్‌ కార్యాలయంలో పోలీస్‌, ఇరిగేషన్‌ అధికారులు, వీఆర్‌వోలు, కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇసుక అక్రమ నిల్వల జీవో ప్రకారం ఇసుక నిల్వచేసినా, అధిక ధరలకు విక్రయించినా రెండేళ్ల జైలు శిక్ష, రూ.2 లక్షల వరకూ జరిమానా విధిస్తారని వివరించారు. సీజ్‌ చేసిన వాహనాలను కోర్టుకు అప్పగిస్తామని వాటిని కోర్టు వారి అనుమతి మేరకే పొందాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ధరల ప్రకారం తాడేపల్లిగూడెం, పరిసర ప్రాంతాల్లో ఇసుక విక్రయించే వారు ధరల పట్టికను అనుసరించే ఇసుక విక్రయాలు జరపాలని, లేదంటే శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ప్రభుత్వం వారు తడి ఇసుకను యూనిట్‌ రూ.1800, పొడి ఇసుకను రూ.2300లకు విక్రయించాలని ధరను నిర్ధారించారు. పడవల వారు కూడా తాము నిర్దేశించిన చోటే ఇసుక దింపాలని లేదంటే వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. అనంతరం సర్కిల్‌ ఇన్‌స్పెక్టర్‌ ఎంఆర్‌ఎల్‌ఎస్‌ఎస్‌ మూర్తి మాట్లాడుతూ సర్కిల్‌ పరిధిలో ఇసుకను అక్రమంగా నిల్వచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ, ఎస్‌ఐలు బి.శ్రీనివాస్‌, ఎం.సూర్య భగవాన్‌, ఇరిగేషన్‌ ఏఈ సూర్యనారాయణమూర్తి, కార్యదర్శులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్‌ నాగమణి

కులాల మధ్య చిచ్చుపెడుతోన్న సీఎం

మాలమహానాడు జిల్లా నాయకుడు సత్యకృష్ణ

తాడేపల్లిగూడెం అర్బన్‌ : తెలుగుజాతి పెద్ద అన్నగా చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబునాయుడు కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని మాలమహానాడు జిల్లా నాయకుడు గుంపులసత్యకృష్ణ ఆరోపించారు. గురువారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదమ్ముల్లాంటి మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. తాజాగా కాపులు, బీసీల మధ్య అదే తరహా ఎత్తుగడను అవలంభిస్తున్నారని ఎద్దేవ చేశారు. చంద్రబాబుకు బీసీలపై ప్రేమ ఉంటే బీసీ రిజర్వేషన్‌ తమిళనాడు తరహాలో 52శాతం చేయాలని డిమాండ్‌ చేశారు. ముద్రగడ పాదయాత్రను పదే పదే అడ్డుకోవడం చూస్తుంటే చంద్రబాబు మానసిక వ్యాధితో బాధపడుతున్నారేమో అని సందేహాన్ని ఆయన వ్యక్తం చేశారు. కమీషన్‌ పేరుతో కాలయాపన చేస్తే దళిత సం ఘాలు, కాపునాడు ఉద్యమానికి మద్దతుగా నిలుస్తుందన్నారు.

ఏరియా ఆసుపత్రిపై విమర్శలు చేయొద్దు

సూపరింటెండెంట్‌ శివప్రసాద్‌

తాడేపల్లిగూడెం అర్బన్‌ : తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అనేక వైద్యసేవలు అందిస్తూ జిల్లాలోని ఏలూరు, తణుకు ఆసుపత్రులకు దీటుగా పనిచేస్తూ ఎ1-గ్రేడ్‌లో ఉన్న ఆసుపత్రిపై విమర్శలు చేయడం తగదని ప్రభుత్వ వైద్యుల సంఘం తెలిపింది. స్థానికంగా ఏర్పాటు చే సిన సమావేశంలో సూపరింటెండెంట్‌ శివప్రసాద్‌ మాట్లా డుతూ తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో రోజుకు 400-500 వరకు రోగులు వస్తున్నారని, వారందరికి పరీక్షలు జరు గుతున్నాయని, 800-1000 వరకు రోగులకు రక్త విభాగంలో కావలసిన పరీక్షలు, ఆపరేషన్లు చేయాల్సిన రోగులకు రోజు కు 6-7కేసుల వరకు శస్త్రచికిత్సలు చేస్తున్నట్టు తెలిపారు. రక్త నిధి లేకపోవడం వల్ల, థైరాయిడ్‌ పరీక్షలు, క్యాన్సర్‌ నిర్ధారణ పరీక్షలు లేకపోవడం వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులకు కొంత ఇబ్బంది కలగడం జరుగుతుందన్నారు. ఏరియా ఆసుపత్రి అభివృద్ధి జరుగుతున్న సమయంలో విమర్శలు చేయడం వల్ల వైద్యులు, సిబ్బంది ఆత్మస్థైర్యం దెబ్బతినే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్త్‌ సిబ్బంది ర్యాలీ

తల్లిపాలే శ్రేయస్కరం

సర్పంచ్‌ సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్‌ : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సర్పంచ్‌ ముత్యాల సత్యనారాయణ అన్నారు. గురువారం జగన్నాథపురంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. దీన్ని అర్థం చేసుకుని నేటి తరం తల్లులు తమ పిల్లలకు వీలై నంత ఎక్కువగా పాలు ఇవ్వాలని సూచించారు. ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ సీహెచ్‌ దుర్గాభవాని మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు ఎంత అవసరమో తెలియజేస్తేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, హెల్త్‌ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్‌	ఫిదా
లక్ష్మీనారాయణ-1	వాసుకీ
లక్ష్మీనారాయణ-2	దువ్వాడ జగన్నాథం
శేషమహల్‌	నిన్నుకోరి
చలపతి	మాయామాల్‌
వెంకట్రామా	గౌతమ్‌నంద
శ్రీపద్మజ	దండుపాళ్యం-2

విద్యార్థులందరూ ఎంఆర్‌ టీకాలు వేయించుకోవాలి

ఎంఈవో శ్రీనివాస్‌

పెంటపాడు : విద్యార్థులందరూ ఎంఆర్‌ టీకాలు వేయించుకోవా లని ఎంఈవో శ్రీనివాస్‌ అన్నారు. గురువారం రావిపాడు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని ఎంఈవో పరిశీలిం చారు. పెంటపాడు పోస్టు బేసిక్‌ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌ తాడేపల్లి సూర్యచంద్రకుమారి, ఎంపీటీసీ మండల చాంబర్‌ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్‌, ఆసుపత్రి సలహా సంఘ చైర్మన్‌ దూడల పణికుమార్‌, హెచ్‌ఎం జి.విలియం, ఎంపీహెచ్‌వో శామ్యూల్‌ రాజు, లూదియమ్మ తదితరులు పాల్గొన్నారు.


రావిపాడులో టీకా వేయిస్తున్న ఎంఈవో శ్రీనివాస్‌

1445 మంది విద్యార్థులకు టీకాలు వేశాం

తాడేపల్లిగూడెం రూరల్‌ : వెంకట్రామన్నగూడెం పీహెచ్‌సీ పరిధిలో కడియద్ద, జగన్నపేట, వీరంపాలెం, పెదతాడేపల్లి పాఠశాలల్లోని 1445 మందికి టీకాలు వేసినట్టు వైద్యాధికారి కె. రవికుమార్‌ తెలిపారు. సీహెచ్‌వో ఉదయలక్ష్మి, ఆరోగ్య విస్తరణాధికారులు ఎస్‌కే ఖాన్‌సాహెబ్‌, టీవీ సత్యనారాయణ, ఆరోగ్యపర్య వేక్షకులు కె మోహనరావు పాల్గొన్నారు.

ఆరుగొలనులో ఆరుగురికి జరిమానా

తాడేపల్లిగూడెం రూరల్‌ : ఆరుగొలను గ్రామంలో బహిరంగ మలవిసర్జన చేస్తున్న ఆరుగురిని పంచాయతీ కార్యదర్శి నారాయణ గురువారం గుర్తించారు. వారి వద్ద నుంచి రూ.200 జరిమానా విధించడమే కాకుండా ఇకముందు ఇటువంటి చర్యలకు పాల్పడితే జైలు శిక్షకూడా ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మారతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ మలకా వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు.





వనమి అంటే వణికిపోతున్న రైతాంగం

కాళ్ళ : వనమి పేరు చెబితే చాలు రైతులు గడగడ వణికిపోతున్నారు. సాగులో ప్రతికూల పరిస్థితులు ఎదురవుతుండడంతో అల్లాడిపోతున్నారు.వనమి సాగు చెరువుల్లో సంక్షోభం తలెత్తి అధిక నష్టాలు వచ్చాయి. ఈ ఏడాది జూన్ నెలలో వనమి సాగు ప్రారంభించారు. అయితే సాగు మొదలైన నెల రోజుల్లోనే తెగుళ్ళు సంక్రమించడం, వాతావరణ మార్పుల కారణంగా చాలా వరకు పట్టుబడులు పట్టేశారు. ప్రస్తుతం రొయ్య సీడు ఒకటి 26 పైసలు చొప్పున విక్రయిస్తున్నారు. పైకి మాత్రం తీపినటి వనమి రొయ్య అని బోర్డులు పెట్టినా వాస్తవంగా చూస్తే ఉప్పునీటి రొయ్యసీడును డెల్టా ప్రాంతాల్లో ఎక్కువగా విక్రయిస్తున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన మత్స్యశాఖాధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. సరైన సీడు కాకపోవడం వల్ల సీడు 50 శాతం వరకు బతకడం లేదని రొయ్యరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జనవరిలో లాభాలు... జూన్‌లో నష్టాలు.

గడచిన జనవరి సాగులో 50 శాతం మంది రైతులు లాభాల బాటలో పయనించారు. అదే ఉత్సాహంతో జూన్ నెలలో రొయ్యల సాగు ప్రారంభిస్తే నష్టాలు వచ్చాయి. సాగు చేసి 20 నుంచి నెల రోజులు కావడంతో 150, 160 కౌంట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పెట్టుబడులు రాకపోవడంతో రైతులు నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. దీంతో జిల్లాలో కోట్లాది రూపాయల నష్టాల్లో రైతులు కూరుకుపోయారు.ఇకనైనా రొయ్య సీడ్‌పై అదికారులు దృష్టి పెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

గురు బోధ



విద్యార్థులు శ్రమిస్తేనే ఉన్నత స్థితి సాధ్యం

బి. గోపీమూర్తి, ఉపాధ్యాయుడు, పాలకోడేరు

"చిన్నప్పటి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ ముందుకు వెళ్ళినప్పుడే భవిష్యత్‌లో స్థిరపడతారు. చిన్న మొక్క ఎలాగైతే చిన్నప్పుడు వంగుతుందో అదే విధంగా చిన్నారులు పాఠశాలల్లో చెప్పిన పాఠాలను చెప్పినట్టుగా చదివినప్పుడే సబ్జెక్టుపై పట్టు చేజిక్కుతుంది. విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు ఎంత శ్రద్ధ చూపుతారో అదే విధంగా తల్లి దండ్రులు కూడా అంతే శ్రద్ధ చూపాలి. ఇంటికి వచ్చిన తరువాత పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఏమేమి పాఠాలు చెప్పారు అన్న విషయాలను విద్యార్థులతో ప్రతీ రోజూ చర్చిస్తూ హోంవర్క్ చేయించినప్పుడే విద్యార్థులు చదువులో ముందంజలో ఉండగలుగుతారు. అలా శ్రద్ధ తీసుకుంటూ విద్యార్థులను ముందుకు తీసుకువెళ్ళాలి."

● పాలకోడేరు

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఫిదా
విజయ మినీ ఏసీ	గౌతమ్ నందా
వెంకటలక్ష్మి	వాసుకి
సంగీత	దిగ్బంధన
శ్రీవెంకట గంగారత్నం	-----

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

గరగపర్రు దళితులకు మంత్రుల హామీ

పాలకోడేరు : గరగపర్రు దళితులకు ఇచ్చిన హామీలను ఇచ్చిన గడువు కంటే ముందుగానే అమలు చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. గరగపర్రు దళితులు ఆందోళన చేయడంతో 9రోజుల క్రితం రాష్ట్రమంత్రుల బృందం గరగపర్రు వచ్చి దళితులకు జరిగిన అన్యాయం పై స్పందించి దళితులకు కుటుంబానికి రూ.లక్ష ఇవ్వడంతోపాటు, గ్రామ సమస్యలు, అంబేద్కర్ విగ్రహం వివాదం పరిష్కారాన్ని చేపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున మంత్రుల హామీలను సత్వరమే అమలు చేయాలంటూ గ్రామానికి చెందిన దళితులు గురువారం ఛలో అమరావతి కార్యక్రమాన్ని చేపట్టారు. విజయవాడలోని మంత్రులు నక్కా ఆనందబాబును, పితాని సత్యనారాయణను కలుసుకుని జరుగుతున్న పరిస్థితిని వివరించారు.



అమరావతిలో మంత్రులు పితాని సత్యనారాయణ, నక్కా ఆనందబాబుతో గరగపర్రు దళిత నేతలు

ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర నాయకుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్, గునుపూడి బాబి, కోరం ముసలయ్య, సిరింగల వెంకటరత్నంలతో మంత్రులు మాట్లాడుతూ గరగపర్రు దళితులకు ఇచ్చిన హామీలను తాము మరువలేదని, గడువు 15రోజులకు పెట్టామని, ఆ గడువుకు ముందే ఏమైతే హామీలిచ్చామో అవన్నీ పరిష్కరిస్తామని వారికి తెలిపారు.



మోగల్లు గ్రామంలో మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను అందిస్తున్న వైద్యసిబ్బంది

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం

పాలకోడేరు : ఒకే టీకాతో రెండు వ్యాధులను దూరం చేసుకోవచ్చునని, ప్రతీఒక్కరూ మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ గులాబ్ రాజ్‌కుమార్ అన్నారు. మోగల్లు గ్రామంలో పాఠశాలల్లో వైద్యసిబ్బంది గురువారం విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలోని పాఠశాలల్లోని విద్యార్థులు 991 మందికి ఈ వ్యాక్సిన్‌ను ఆరోగ్యసిబ్బంది వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గులాబ్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో వ్యయం చేసి చిన్నారులకు రోగాలను దరిచేయనీయకుండా ఉంచేందుకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను పంపిణీ చేస్తోందన్నారు. ఈ వ్యాక్సిన్‌ను 9 నెలల నిండిన చిన్నారుల నుంచి 15సంవత్సరాల్లోపు విద్యార్థులకు వేస్తామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతీఒక్కరికి ఈ టీకా వేయించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో విజయ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్‌లు ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



పాలకోడేరులో తల్లిపాల ప్రాముఖ్యత పై ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, వైద్యసిబ్బంది

తల్లిపాలతోనే బిడ్డకు రక్ష

పాలకోడేరు : తల్లిపాలు బిడ్డకు ఎంతో రక్షణ కలిగిస్తాయని, బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టడం మరువవద్దని పీహెచ్‌ఎన్ పుష్పవతి అన్నారు. మండల కేంద్రమైన పాలకోడేరు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది, వైద్యసిబ్బంది పర్యవేక్షణలో తల్లిపాల ప్రాముఖ్యత పై గురువారం అవగాహన ర్యాలీని, సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌ఎన్ పుష్పవతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజలను ఆదుకునేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగా గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. అదే విధంగా చిన్నారులు ఆరోగ్యంగా ఉండేలా తల్లులు ప్రత్యేక పాత్ర వహించాలన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, తల్లిపాలు పట్టడం మరువవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం దయామని, అంగన్‌వాడీ సిబ్బంది వెంకటరమణ, శాంతకుమారి, ధనలక్ష్మి, కుమారి, అనంతలక్ష్మి, విమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

పశువ్యాధులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

తరటావ(ఆకివీడరూరల్) : తొలకరిలో పశువులకు ప్రమాదకరమైన గురక లేదా దొమ్మవ్యాధి ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ యేవెల్ తెలిపారు. తొలకరిలో మొలిచే తుంగ గడ్డి తినడం వలన ఈ వ్యాధి ప్రబలుతుందని, పశువు గొంతుకలో ఉన్న హెచ్‌ఎస్ అనే బ్యాక్టీరియా వలన కంఠం వాచిపోయి, నాలుక బయట పెట్టి సొంగ కారుస్తుంటుందని, పశువులకు జ్వరం వచ్చి మేత మేయవని తెలిపారు. ఈ వ్యాధి ప్రబలిన పశువు 48 గంటలలో మరణించే ప్రమాదం ఉందని, దీనికి ప్రభుత్వం టీకాలు అందజేస్తుందన్నారు. రైతులకు ఎటువంటి అనుమానం వచ్చినా వెంటనే గోపాల మిత్ర లేదా పశు వైద్యశాలలోని సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు

విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ

ఉండి: ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్టీల్‌ప్లేట్స్‌ను పంపిణీ చేసినట్లు ఉండి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు భూపతిరాజు హరినాథ్‌రాజు తెలిపారు. గురువారం ఉండి మండలం కోలమూరులోని పాఠశాలలోని విద్యార్థులకు ఈ కార్యక్రమం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం రవి మాట్లాడుతూ లయన్స్ చేపడుతున్న కార్యక్రమాలను వివరించి అభినందించారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరి అభిమానాన్ని చూరగొంటున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు స్టీల్‌ప్లేట్స్‌ను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలకు మరిన్ని కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు భూపతిరాజు హరినాథ్‌రాజు, కార్యదర్శి మహంకాళి, విజయమాష్టారు, లయన్స్ నరసరాజు, సుబ్బరాజు, సూర్యనారాయణరాజు, శ్రీహరి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



పాలకోడేరులో దోమల మందును పిచికారి చేస్తున్న పంచాయతీ సిబ్బంది

పాలకోడేరు : గ్రామంలో ఎటువంటి రోగాలు ప్రబలకుండా ఉండే విధంగా ముందస్తుగానే దోమల మందును పిచికారి చేస్తున్నట్లు పాలకోడేరు సర్పంచ్ గాదిరాజు చంద్రావతి తెలిపారు. మండల కేంద్రమైన పాలకోడేరులో ఇటీవల కురిసిన వర్షాలకు డ్రెయిన్లు పొంగి రహదారుల పై నీళ్లు నిలిచిపోయాయి. దీనికి తోడు ఈ వర్షపునీటికి దోమలు కూడా పెరిగిపోవడంతో గ్రామస్థులకు దోమల బెడద నుంచి విముక్తిని కలిగించే విధంగా పంచాయతీ సిబ్బంది దోమలమందును పిచికారీ చేయించారు. దీనిలో భాగంగా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోని అన్ని పేటల్లోని డ్రెయిన్లలో, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడరుతో పాటు దోమల మందును పిచికారి చేయించారు. ఈ పనులను కార్యదర్శి లక్ష్మి పర్యవేక్షించారు.

నేడు ఆకివీడు ఆర్యవైశ్య కల్యాణ మందిరంలో వేద పఠనం

ఆకివీడు: సర్వ జగత్తుకు మూలం వేదం. భారతీయ సంస్కృతిలో వేదాలు ఒకభాగం. అటువంటి వేద సారాన్ని శ్రావణమాసంలో ప్రజలకు-భక్తులకు తెలియజేసేందుకు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమందిరంలో సాయంత్రం వేద పఠనం నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు కొల్లిపర లక్ష్మణ రావు గురువారం మీడియాకు తెలిపారు. ద్వాదశి శ్రావణ శుక్రవారం పుణ్యదినాన్ని పురస్కరించుకుని భక్తులు హాజరై వేద పఠనం తిలకించి పునీతులు కావాలన్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు

నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు





కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.430=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.350=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.310=00
రూప్‌చంద్	రూ. 85=00	60 కౌంట్	రూ.260=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.240=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.230=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.220=00
ఫంగస్	రూ. 59-00	100 కౌంట్	రూ.210=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

స్వచ్ఛందంగా రోడ్డు నిర్మాణం



చినమిల్లిపాడులో తామే రోడ్డు వేసుకుంటున్న గ్రామస్థులు

చినిమిల్లిపాడు (ఆకివీడురూరల్) : కాళ్ళరిగేలా పంచాయితీ పాలకులు చుట్టూ తిరిగారు... న్యాయం చేయమని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారు... ప్రజావాణిలో ఏలూరు కలెక్టరేట్‌లో, ఆకివీడు మండల రెవెన్యూ కార్యాలయంలో అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేశారు. ఎవరూ కనకరించలేదు... కనీసం బాధ్యతను నిర్వర్తించలేదు. దీంతో వారు విసిగి పోయారు..తమ ఖర్మ అనుకుని ఊరుకోలేదు...! తమకు తామే డబ్బును పోగుచేసుకుని శ్రమదానంతో రహదారిని నిర్మించుకుంటున్నారు. ఆకివీడు మండలం కొల్లేరు తీర ప్రాంతం చినిమిల్లి పాడు గ్రామంలోని గ్రామస్థుల ఆవేదన ఇది. గ్రామంలోని సీసీ రహదారి నుంచి కాలనీలోనికి సుమారు 500 మీటర్ల రహదారి ఉంది. వర్షం కురిసిందా కాలు బయట పెట్టలేరు. అంతా బురద మయం. ఆ ప్రాంత వాసులందరూ కలిసి రహదారిని నిర్మించాలని పంచాయితీ కార్యాలయం చుట్టూ తిరిగామని, వీధి ఆక్రమణలకు గురైందని అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టరు కార్యాలయంలో సైతం ఫిర్యాదు చేశామని అయినా అధికారులు, పాలకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. దీంతో చేసేది లేక రోడ్డుకిరువైపులా నివసిస్తున్నవారు కుటుంబానికి కొంత సొమ్ము సొంతంగా పోగుచేసి రహదారి నిర్మించుకుం టున్నామని తెలిపారు. రహదారి బురదమయంగా మారడం వలన పిల్లలను ఎత్తుకుని తీసుకుని వస్తున్నామని, ఆరోగ్యం సక్రమంగా లేకపోతే ఈ రహదారులు వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. మోటారు సైకిళ్ళు వెళ్ళడం లేదని సీసీ రహదారి వద్ద వాటిని పెట్టుకుంటే రక్షణ ఉండటంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు పంచాయితీ పాలకులకు, అధికారులకు పట్టడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు పెట్టిన బోర్డు ఒక్క రోజులోనే మాయం

● ఆకివీడు దేవాదాయ భూమి వ్యవహారంలో కొనసాగుతున్న వివాదం
● హైకోర్టు స్టే ఇచ్చిందంటున్న అధికారులు



అధికారులు స్వాధీనం చేసుకున్న చెరువు

ఆకివీడు: దేవాదాయశాఖ అధికారులు ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు ఆకివీడులో ఆక్రమంగా సాగు చేస్తున్న ఆక్వా చెరువు భూమిని బుధవారం స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చేసిన విషయం విదితమే. అయితే రాత్రికి రాత్రే ఆక్రమసాగుదారులు అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించారు. ఆంధ్రజ్యోతి స్వయంగా ఈ విషయం తెలుసుకుని వెళ్లి పరిశీలించగా ఆ భూమిలో అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు ఆనవాలు కూడా లేకుండా చేసిన విషయం బయటపడింది. దీనిపై దేవాదాయశాఖ అధికారులను ప్రశ్నించగా ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం అమలు చేశామన్నారు. అంతే కాకుండా హైకోర్టులో కేవియట్ పిటిషన్ కూడా వేశామని, దీనిప్రకారం ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించినా ముందస్తు ఉత్తర్వులు దేవదాయశాఖ అధికారులకు తెలియకుండా ఇవ్వడానికి వీలులేదని తెలిపారు. ఆక్రమణదారుడు ఈ నెల 1న హైకోర్టులో భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇచ్చిన ఆర్డరు రద్దుచేయాలని స్టే వేయడంతో వారికి అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. దీంతో వారు బోర్డు తొలగించి ఉంటారని, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ వేచి చూడాల్సి ఉందని అధికారులు అంటున్నారు.

జాతీయ సదస్సుకు రంగరాజు ఎంపిక

ఉండి: ఈనెల 5,6 తేదీలలో గన్నవరంలో సెయింట్ జాన్స్ పాఠశాలలో జరిగే జాతీయ సదస్సుకు ఉండి మండలం చెరుకువాడకు చెందిన ఉపాధ్యాయుడు జి రంగరాజు ఎంపికయ్యారు. ఈ సదస్సులో తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో సెమినార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలుగు విభాగంలో ఆధునిక సాహిత్యంలో సామాజిక పరివర్తన తీసికొచ్చిన నాటకాలు అనే వ్యాసం పత్రసమర్పణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



ఇమ్మాన్యుయల్ చిల్డ్రన్ హోమ్‌లో విద్యార్థుల మధ్య కేక్ కట్‌చేస్తున్న వ్యవస్థాపకుడు ప్రసాద్‌రాజు

విద్యార్థులకు పౌష్టికాహారం..

ఆకివీడు: విద్యార్థులు కష్టపడి చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లయన్స్ సభ్యులు అన్నారు. ఇమ్మాన్యుయల్ చిల్డ్రన్ హోమ్‌లో (హోలీ టెంపుల్) ఆకివీడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందజేశారు. ప్రాతాళ్లమెరకకు చెందిన విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్టు అధినేత వి.శివవర్మ సోదరి విజయలక్ష్మిని స్మరించుకుంటూ ఆమె జన్మదినోత్సవం సందర్భంగా అమెరికా నుంచి ఆర్థిక సహకారం అందజేయడంతో విద్యార్థుల మధ్య హోమ్ నిర్వాహకుడు కేక్ కట్‌చేసి మిఠాయిలు అందజేశారు.



ముద్రగడను గృహ నిర్బంధానికి నిరసనగా ఆకివీడులో నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

ముద్రగడకు మద్దతుగా కాపుల అర్ధనగ్న ప్రదర్శన

ఆకివీడు: కాపు జాతి కోసం పోరాడుతున్న ముద్రగడకు మద్దతుగా నిరసనలు తెలియజేస్తామని రాధా-రంగ మిత్రమండలి నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడను పాదయాత్ర చేయకుండా రెండోసారి గృహ నిర్బంధం చేయడానికి నిరసనగా రాధా-రంగ మిత్రమండలి ఆధ్వర్యంలో స్థానిక రంగా విగ్రహం వద్ద అర్థనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని ఎస్ఐ సుధాకరెడ్డి గురువారం అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సంఘం నేత నాగు మాట్లాడుతూ కాపులకు ఇచ్చిన బీసీ రిజర్వేషన్ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఎస్ ఐ సుధాకర్‌రెడ్డి నిరసనకారులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి సాయంత్రం వదలిపెట్టామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



నూతన పింఛన్లు అందజేస్తున్న ఇన్‌ఛార్జి ఎంపీపీ రామారావు

పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

అయిభీమవరం(ఆకివీడురూరల్) : పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఇన్‌ఛార్జి ఎంపీపీ రామారావు అన్నారు. మండలంలోని అయి భీమవరం గ్రామంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత పేదల పాట్లు గుర్తించి పింఛను రూ. 1,000 చేశారని గుర్తు చేశారు. వృద్ధులు ఎవరికీ భారం కాకూడదనే ఉద్దేశ్యంతో రూ.వెయ్యి పింఛనుతో వారి జీవితాలలో వెలుగు నింపారన్నారు. వితంతువులు, దివ్యాంగులు మానసికంగా కృంగి పోకుండా వారికి సాయం అందజేస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వారికి ఎటువంటి ఇబ్బంది రాకుండా పింఛను సక్రమంగా అందజేస్తున్నారని తెలిపారు. మండలంలో 301 నూతన పింఛన్లు ఎమ్మెల్యేశివ సహకారంతో మంజూరయ్యాయని తెలిపారు. మాజీ సర్పంచ్ కనుమూరు రామకృష్ణంరాజు, టీడీపీ గ్రామపార్టీ కార్యదర్శి మీసాల రవి తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నియంత్రించడానికి ఏర్పాటుచేసిన రేడియం స్టిక్స్ పడవేసి అడ్డంగా నడుస్తున్న ప్రజానీకం

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

ఆకివీడు: ప్రజలు సహకరించనంత వరకూ ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు. మేజర్ పంచాయతీ అయిన ఆకివీడు గ్రామంలో ట్రాఫిక్ సమస్య అధికం. దానిని నివారించడానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేర ఎస్ఐ సుధాకర్‌రెడ్డి డివైడర్ మాదిరిగా స్థానిక మెయిన్ సెంటర్‌లో రేడియం స్టిక్స్ ఏర్పాటు చేశారు. ప్రజలు-వాహనదారులు నెమ్మదిగా అలవాటు పడుతుండడంతో ట్రాఫిక్ కొంచెం అదుపులోకి వస్తుందనుకొనే సమయంలో కొందరు వాటిని పడవేసి నిబంధనలకు విరుద్ధంగా వాటి పై నుంచే అడ్డంగా నడుస్తుండటంతో సమస్య మొదటికొచ్చింది. జాతీయ రహదారి విస్తరించే వరకూ ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు చేస్తున్న ఇలాంటి ఏర్పాట్లకు ప్రజానీకం తప్పకుండా సహకరించాల్సిన అవసరముందని పలువురు అంటున్నారు.

రేపు నారాయణపురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు.. విద్యుత్ సరఫరా నిలుపుదల

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నారాయణపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 5న సబ్‌స్టేషన్ పనుల నిర్వహణ నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని ఏఈ రాళ్ళపల్లి భీమేశ్వరరావు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో నారాయణపురం, కైకరం, సీతారామపురం, తల్లాపురం, ఉంగుటూరు, రాచూరు, అప్పారావుపేట గ్రామాల్లో విద్యుత్‌సరఫరా నిలుపుదలచేస్తామని వినియోగదారులు గమనించాలన్నారు.

గురు బోధ



విద్యార్థులకు తమ సొంత బిడ్డల్లా బోధించాలి

కె.రాంబాబు, ప్రధానోపాధ్యాయుడు, బాలుర ఉన్నత పాఠశాల

విద్యార్థులను తమ సొంత పిల్లల్లా భావించి విద్యాబోధన చేయాలి. చదువులో వెనుకబడి ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ నిత్య విద్యార్థుల్లా ఉండాలి. విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన ఉండాలి. సరళీకృతమైన విధానంతో పాఠాలను బోధించాలి. ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనేతర విషయాలకు దూరంగా ఉంచాలి.

● గణపవరం

ప్రతి పంచాయతీలో ఐదెకరాల పశుగ్రాస క్షేత్రాలు

పశు సంవర్ధకశాఖ జేడీ డాక్టర్ విజయమోహన్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పశు సంవర్ధకశాఖ జేడీ డాక్టర్ విజయమోహన్

ఉంగుటూరు: అన్ని గ్రామ పంచాయతీల్లో 5 ఎకరాల చొప్పున జిల్లాలో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటుచేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ విజయ్ మోహన్ అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం చేబ్రోలు పశువైద్యశాలలో ఉంగుటూరు, నల్లజర్ల మండలాలకు సంబంధించి పశువైద్య అధికారులు, సిబ్బందికి పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ విజయ్ మోహన్ మాట్లాడుతూ జిల్లాలో పశుసంపద, పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా ప్రజలకు జీవనోపాధి పెంచడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నల్లజర్ల మండలంలో 20 ఎకరాల్లోను, ఉంగుటూరులో 22 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సదస్సులో డిప్యూటీ డైరెక్టర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్, పశువైద్యులు అశోక్‌కుమార్, సందీప్, ప్రియాంక రాబర్ట్, రెడ్డి ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

కాపులకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చాలి : చినమిల్లి



మాట్లాడుతున్న చినమిల్లి వెంకట్రాయుడు

నిడమర్రు: తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి కాపులను అణచివేసే ధోరణితో వ్యవహరిస్తోందని జిల్లా కాపునాడు అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు ఆరోపించారు. భువనపల్లిలో మండల కాపునాడు సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కాపునాడు రాష్ట్ర నాయకుడు ముద్రగడపద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గాంధేయ మార్గంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిర్వహించకుండా గృహనిర్బంధం చేయడం ఆటవిక చర్యలను తలపిస్తున్నాయన్నారు. ముద్రగడ పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు కాపు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని చిన్నమిల్లి కోరారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణ కాపునాడు అధ్యక్షుడు మాకా శ్రీనివాసరావు, నిడమర్రు మండల కాపు సంఘం అధ్యక్షులు సంకు కొండలరావునాయుడు, ప్రధాన కార్యదర్శి రంగారావు, తాడేపల్లిగూడెం పట్టణ యువత అధ్యక్షులు మారిశెట్టి అజయ్, రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు నరిసే సోమేశ్వరరావు, తణుకు కాపునాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అడబాల నారాయణమూర్తి, నిడమర్రు సర్పంచ్ ఇంటి ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతను తెలుసుకోవాలి



ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

భీమడోలు: తల్లిపాల విశిష్టతను అందరూ తెలుసుకోవాలని ఎంపీపీ రామతులసమ్మ అన్నారు. భీమడోలు ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలోని అర్జావారిగూడెం కమ్యూనిటీహాలులో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. సర్పంచ్ పైడిమాల శిరీష యుగంధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కరణం పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ పుల్లయ్యనాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నూర్జహాన్, లలిత కుమారి, మేరీభాయి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉంగుటూరులో...

ఉంగుటూరు: సోమవారం 183వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు శిశువుకు తల్లిపాలే పట్టాలని, అందులో పోషక పదార్థాలు ఉంటాయని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్యుల సలహాలు పాటించండి

భీమడోలు: గ్రామాల్లో వైద్యుల సలహాలు పాటించాలని ఎంపీపీ రామతులసమ్మ అన్నారు. మండలంలోని గుండుగొలను జడ్పీ హైస్కూలులో ఎంఆర్ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ చింత అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ రామతులసమ్మ, జడ్పీటిసి కరణం పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ పుల్లయ్యనాయుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాల వయస్సుగల చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్‌వ్యాక్సిన్ టీకాలను వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శిరిబత్తిన కొండబాబు, బాదర్లాడ ప్రసాదరాజు, రాంబాబు, తోకల మురళి, పూడి సింహాచలం, హేమకుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గణపవరంలో...

గణపవరం: గణపవరం లయన్స్‌క్లబ్ సౌజన్యంతో గణపవరం మండలంలోని ఆరు పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లను వేశారు.



చేబ్రోలు ఎస్ఐ చావా సురేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చేబ్రోలు ఎస్ఐ సురేష్‌కు సత్కారం

ఉంగుటూరు: సేవా భావం కలిగిన వ్యక్తి చావా సురేష్ అని చేబ్రోలు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్. సత్యనారాయణ అన్నారు. చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న ఎస్ఐ చావా సురేష్‌కు చేబ్రోలు లయన్స్ పాలకవర్గం తరఫున సత్కరించారు. రక్తదాన కార్యక్రమంతో పాటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు చిట్టూరి గంగాధరరావు, పుప్పాల గోపి, శీతాల సత్యనారాయణ, లయన్స్ కార్యదర్శి కడియాల రాఘవరావు పాల్గొన్నారు.

నేడు కిసాన్ బ్యాంక్ సభ్యుల సమ్మేళనం

ఉంగుటూరు: నారాయణపురంలోని శ్రీనివాస రైతు భవన్‌లో శుక్రవారం జిల్లాలోని ఉన్న ఆరు కిసాన్ బ్యాంకుల సభ్యుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి పరిమి రాఘవులు తెలిపారు. ఉంగుటూరు, నారాయణపురం, కేతవరం, రాచూరు, తేతలి, దువ్వ గ్రామాల్లోని కిసాన్ బ్యాంకుల సభ్యులు హాజరవుతారని కార్యక్రమానికి మంత్రి మాణిక్యాలరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	ఫిదా
కుమారి	గౌతమ్ నంద
భీమడోలు :	
శ్రీనివాస	గౌతమ్ నంద
శ్రీ వెంకటేశ్వర	---



విశాఖలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గన్ని

గిరిజన సంక్షేమమే ధ్యేయం

విశాఖలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గన్ని

భీమడోలు: గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. విశాఖ కలెక్టరేట్‌లో జరిగిన ఎస్సీ, ఎస్టీ ట్రైబల్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే గన్ని పాల్గొన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ కమిటీకి సభ్యుడిగా ఉన్న గన్ని విశాఖ కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో గురువారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భం గా గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖాధికారులు, కమిటీ సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

భీమడోలు: భీమడోలు మండలంలో జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా 10వ విడత సామాజిక తనిఖీలలో భాగంగా సిబ్బంది బృందాలుగా తిరుగుతూ గ్రామాల్లోని సిసి రోడ్లు, స్కాలర్‌షిప్‌లు, మరుగుదొడ్లు, ఉపాధి కూలీల సమాచారం, వారి వేతనాలపై తనిఖీలు చేసి సమాచారాన్ని సేకరిస్తున్నారు. శుక్రవారం గ్రామాల్లో గ్రామసభలు, శనివారం మండలస్థాయిలో ప్రజావేదిక ఏర్పాటు చేయనున్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు

భీమడోలు: గుండుగొలనులోని సీతారామస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి ఆలయంలో పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, వాస్తు, శాంతి హోమాలు, పవిత్ర ప్రతిష్ఠ, సహస్ర తులసీదళార్చన, సాయంకాల హోమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ట్రస్టీ చైర్మన్ కొండా గంగరాజుకుమార్ పూజల్లో పాల్గొన్నారు.

ముత్యాలమ్మ విగ్రహావిష్కరణ

నిడమర్రు: మండలంలోని సిద్ధాపురం గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహావిష్కరణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. సర్పంచ్ నౌడుజానకి, అచ్యుతరామారావు దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. అఖండ అన్నసమారాధన జరిగింది. పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

ఉంగుటూరు: వ్యవసాయ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు అందులోని మెలకువలను తెలుసుకోవాలని రాజమండ్రి వ్యవసాయ కాలేజీ ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి అన్నారు. గురువారం ఉంగుటూరులో ప్లాంటిక్స్ యాప్‌పై (పురుగు,తెగుళ్ళ గురించి తెలిపేది) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కో ఆర్డినేటర్ యంఎస్‌వి చలం మాట్లాడుతూ సస్యరక్షణ విధానాలను రైతులకు, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి కార్యవర్గ సభ్యులు జివి నాగేశ్వరరావు, మెకానిక్ వింగ్ కో ఆర్డినేటర్ గురవారెడ్డి, శాస్త్రవేత్తయం. శ్రీకాంత్, అధ్యాపకురాలు హైమజ్యోతి తదితరులు పాల్గొని ఈ యాప్ ద్వారా పురుగులను గుర్తించడం వాటి నివారణకు సంబంధించి రైతులకు ఎలా వివరించాలో తెలుసుకున్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం

ఉంగుటూరు: ఒక్క టీకాతో రెండు వ్యాధులను నయం చేయవచ్చునని కాగుపాడు సర్పంచ్ శుభశ్రీ అన్నారు. గురువారం పలుచోట్ల చేబ్రోలు, పూళ్ళ పీహెచ్‌సీల ఆధ్వర్యంలో మిజిల్స్, రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేశారు. చిన్నవెల్లమిల్లి యూపీ పాఠశాలలో 198 మంది విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది టీకాలు వేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. కైకరం విజ్ఞానభారతి పాఠశాలలో 160 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు.